

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

31-10-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 269 పేజీలు: 10+4 వెల: 6.50




మహిళల వన్డే వరల్డ్ కప్:
## ఫైనల్‌కు టీమ్ ఇండియా
7



## కొత్త సిజెఐ జస్టిస్ సూర్యకాంత్

నవంబరు 24న బాధ్యతలు

రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ బిఆర్ గవార్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్న >>2



## ట్రంప్‌తో జిన్‌పింగ్ సుదీర్ఘ చర్చలు

చైనాపై సుంకాలు 10శాతం తగ్గింపు

ఇరుదేశాల మధ్య కుదిరిన కీలక ఒప్పందాలు

**బుసాన్(దక్షిణకొరియా), అక్టోబరు 30:** దక్షిణకొరియాలోని బుసాన్ వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటలపాటు సాగిన చర్చల్లో పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. సమావేశం అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ... చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. "జిన్‌పింగ్‌తో సమావేశం అద్భుతంగా జరిగింది. ఫెంటనిల్ తయారీలో వాడే ముడి పదార్థాల రవాణాను అరికట్టేందుకు చైనా అధ్యక్షుడు కట్టుబడి ఉన్నారు. ఆ నమ్మకంతోనే చైనాపై ఉన్న 20 శాతం ఫెంటనిల్ టారిఫ్‌లను 10 శాతానికి తగ్గిస్తున్నా" అని ఆయన తెలిపారు. దీంతో చైనాపై ఉన్న సుంకాలు 57 శాతం >>2

# నేడు అజారుద్దీన్ ప్రమాణం!



ఖరారైన ముహూర్తం

ఆహ్వాన పత్రం, ఏర్పాట్లు షురూ

వివాదాస్పదమైన సర్కార్ నిర్ణయం

అనుమతించొద్దంటూ సిఇఒను కలిసిన బిజెపి

కేంద్ర ఎన్నికల సంఘం సలహా కోరిన సిఇఒ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు30:** తెలంగాణ రాష్ట్రం మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు కొత్త మంత్రి ప్రమాణ స్వీకారం చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వ ఇన్విటేషన్ కార్డులను కూడా ప్రింట్ చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. కానీ ట్విస్ట్ ఏర్పడింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతున్నట్లు >>2

## 7న పోలవరం అథారిటీ సమావేశం 3

# హుటాహుటిన సాయం

నేడు వరంగల్, హుస్నాబాద్‌లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే



గురువారం వరదపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి తుమ్మల

అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు

వారంతా వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించాలి

ధాన్యం కొనుగోలుపై నివేదికలు ఇవ్వని అధికారులపై చర్యలు

తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ విసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు30:** తుపాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా కూడా ప్రాణనష్టం జరగకుండా చూడాలని, పశువులకు ఆపద రాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ముంపు గ్రామాలు, కాలనీల్లో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు,ఉన్నతాధికారులతో సిఎంరేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానంగా వరి,పత్తి పంటకు నష్టం వాటిల్లిందని మంత్రులు,కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాతో పాటు, హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద నష్టం ఎక్కువగా ఉందని అంచనాకు వచ్చారు. అన్ని చోట్ల వరి కోతలు మొదలయ్యాయని, అనుకోని ఉపద్రవం ఏది వచ్చినా రైతులకు ఆవేదన మిగులుస్తుందని సీఎం అన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం ఉదయం వరంగల్, హుస్నాబాద్ వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేపట్టనున్నారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలు, పంట నష్టం వాటిల్లిన ప్రాంతాలను సీఎం పరిశీలిస్తారు. గురువారం ఉదయమే వరద ప్రభావిత జిల్లాలకు వెళ్లేందుకు సిఎం రేవంత్ రెడ్డి సిద్ధపడ్డారు. ఆఖరి నిమిషంలో సీఎం పర్యటన రద్దయింది. వాతావరణం అనుకూలించకపోవటంతో హెలికాప్టర్ ప్రయాణం వీలు కాదని ఏరియల్ సర్వేకు అధికారులు అనుమతించలేదు. గురువారం వాతావరణం అనుకూలించకపోవటంతో తాను రాలేకపోయానని, శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వేకు వస్తానని వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు తగినట్లుగా పౌరసరఫరాల విభాగం కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. వర్షంతో చాలా చోట్ల ధాన్యం తడిసిపోయిందని, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోవటం రైతులు >>2



తుఫాన్ పునరావాసానికి
## ఎస్డీఆర్ఎఫ్, ట్రెజరీ నిధులు
-డి.సిఎం భట్టి

**హైదరాబాద్,అక్టోబరు 30, ప్రభాతవార్త:** తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్లు ఎస్డీఆర్ఎఫ్, ట్రెజరీ నిధులు వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. తదుపరి 30 రోజుల్లో వాటిని ఆమోదింప చేసుకోవాలన్నారు. ఈ మేరకు గురువారం ఒక >>2

## సెక్రటేరియట్ సెక్షన్ ఆఫీసర్ల నియామకాల రద్దు 2
వివాదాస్పదమైన సర్కార్ కీలక నిర్ణయం

# నేడు పిడుగుల వానలు!



గురువారం వరదనీటిలో వరంగల్ నగరం

పలు జిల్లాల్లో ఇంకా కుండపోత

వరంగల్‌ను ముంచెత్తిన వరద, హనుమకొండలో ఒకరు మృతి

బాటసింగారంలో భార్యాభర్తలు గల్లంతు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు30:** తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇంకా వర్షాలు తీవ్రంగా కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో శుక్రవారం ఉదయం 8.30 గంటలలోపు పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని ఐఎండి తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలు వీస్తాయని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు బాటసింగారం పెద్ద వాగులో భార్యాభర్తల గల్లంతు అయ్యారు. బైకుపై వాగు దాటుతుండగా భార్యాభర్తలు కొట్టుకుపోయారు. ఈ క్రమంలో భార్య కృష్ణవేణి మృతి చెందింది. స్థానికులు భర్తను రక్షించారు. ఇబ్రహీంపట్నం నేర్రపల్లి గ్రామంలోని అమ్మగారింటి నుండి భువనగిరి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. జనగామ జిల్లా నర్మెట్ట మండలంలో వాగు దాటిస్తుండగా 80 గొర్రెలు కొట్టుకుపోయాయి. వెల్దండలో బుధవారం రాత్రి ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన బాధితులు పంతంగి చంద్రమోళి, ఓడాల యాదయ్యకు రూ.10 లక్షల వరకు నష్టం జరిగింది. హనుమకొండలో వరదల్లో చిక్కుకుని రిటైర్డ్ ఆర్ అండ్ బి డిఇఇ పాక శ్రీనివాస్ మృతి చెందారు. సమ్మయ్య నగర్ కాలనీలోని టీవీ టవర్స్ వద్ద వరదల్లో శ్రీనివాస్ చిక్కుకున్నారు. మధ్యాహ్నం బయటకు వచ్చిన పాక శ్రీనివాస్ వరదల చిక్కుకొని గల్లంతు అయ్యారు. కొద్దిసేపటి క్రితమే మృతదేహం లభ్యం >>2




గురువారం న్యూఢిల్లీలో ఎన్‌డిఆర్‌ఎఫ్ అమరులకు నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

## ప్రైవేట్ విద్యాసంస్థలు, కాలేజీల్లో తనిఖీలు

ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌పై రంగంలోకి దిగిన విజిలెన్స్

కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు30:** రాష్ట్రంలో బోధన ఫీజులపై(ఫీజ్ రియంబర్స్‌మెంట్) ప్రభుత్వ విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈమేరకు గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొన్ని విద్యాసంస్థలు అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను తప్పుగా వినియోగిస్తున్నాయంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు, కళాశాలల్లో తనిఖీలు నిర్వహించి నివేదిక అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. బోధన ఫీజులు, ఉపకార వేతనాల మంజూరులో అక్రమాలు, ఫిర్యాదులపై ప్రభుత్వ ఏజెన్సీలు ఇటీవల నమూనా తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో అక్రమాలు ఉన్నట్లు గుర్తించాయి. ప్రాథమిక తనిఖీ నివేదిక ప్రకారం బోధన ఫీజులు, ఉపకార వేతనాల పరిధిలోకి వచ్చే బీఈడీ, డీఈడీ సహా అన్ని కళాశాలల్లో తనిఖీచేయాలని నిర్ణయించింది. ఈ మేరకు విజిలెన్స్ డీజీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తనిఖీల కోసం పోలీసు, సీఐడీ, ఏసీబీ, ఇంటెలిజెన్స్, పోలీసు కమిషనరేట్ల సహాయం తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు విజిలెన్స్ రంగంలోకి దిగింది. అనుమతులు పొందిన కళాశాలలు నిబంధనలకు లోబడి పని చేస్తున్నాయా? లేదా? విద్యార్థులు నిబంధనలకు లోబడి ప్రవేశాలుపొందుతున్నారా? అర్హులు ఉపకార వేతనాలు తీసుకుంటున్నారా? కళాశాలల్లో కోర్సుల ఆధారంగా అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది సరిగ్గా పనిచేస్తున్నారా? విద్యార్థులకు సరైన విద్యను అందించేందుకు వీలుగా కళాశాలల్లో సరైన తరగతి గదులు, ఫర్నీచర్, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు ఉన్నాయా? >>2



## సీటర్‌ను స్లీపర్ చేస్తే జైలుకే

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హెచ్చరిక

**హైదాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** సీటర్ బస్సును నిబంధనలకు విరుద్ధంగా స్లీపర్ బస్సులుగా మారుస్తూ బస్ కోడ్ ఉల్లంఘిస్తే అలాంటి వారిని ఇకపై నేరుగా జైలుకు పంపిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ >>2



పోలీస్ కాల్పుల్లో కిడ్నాపర్ హాతం

## ముంబయిలో 20 మంది చిన్నారుల కిడ్నాప్ కలకలం

**ముబయి, అక్టోబరు 30:** దేశ ఆర్థికరాజధాని ముంబయిలో గురువారం ఒక వ్యక్తి సుమారు 20 మంది పిల్లలను స్టూడియోలో నిర్బంధించిన కిడ్నాప్ ఘటన తీవ్ర కలకలం రేపింది. తన డిమాండ్ల కోసం కొందరితో మాట్లాడాలంటూ >>2



## విదేశీ విద్య నిధికి 304 కోట్లు విడుదల

ఈ యేడాది ఇప్పటి దాకా 2288 మందికి మంజూరు: మంత్రి లక్ష్మణ్

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 30:** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థుల విదేశీ విద్య నిధి కోసం రూ. 304 కోట్లను మంజూరు చేసినట్టు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. 2022 నుంచి ఇప్పటి వరకు ఉన్న బకాయిలు >>2

# చేతికొచ్చిన పంట నీటిపాలు!

4.48 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న చేలు!

ముంపులో పత్తి, వరి, మొక్కజొన్న, మిరప

మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, వికారాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లాల్లో భారీ నష్టం



మహబూబాబాద్‌లోని పెదవంగర మండలంలో నీటమునిగిన వరిచేలు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** మొంథా తుపాను బీభత్సం తెలంగాణ రైతులను అల్లకల్లోలం చేసింది. ఈ ప్రకృతి వైపరీత్యం అన్నదాతలకు తీరని నష్టాన్ని మిగిల్చింది. ఎడతెరిపి లేని వర్షాలతో చేతికొచ్చిన పంట నీటిపాలవ్వడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న జిల్లాల్లో మొంథా తుపాను నష్టం ఎక్కువగా ఉంది. నల్లగొండ, సూర్యాపేట్, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో పత్తి పంట నష్టం అధికంగా ఉన్నట్లు వ్యవసాయ శాఖ గుర్తించింది. అలాగే మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, వికారాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లాల్లో కూడా పత్తి దెబ్బతింది. పంట చేతికొచ్చి, కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో తుఫాను విరుచుకుపడడంతో వారి ఆశలన్నీ అడియాశలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4.48లక్షల ఎకరాల వరకు వివిధ పంటకు నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో వరి 2.82 లక్షల ఎకరాల్లోను, 1.52 లక్షల ఎకరాల్లో పత్తి దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ జిల్లాల్లో వరి 50 శాతం మేర, మొక్కజొన్న 70 శాతం మేర దెబ్బతిన్నట్లు లెక్కకడుతున్నారు. వేలాది ఎకరాల్లో పత్తి కాయలు నేలరాలగా, వరికంకులు మొలకెత్తే ప్రమాదం ఏర్పడింది. కూరగాయల తోటలు సైతం దెబ్బతినడంతో వ్యవసాయంపై ఆధారపడిన రైతులు, కౌలు రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. ముఖ్యంగా పత్తి, >>2



గురువారం న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ అయిన రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ విదేశాంగ మంత్రి కాన్స్టాంటినోస్ కొంబోస్

## ట్రంప్‌తో జిన్‌పింగ్ సుదీర్ఘ చర్చలు

>> నుంచి 47 శాతానికి తగ్గనున్నాయని ట్రంప్ వివరించారు. అదే సమయంలో అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా వెంటనే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ తెలిపారు. ఇది అమెరికా రైతులకు పెద్ద ఊరట కలిగించే అంశమని ఆయన అభిప్రాయపడ్డారు.
ఇరు దేశాల మధ్య రేర్ ఎర్త్ (అరుదైన ఖనిజాలు) ఎగుమతులపై కూడా కీలక ఒప్పందం కుదిరింది. ఇకపై చైనా నుంచి అమెరికాకు ఈ అరుదైన ఖనిజాల సరఫరాలో ఎలాంటి ఆటంకం ఉండబోదని ట్రంప్ వెల్లడించారు. ఒక సంవత్సరం పాటు ఈ ఎగుమతులు నిరంతరంగా సాగేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఈ భేటీ సందర్భంగా ట్రంప్, చైనా అధ్యక్షుడిపై ప్రశంసలు కురిపించారు. 'జిన్‌పింగ్ గొప్ప నాయకుడు. ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తా' అని ట్రంప్ అన్నారు. ఉక్రెయిన్- రష్యా యుద్ధంపై అమెరికాతో కలిసి పనిచేయడానికి చైనా అంగీకరించిందని తెలిపారు. అదేవిధంగా వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో సందర్శించనున్నట్లు వెల్లడించారు. అనంతరం జిన్‌పింగ్ కూడా అమెరికా పర్యటనకు రావచ్చని ఆయన చెప్పారు. ఈ భేటీతో ఇరు దేశాల మధ్య నెలలుగా కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు కొంత సడలే అవకాశం కనిపిస్తోంది. ఇక ఫెంటనిల్ టారిఫ్‌ల తగ్గింపు, రేర్ ఎర్త్ ఎగుమతి ఒప్పందం, సోయాబీన్ కొనుగోళ్ల పునరుద్ధరణతో వాణిజ్య సంబంధాలు కొత్త దశలోకి వెళ్లే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కొత్త సిజెఐ జస్టిస్ సూర్యకాంత్

>> నేపథ్యంలోనే ఈ నియామకం జరిగింది. కొత్త సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ నవంబర్ 24న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని కేంద న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ గురువారం ఎక్స్‌లో పోస్టు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నవంబర్ 24న బాధ్యతల స్వీకరించనుండగా, 2027 ఫిబ్రవరి 9 వరకు సిజెఐగా కొనసాగనున్నారు. నూతన సిజెగా నియమితులైన జస్టిస్ సూర్యకాంత్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీటర్‌ను స్లీపర్ చేస్తే జైలుకే

>> హెచ్చరించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కోడ్‌లో స్పష్టమైన నిబంధనలు చేర్చామన్నారు. గురువారం ఢిల్లీలో విలేఖరులతో మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో జరిగిన వేమూరి కావేరి ట్రావెల్ బస్సు అగ్నిప్రమాదంపై ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘనటలో 19 మంది చనిపోయారని ఆ బస్సు చట్ట విరుద్ధంగా టూర్ బస్సును స్లీపర్ బస్సుగా మార్చారంటూ విలేఖరులకు వివరించారు. బైకర్ అప్పటికే మృతిచెందాడని బస్సు నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసి అతివేగంగా ప్రయాణిస్తున్నదని దీనిని ముందు ప్రసారమాధ్యమాలు గుర్తించాలని సూచించారు. ఆ బస్సు అసలు రిజిస్ట్రేషన్ సీటర్ కోచ్‌గా ఉంటే దానిని స్లీపర్ కోచ్‌గా మార్చారని ఈ ఘటనపై విచారణ జరుగుతోందన్నారు. సెప్టెంబర్ 1,2025 నుండి అమలు చేయబడిన సవరించిన బస్ కోడ్‌లో అనేక కఠిన నిబంధనలు ఉన్నాయని అవి అన్ని బస్సులకు వర్తిస్తుందని గడ్కరీ తెలిపారు. ఆ కోడ్ ప్రకారం తయారైన బస్సులు అగ్నిప్రమాదాలకు గురికావన్నారు. దేశంలోని అన్ని బస్సులు ఇక ఈ కొత్త బస్ కోడ్కు అనుగుణంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారుకాగా అక్టోబర్ లో భారతదేశంలో రెండు పెద్ద బస్సు అగ్నిప్రమాదాలు సంభవించారు. వాటిలో ఒకటి కర్నూల్ దుర్ఘటన కాగా మరొకటి రాజస్థాన్లో సంభవించింది. ఈ రెండు యాక్సిడెంట్స్ లో దాదాపు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల బస్ కోడ్ లలో కేంద్రం ముఖ్యమైన సవరణలు చేసింది. ఎ ఐ ఎస్ 052, ఎఐఎస్ 153, మరియు ఐఎస్ 119 ప్రమాణాల్లో మార్పులు చేసింది.
ఎఐఎస్ 153 కోడ్ లో బస్సుల నిర్మాణానికి సంబంధించిన అదనపు భద్రతా ప్రమాణాలు, ఎఐఎస్ 052 కోడ్ లో బస్ బాడీ రూపకల్పన, ఆమోదం, ఎఐఎస్ 119 కోడ్ లో అగ్ని నిరోధకత, పొగ సాంద్రత, మండే స్వభావం ఉన్న పదార్థాలకు సంబంధించి పేర్కొన్నారు. ఈ మార్పులు పూర్తిగా అమల్లోకి వస్తే భవిష్యత్తులో బస్సు అగ్నిప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యాసంస్థలు, కాలేజీల్లో తనిఖీలు

>> విద్యార్థులకు ఎకడమిక్‌లో కనీస హాజరు, పరీక్ష ఫలితాలను పరిగణనలోకి తీసుకుని బోధన ఫీజులు మంజూరవుతున్నాయా? అనే విషయాలను పరిశీలించనున్నారు. అలాగే ఈ తనిఖీల్లో భాగంగా ఇంకా ఏమైనా అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే తదుపరి విచారణ చేయవచ్చని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టం చేసింది.
విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్స్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయించడంపై, కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, సిబ్బంది ధైర్యంగా పోరాడాలి అని సూచించారు. ఆరు గ్యారంటీలు ఇస్తామని చెప్పి ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేయాలి? అని ప్రశ్నించారు. అలాగే మాట తప్పిన కాంగ్రెస్ నేతలపై విజిలెన్స్ దాడులు చేస్తారా?, ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 15లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నా చలనం లేదా అని ఆగ్రహించారు. నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు నడిచేదెలా అని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. అధ్యాపకులకు జీతభత్యాలు, అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించేదెలా? అని బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక సర్టిఫికెట్లు రాక, ఉద్యోగాల్లో చేరలేక, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారంటూ కేంద్రమంత్రి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీలతో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు నవంబరు 3 నుంచి బంద్ చేయనున్నాయని తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేశ్‌బాబు తెలిపారు. రూ.1,200 కోట్ల బకాయిలను దీపావళిలోపు చెల్లిస్తామని హామీ ఇచ్చి కేవలం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు. దీంతో కాలేజీలు నడిపే పరిస్థితుల్లో లేమని స్పష్టం చేశారు.

## ముంబయిలో 20 మంది చిన్నారుల కిడ్నాప్ కలకలం

>>వీడియో రిలీజ్ చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందా రు. చివరకు పోలీస్ కాల్పుల్లో ఆ వ్యక్తి మర ణించాడు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. పొవై ప్రాంతంలోని ఆర్ఏ స్టూడియోలో యాక్టింగ్ క్లాసులు జరుగుతుంటాయి.
కాగా, రోహిత్ ఆర్యఅనే వ్యక్తి ఆ స్టూడియోలో పని చేస్తున్నాడు. అతడికి యూట్యూబ్ ఛానెల్ కూడా ఉన్నది. గత నాలుగు రోజులుగా రోహి త్ ఆడిషన్లు నిర్వహిస్తున్నాడు. దీంతో గురు వారం ఉదయం సుమారు వంద మంది పిల్ల లు ఆడిషన్ల కోసం ఆ స్టూడియోకు వచ్చారు. అయితే 80 మంది పిల్లలను అతడు బయటకు వెళ్లనిచ్చాడు. సుమారు 20 మంది పిల్లలను స్టూడియో లోపల ఉంచి నిర్బంధిం చాడు. దీంతో తమను కాపాడాలంటూ వారు హాహాకారాలు చేశారు. మరోవైపు రోహిత్ ఆర్య ఆ తర్వాత ఒక వీడియో క్లిప్ విడుదల చేశాడు. కొంత మంది వ్యక్తులతో మాట్లాడటం కోసమే పిల్లలను బందీలుగా ఉంచినట్లు తెలిపాడు. తనకు పెద్దగా ఆర్థిక డిమాండ్లు లేవని చెప్పాడు. తన డిమాండ్లు నైతికమైనవని అన్నాడు. పోలీసులు, అధికారులు దూకుడుగా వ్యవహరించవద్దని, తనను రెచ్చగొట్టవద్దని హెచ్చరించాడు. తన డిమాండ్లు నెరవేర్చకపోతే ఆ ప్రాంగణానికి నిప్పు పెడతానని, తనతో పాటు పిల్లలకు హాని జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. కాగా, పిల్లల కిడ్నాప్, నిర్బంధం గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పెద్ద సంఖ్యలో ఆ స్టూడియో ముందు గుమిగూడారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. పిల్లలను కిడ్నాప్ చేసి నిర్బంధించిన రోహిత్ ఆర్యతో మాట్లాడారు. మరోవైపు పిల్లలందరినీ రక్షించి వారి కుటుంబాలకు అప్పగించిన పోలీసులు అరెస్టుచేసేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో కాల్పులు జరిపాడని, రక్షణ చర్యల్లో భాగంగాపోలీసులు జరిపిన కాల్పుల్లో తీవ్ర గాయాలు అయిన రోహిత్‌ను ఆసుపత్రికి చేర్చారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. సంఘటనా స్థలంనుంచి ఒక ఎయిర్‌గన్, కొన్ని రసాయనాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడు ఎందుకు ఇలా చేశాడు అన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ వ్యక్తి మానసికంగా స్థిరంగా లేదని వెల్లడించారు.

## వారం - వర్జ్యం

31-10-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
నవమి ఉ.10.00
ధనిష్ఠ సా.6.45
వర్జ్యం : రా.1.47-3.21
దు.ఉ.8.24-9.10, 2) మ.12.15-1.01
శుభసమయం:ఉ.10.30-11.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** అమ్మకాలు, కొనుగోలు, చిట్‌ఫండ్ వ్యవహారాలకు దూరంగా ఉండండి.

**వృషభం:** ఎదుటివారి మాట సావధానంగా ఆలకించండి. ఆర్థికాంశాలు అనుకూలం.

**మిథునం:** శాంతము వహించడం వలన అనేక లాభాలు కలుగుతాయి.

**కర్కాటకం :**మిత్రుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

**సింహం:** నూతన పెట్టుబడులకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది..

**కన్య :** ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. స్థలాలు కొనుగోలు.

**తుల :** ఇంటి యందు శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఉద్యోగులకు బదిలీలు.

**వృశ్చికం:**సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి

**ధనుస్సు:** పనులు అప్రయత్నంగా పూర్తి చేస్తారు. శుభవార్తలు.

**మకరం:** అందరిలో ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** తండ్రి ద్వారా ఆస్తి లాభం పొందుతారు. బంధువులకలయిక.

**మీనం :** ఆర్థిక స్థితిగతులు మెరుగైన దిశలో వుంటాయి. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తుఫాన్ పునరావాసానికి ఎస్డీఆర్ఎఫ్, ట్రెజరీ నిధులు

>> ప్రకటనలో నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. కలెక్టర్లను ప్రభుత్వం 48 గంటలు ముందుగా అందరినీ అలర్ట్ చేయడం, యంత్రాంగం అందుకు అనుగుణంగా స్పందించడంతో ప్రాణ నష్టాన్ని, భారీ ఆస్తి నష్టం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని తెలిపారు. రాబోయే 24 గంటలు కలెక్టర్లు ఇతర అధికారులు సైక్లోన్, మాన్యువల్ దగ్గర పెట్టుకొని సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని చెప్పారు. తుఫాను ప్రభావం కృష్ణాజిల్లా నుంచి నల్లగొండ, ఖమ్మం జిల్లా మీదుగా వెళ్లడంతో ఉత్తర తెలంగాణలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అలాగే అధికారులు అప్రమత్తమై పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తి పంటను ఇతర ప్రాంతాలకు తరలించడంతో పత్తి పంటను కాపాడుకోగలిగం అన్నారు. తుఫాను నేపథ్యంలో విద్యుత్ శాఖ యావత్తు తుఫాను సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయి వెల్లడించారు. తుఫాను వచ్చినప్పటికీ ఎక్కడా విద్యుత్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకెళ్లారని పేర్కొన్నారు. తుఫాను నేపథ్యంలో రాష్ట్రంలో 33/11 కె.వి సబ్ స్టేషన్లు 11 దెబ్బతినగా, ఏడింటిని తిరిగి పునరుద్ధరించారని చెప్పారు. కొద్దిగంటల్లో మిగిలిన 4 సబ్ స్టేషన్లను పునరుద్ధరిస్తారని వివరించారు. అలాగే 33 కెవి లైన్లు 101 దెబ్బతినగా, అందులో 96. 11 కెవి లైన్లు 237 డామేజ్ కాగా వాటిల్లో 227 లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 171 దెబ్బతినగా 49 ప్రాంతాల్లో పునరుద్ధరించారు. వీటితో పాటు, వర్షాల కారణంగా 638 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా 304 విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు.

## విదేశీ విద్య నిధికి 304 కోట్లు విడుదల

>> మొత్తం విడుదల చేసినట్టు మంత్రి స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 2288 మందికి ఓవర్సీస్ విద్యానిధి మంజూరు చేశామన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రి గురువారం సచివాలయంలో మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని నిధులు విడుదల చేశాంమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులందరికీ విద్య ద్వారా సమాన అవకాశాలు అందాలని, వారి ఉజ్వల భవిష్యత్ కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒక్కో విద్యార్థికి ఓవర్సీస్ పథకం కింద రూ .20 లక్షలు ఇస్తున్నామన్నారు. 2,288 మంది విద్యార్థులకు గాను, సుమారు రూ.304 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2025లో ఇప్పటివరకు 3642 మంది విద్యార్థులకు రూ.463 కోట్లువిడుదల చేశామని మంత్రి తెలిపారు. 2022 నుంచి ఇప్పటి వరకు ఉన్న బకాయిలను మొత్తం విడుదల చేసినట్టు మంత్రి స్పష్టం చేశారు.

## ముంబయికి వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు30:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గురువారం సాయంత్రం ముంబాయికి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి ముంబైకు బయలుదేరి వెళ్లారు. మాజీకేంద్రమంత్రి సుశీల్‌కుమార్ షిండే మనువరాలు పెళ్లికి సిఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.

## నేడు పిడుగుల వానలు!

>> అయ్యింది. వరంగల్‌ను వరద ముంచెత్తింది. మొంథా తుపాను ప్రభావంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గురువారం తెల్లవారుజాము వరకు భారీ వర్షం కురిసింది. దీంతో కోతకు సిద్ధంగా ఉన్న వరి పైర్లు నేలవాలాయి, కోత కోసి రాశులుగా పోసిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. తుపాను ప్రభావం ఉమ్మడి జిల్లా రైతాంగానికి విషాదాన్ని మిగిల్చింది. పంట చేతికి వచ్చే సమయానికి కురిసిన వర్షంతో జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయింది.కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షపాతాలకు 2036 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసినట్లు కలెక్టర్ ప్రకటించారు. 8 పశువులు మరణించాయని పాక్షికంగా ఇల్లు దెబ్బ తిన్నాయని వాటిపై పూర్తి సర్వే చేసి నష్టం వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లులకు సరఫరా చేయాలని రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వారితోపాటు దెబ్బతిన్న పంటల వివరాలను కూడా క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన నష్టం విలువ 10 కోట్ల పైమాటే ఉంటుందని ప్రాథమికంగా అంచనా గణాంకాలు చెబుతున్నాయి.ఇంకా కొన్నిచోట్ల వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం కొనసాగింది. వరదల కారణంగా రోడ్లు దెబ్బ తినడంతో కూడా రవాణాకు ఆటంకంగా మారింది.రైతులకు సరిపడినంత టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఎప్పటికప్పుడు సేకరించి రవాణా చేయాలని కలెక్టర్లు సంబంధిత అధికారులకు ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలో తుపాన్ ప్రభావంతో పంట నష్టం వాటిల్లింది..జగిత్యాల జిల్లాలో రోడ్లు నీట మునిగాయి, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది.. కోతకు వచ్చిన పంటలు నీట మునిగాయి...దీంతో ప్రభుత్వం తమని ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు..ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యటన అనంతరం పూర్తి పంట నష్టం, ఆస్తి నష్టంతో పాటు ఇతర అంశాలపై నివేదిక రూపొందించిన అనంతరం మాత్రమే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



వయనాడ్‌లోని పడింజరతర మినీ స్టేడియంలో గురువారం కుటుంబశ్రీ వేడుకలను ప్రారంభించిన అనంతరం స్థానికులతో ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా

## హుటాహుటిన సాయం

>> నష్టపోవటం ఆందోళన కలిగించిందని అన్నారు. కళ్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే దగ్గర్లోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మిల్లుల, గోదాములు అందుబాటులో లేని చోట దగ్గరలో ఉన్న ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికో ఇన్చార్జీ అధికారిని నియమించాలని, ఇప్పుడున్న ఇన్చార్జీలు నిర్లక్ష్యంగా ఉంటే వెంటనే వేరే వాళ్లను నియమించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతీ ఐకేపీ సెంటర్ నుంచి ఏరోజుకారోజు సాయంత్రం రిపోర్టు తెప్పించుకోవాలని, రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అధికారులు, ఉద్యోగుల సెలవులు రద్దు చేసి అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించేలా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాలకు ధాన్యం తడవకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి. విధానపరమైన నిర్ణయాలు అవసరమైతే వెంటనే సివిల్ సప్లయిస్ కమిషనర్, సీఎస్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వరద తగ్గిన తర్వాత వ్యవసాయ, రెవిన్యూ విభాగం అధికారులు సంయుక్తంగా సర్వేలు చేసి నష్టపు అంచనాలు తయారు చేయాలని నివేదించారు. తుఫాను, వర్షాల ప్రభావమున్న జిల్లాల్లో చేపడుతున్న సహాయక చర్యలు, రోడ్లు, రహదారుల పునరుద్ధరణ చర్యలు ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా ఇంచార్జ్ మంత్రులు సమీక్షించాలని సీఎం కోరారు. తమ సొంత జిల్లాల్లో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, ఇన్చార్జీగా ఉన్న జిల్లాల్లో ప్రజలను ఆదుకునే చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని చెప్పారు. ఎంతటి విపత్తు వచ్చినా ప్రజలను ఆదుకునేందుకు జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలతో పాటు ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వెంటనే విద్యుత్తు పునరుద్ధరించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.
వర్షాలతో ఖమ్మం జిల్లాలో ఒక డీసీఎం వ్యాన్, డ్రైవర్ వాగులో కొట్టుకుపోవటం దురదృష్టకరమని సీఎం అన్నారు. అన్ని రోడ్లు, రహదారులపై ఉన్న బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉంటే ఇలాంటి ఘటనలను నివారించవచ్చని సీఎం అన్నారు. వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసుల సేవలను వినియోగించుకోవాలని, అవసరమైతే హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్లను, అవసరమైన సామగ్రిని పంపించాలని సీఎస్, డీజీపీలను ఆదేశించారు. వరంగల్‌లో తక్షణ సహాయక చర్యలకు అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్, డీజీపీకి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే 9 రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేసి రెండు వేల మందిని వరంగల్‌లో వరద ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీటితో పాటు, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని సూచించారు. వరంగల్‌లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, 24 గంటలు పరిస్థితిని పర్యవేక్షించేందుకు వీలుగా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ హెల్ప్ సెల్ను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలోనూ కమాండ్ కంట్రోల్ సెంటర్లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి వర్షాలు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు. విపత్తుల నిర్వహణ విభాగం స్పెషల్ సెక్రెటరీ అరవింద్ కుమార్, హైదరాబాద్ జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో పాటు తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు అజారుద్దీన్ ప్రమాణం!

>> ప్రచారంలో ఉన్న మంత్రివర్గ విస్తరణకు బ్రేకులు వేసేందుకు బీజేపీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ మేరకు బీజేపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డిని కలిసి, విస్తరణకు అనుమతి ఇవ్వవద్దని కోరారు.మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు వార్తలు వెలువడ్డాయి. శుక్రవారం రాజ్‌భవన్‌లో మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు అజారుద్దీన్‌తో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని సమాచారం రావడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో బీజేపీ నేతలు అప్రమత్తమయ్యారు. బీజేపీ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి శంకర్ తదితరులు గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయవద్దని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ అభ్యంతరాలను తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తుందని ఫిర్యాదు చేశారు. కాగా ఈ వ్యవహారంపై క్లారిటీ కోసం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఎలా ముందుకు వెళ్లాలో తెలియజేయాలని కోరారు. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకుంటోందనని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఒకవేళ సీఈసీ దీనిపై అభ్యంతరం తెలిపితే అజారుద్దీన్ మంత్రి పదవికి బ్రేక్ పడ్డట్టేనని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాగా.. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు11 మందిమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గరికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వెల్లడించారు. కాగా, కోదండరాంతో పాటు అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీగా నామినేట్ చేసినప్పటికీ, గవర్నర్ ఆమోదించవలసి ఉంది. ఒక వేళ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అజారుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో త్వరలో కొన్ని శాసన మండలి స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల లోపు అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై ఏఐసీసీ కసరత్తు కొనసాగుతున్నట్టు తెలుస్తోంది.

## పంట నీటిపాలు!

>> వరి పంటలు దెబ్బతిన్నట్టు అధికారులు గుర్తించారు. పత్తి దూది పింజ వర్షానికి తడిసిపోయి నల్లబడుతుండగా, వరి పైరు నేలకొరిగినట్టు గుర్తించారు. పత్తి గింజలు విచ్చుకుంటున్న సమయంలో కురిసిన వర్షాలతో పత్తి మరింత దెబ్బతింది. ఇక వరి పంట చేతికి వస్తున్న సమయంలో కురిసిన వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోతలు పూర్తయిన రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధన్యాం రాశులు పోయగా, చాలా ప్రాంతాల్లో అవి తడిసిపోయాయి. అలాగే కోతకు వచ్చిన వరి చాలా జిల్లాల్లో నేలకొరిగింది. దీనికి తోడు కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం, మొక్కజొన్న పూర్తిగా తడిసిపోయినట్టు అధికారులు తెలిపారు. ఈ వర్షాలకు ప్రధానంగా నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలతో పాటు, సిద్దిపేట జిల్లాలోని కొంతమేర పంట నష్టం జరిగినట్టు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలంలో తుఫాను ప్రభావం రైతుల జీవితాలను అతలాకుతలం చేసింది. భీకర ఈదురు గాలులు, కుండపోత వర్షాల ధాటికి ఆ ప్రాంతంలో వరి, పత్తి, కూరగాయల పంటలు పూర్తిగా నేలకొరిగాయి. చేతికొచ్చిన పంట కళ్లముందే నేలరాలడంతో రైతులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. తాము చేసిన పెట్టుబడి, పడిన శ్రమ అంతా వృథా అయ్యిందని కన్నీరుమున్నీరవుతున్నారు. మరోవైపు, మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరంగల్ జిల్లాలో వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయల తోటలకు నష్టం వాటిల్లడంతో కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. వరంగల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం, మొక్కజొన్న వర్షం నీటిలో నానిపోయాయి. ఇక ఖమ్మం జిల్లాలో మొంథా తుపాను కారణంగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. భారీగా కురిసిన వర్షాలతో చేతికొచ్చిన పత్తి, వరి, మిరప పంటలు దెబ్బతినడంతో రైతాంగం దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. పెట్టుబడులు కూడా రావేమోనని, చేసిన అప్పులు తీరే మార్గం కనిపించడం లేదని, తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సెక్రటేరియట్ సెక్షన్ ఆఫీసర్ల నియామకాల రద్దు

### వివాదాస్పదమైన సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయంలోని సెక్షన్ ఆఫీసర్ల నియామకాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సచివాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సెక్షన్ ఆఫీసర్ల నియామకాలను రద్దు చేస్తూ ఆర్డర్స్ జారీ చేసింది. అలాగే ఈనెల 14న విడుదల చేసిన నియామకాలకు సంబంధించిన జీవోను కూడా రద్దు చేసింది. అంతేకాదు సచివాలయ సూపరింటెండెంట్లనే సెక్షన్ ఆఫీసర్లుగా బదిలీ చేస్తూ తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఉత్తర్వులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే నియమించబడిన సెక్షన్ అధికార్ల పరిస్థితి అయోమయంలో పడింది. ఇటీవల సెక్షన్ ఆఫీసర్ల నియామకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే వీటిలో 12.5 శాతం సచివాలయ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ (హెచ్‌ఓడి) ల కోటాను ప్రకటించింది. అయితే ఈ విధంగా 12.5 శాతం కోటా వలన తమకు అన్యాయం జరుగుతుందని సెక్రటేరియట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి అభ్యంతరం తెలిపింది. ఇప్పటికే సెక్షన్ ఆఫీసర్లుగా హెచ్‌ఓడిలే ఎక్కువగా ఉన్నారని, తాజా నియామకాల్లో మళ్ళీ వారికే అవకాశాలు ఇస్తే మా పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని నిలదీయడంతో ఈ నియామకాలను తాత్కాలికంగా రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# 7న పోలవరం అథారిటీ సమావేశం

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు అథారిటీ 17వ సమావేశం నవంబరు 7 ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సెంట్రల్ వాటర్ కమిషన్ హాల్‌లో పిపిఎ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల నీటిపారుదల శాఖల అధికారులు, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రతినిధులు కూడా హాజరు కానున్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ మెంబర్ సెక్రటరీ ఎం.రఘు రాం ఎజెండాను సభ్యులకు అందించారు. పోలవరం ప్రాజెక్టు పురోగతి, 2025-26 వర్కింగ్ సీజన్ యాక్షన్ ప్లాన్పై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారులు ప్రస్తుత సీజన్లో చేపట్టే కార్యక్రమాల వారీగా వివరించనున్నారు. లెఫ్ట్ మెయిన్ కెనాల్ సంబంధిత ప్యాకేజీలు పురోగతి, తాజా పరిస్థితులపై చర్చించునున్నారు. కన్స్ట్రక్షన్ స్టేజ్ కోసం త్రిసభ్య కమిటీ రూపొందించిన ఎంవోను ఆమోదించనున్నారు. కాగ్ ఆడిట్ అబ్జెక్షన్స్ నేపథ్యంలో 41.15 మీటర్ల నీటి నిల్వకు సంబంధించి మార్పులు చేర్పులు చేసి కేంద్రం ఆమోదానికి పంపనున్నారు. ఇక పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ హెడ్క్వార్టర్స్ను రాజమండ్రి (బొమ్మూరు)కు షిఫ్ట్ చేసే అంశంపై కూడా డిస్కస్ చేసి నిర్ణయం తీసుకోనన్నారు. ఇప్పటికే పిఅండ్డి సిఇ ఆఫీసు రాజమండ్రి నుంచి పని చేస్తుండగా ఆ కార్యాలయాన్ని భవిష్యత్తులో అమరావతికి తరలించే అవకాశం ఉంది. కన్స్ట్రక్షన్ దశలో 27 పోస్టులు (18 రెగ్యులర్ + 9 అవుట్సోర్సింగ్) నియామకాలకు ఆమోదం తెలుపనున్నారు. 2023-24, 2024-25 ప్రాజెక్టు కోసం చేసిన ఖర్చులపై చర్చించనున్నారు. అదేవిధంగా తెలంగాణతో ఇంటర్ స్టేట్ ఇష్యూస్, సబ్మర్జెన్స్, డ్రైనేజ్ కంజెస్టన్, భద్రాచలం మణుగూరు ప్రొటెక్షన్, 6 స్ట్రీమ్స్ స్టడీస్పై ఈ సమావేశంలో డిస్కస్ చేయనున్నారు.

# వరదలో కొట్టుకుపోయిన దంపతులు

## అక్కన్నపేట మండలంలో ఘటన



ప్రణయ్, కల్పన(ఫైల్)

**అక్కన్నపేట, అక్టోబరు 30, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కులపల్లి వాగులో బుధవారం రాత్రి హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలానికి చెందిన దంపతులు ఈసంపల్లి ప్రణయ్(28), కల్పన (24) అక్కన్నపేట మండలానికి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తూ మోత్కులపల్లి వాగులో కొట్టుకుపోవడం జరిగిందని స్థానికులు తెలిపారు. ప్రణయ్ భీమదేవరపల్లి కాగా బుధ వారం తన అత్తగారింటికి పుట్టినరోజు వేడుకలు జరుపుకుం దామని అక్కన్నపేటకు వస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. మోత్కుల పల్లి వాగులో వారి ద్విచక్రవాహనం లభ్యమైంది. ఈదంపతులు వాగులో కొట్టుకుపోయారా... లేదంటే తప్పించుకున్నారా అనేది తెలి యాల్సి ఉంది. సంఘటన స్థలానికి ఎస్ఐ చాతరాజు ప్రశాంత్, రెస్క్యూ సిబ్బంది వచ్చి గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం ఘటనా స్థలాన్ని కలెక్టర్ హైమావతి పరిశీలించి ఎలా జరిగిందని స్థానిక గ్రామ స్తులను అడిగి తెలుసుకున్నారు. సహాయకచర్యలు చేపట్టిన తీరును ఆమె పరిశీలించారు.

# పారదర్శకంగా ఉపఎన్నిక కోసం ఓటర్లకు అవగాహన

## ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మనాభరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు ఓటర్లకు అవగాహన కల్పిస్తామని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వ్యవస్థాక అధ్యక్షుడు పద్మనాభరెడ్డి తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఓటరు అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 70 యేళ్లలో 17 సార్లు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేస్తూ వచ్చామని, కాని ఎందుకు ఓటు వేయాల్సి వస్తుందో నేటికీ అందరికీ అవగాహన లేదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 50 శాతం పోలింగ్ దాటలేదని, ఈసారి పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్లను చైతన్య పరుస్తామన్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ ఆర్వీ చంద్రవదన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తున్నా, రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభపెడుతూ రాజ్యాంగ్య విలువలను అపహాస్యం చేస్తున్నాయన్నారు. మాజీ ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకు లొంగి ఓట్లు వేయడం బాధాకరమని, ఆ ధోరణిలో మార్పు రావాలన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## మొంథా తుఫాన్‌ను కేంద్రం జాతీయ విపత్తుగా గుర్తించాలి: మంత్రి పొన్నం



తడిసిన పంట పొలాలను పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 30, ప్రభాతవార్త :** మొంథా తుఫాన్‌ను కేంద్రం జాతీయ విపత్తుగా గుర్తించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.గురువారం రోజున భారీ వర్షాలకు హుస్నాబాద్ మార్కెట్ యార్డులో ధాన్యం కొట్టుకుపోవడంతో పాటు పైనుండి వచ్చిన వరదతో నీటిలో మునిగిన మార్కెట్ యార్డులో ఉన్న వరి ధాన్యాన్ని మంత్రి పరిశీలించారు.

మంత్రి మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందొద్దని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చా రు. మార్కెట్‌లో ధాన్యా న్ని వేగంగా కొనుగోలు చేప ట్టాలని అధికారు లను ఆదేశించారు. వర్షానికి మార్కెట్‌లో ఉన్న ధాన్యం పూర్తిగా కొట్టుకు పోయిందని కన్నీటి పర్యంతమైన రైతు వీరవ్వకు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. మార్కెట్ యార్డులో ఉన్న మొక్కజొన్న పూర్తిగా కొనుగోలు చేయాలని మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడారు. తుఫాన్ కారణంగా ఎప్పుడూ ఎరగని విధంగా మూడు జిల్లాల పరిధిలో ఉన్న హుస్నాబాద్ నియోజక వర్గంలో వర్షం కురిసిందని, వందలాది మెట్రిక్ టన్నుల ధాన్యం కొట్టుకుపోగా వేలాది మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసి పోయిందన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో దెబ్బతిన్న పంట నష్టంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడంతో నేడు శుక్రవారం ముఖ్యమంత్రి హుస్నాబాద్ పరిధిలో ఏరియల్ సర్వే నిర్వహిస్తారన్నారు. అధికారులు రైతుల మొత్తం నష్టాన్ని వివరాలు నమోదు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

నియోజక వర్గంలో ముగ్గురు గల్లంతు అయి మృత్యువాత పడ్డారని వారి మృతదేహాలు దొరకాల్సి ఉందన్నారు. అధికార యంత్రాంగం దాని కోసం శ్రమిస్తోం దన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటాయని, పంటనష్టం, ప్రాణనష్టం, పశు నష్టం జరిగింది.

ఇది పెను విపత్తు అన్నారు. ప్రభు త్వం తరుపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ఈ ప్రాంత రైతాంగానికి జరిగిన నష్టాన్ని విడియో కాన్ప రెన్స్‌లో ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. ఇది ప్రకృతి వైపరీత్య మని, రైతులు ఎవరు ఆందోళన చెందొద్దన్నారు.



# వరి ధాన్యం కొనుగోలులో గోల్‌మాల్

## కోటి 39 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం

## వ్యవసాయ అధికారి, మరికొందరిపై క్రిమినల్ కేసులు నమోదు

## చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సిఎస్) శశిధర్‌రాజు

**జైపూర్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ ప్రక్రియలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సిఎస్) శశిధర్ రాజు తెలిపారు. 2024-25 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు అవకతవకలలో భాగస్వామ్యులైన రామారావు పేట గ్రామంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానులు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారి, 8 మంది రైతులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌లపై రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ జైపూర్ పోలీస్ స్టేషన్‌లో 316 క్లాస్ 5, 318 క్లాస్ 4 సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నంబర్ 207/25 నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో 1 కోటి 39 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని, జిల్లాలో 740 ఎకరాలలో 6 వేల 322.6 క్వింటాళ్ల ధాన్యమును 8 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి 1 కోటి 39 లక్షల రూపాయలు జమ చేసినట్లుగా ఆన్‌లైన్ ప్యాడి ప్రొక్యూర్ మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టంలో తప్పుడు సమాచారాన్ని నమోదు చేశారని, వీటితో పాటు రవాణా ఖర్చుల కింద 1.90 లక్షల రూపాయల ట్రక్ చిట్టీలు సృష్టించి నమోదు చేశారని తెలిపారు. జైపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మిలిటెంట్లు, సైన్యం మధ్య భీకరపోరు

## ఏడుగురు ఉగ్రవాదులు, ఆరుగురు జవాన్లు మృతి

**కరాచి, అక్టోబరు 30:** పాకిస్థాన్‌లో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. అఫ్ఘానిస్థాన్ సరిహద్దు సమీపంలోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో జరిగిన ఈ ఘటనలో పాక్ ఆర్మీ కెప్టెన్‌తో సహా ఆరుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆపరేషన్‌లో ఏడుగురు ఉగ్రవాదులను కూడా హతమార్చినట్లు పాక్ సైనిక మీడియా తెలిపింది. సర్కారు వివరాల ప్రకారం కుర్రం జిల్లాలోని డోగర్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారన్న పక్కా సమాచారంతో సైన్యం ఇంటెలిజెన్స్ ఆధారిత ఆపరేషన్ (ఐబీవో) చేపట్టింది. ఈ క్రమంలో భద్రతా దళాలకు, నిషేధిత తెహ్రీక్‌ఇతాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ)కి చెందిన ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ పోరులో మియాన్‌వాలీకి చెందిన 24 ఏళ్ల కెప్టెన్ నోమన్ సలీం, మరో ఐదుగురు సైనికులు మృతి చెందారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మిగిలిన ఉగ్రవాదుల కోసం ఏరివేత ఆపరేషన్ కొనసాగుతోందని సైన్యం తెలిపింది. విదేశీ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని దేశం నుంచి తుడిచిపెట్టేందుకు అజ్మ్‌ఎఇస్తెక్‌హామ్ పేరిట ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లను పూర్తి స్థాయిలో కొనసాగిస్తామని ఐఎస్‌పీఆర్ స్పష్టం చేసింది. 2022 చివర్లో పాకిస్థాన్ ప్రభుత్వంతో టీటీపీ కాల్పుల విరమణను రద్దు చేసుకున్నప్పటి నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్స్ లలో ఉగ్రదాడులు గణనీయంగా పెరిగాయి.

# చంద్రునిపైకి చైనా వ్యోమగాములు రెడీ!



**బీజింగ్, అక్టోబరు 30:** అంతరిక్ష పరిశోధనల్లో అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో దూసుకెళ్తున్న చైనా మరో సంచలనం చేసింది. 2030 నాటికి చంద్రుడిపైకి వ్యోమగాములను పంపే ప్రణాళికలు సజావుగా సాగుతున్నాయని గురువారం స్పష్టం చేసింది. అదే సమయంలో, తమ తియాంగాంగ్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లనున్న తదుపరి వ్యోమగాముల బృందాన్ని కూడా పరిచయం చేసింది. చైనా మ్యాన్డ్ స్పేస్ ప్రోగ్రామ్ అధికార ప్రతినిధి జాంగ్ జింగ్బో మాట్లాడుతూ చంద్రుడిపైకి మనిషిని పంపేందుకు అవసరమైన పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుతం సజావుగా కొనసాగుతున్నాయి. లాంగ్ మార్చ్ 10 రాకెట్, మూన్ ల్యాండింగ్ సూట్లు, అన్వేషణ వాహనం వంటి వాటి అభివృద్ధిలో మంచి పురోగతి సాధించాం. 2030 నాటికి చంద్రుడిపైకి చైనా వ్యోమగామిని పంపాలన్న మా లక్ష్యం స్థిరంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా, చైనా తమ తియాంగాంగ్ స్పేస్ స్టేషన్‌కు కొత్త వ్యోమగాముల బృందాన్ని పంపేందుకు సిద్ధమైంది. జాంగ్ లూ, వూ ఫీ, జాంగ్ హాంగ్‌జాంగ్‌లతో కూడిన ఈ బృందం శుక్రవారం రాత్రి 11:44 గంటలకు జ్యుక్వాన్ లాంచ్ సెంటర్ నుంచి బయలుదేరనుంది. ఈ బృందంలోని జాంగ్ లూ గతంలో షెంజౌ 15 మిషన్‌లో పనిచేశారు. మిగిలిన ఇద్దరు వ్యోమగాములకు ఇదే తొలి అంతరిక్ష యాత్ర. వారు స్పేస్ స్టేషన్‌లో ఆరు నెలల పాటు ఉండి పరిశోధనలు చేస్తారు. ఈ యాత్రలో మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, వ్యోమగాములు తమతో పాటు రెండు మగ, రెండు ఆడ ఎలుకలను కూడా తీసుకెళ్ల నున్నారు.

# రేపటి నుండి 30 వరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచారం

## ప్రారంభించనున్న దక్షిణ మధ్య రైల్వే

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 30, ప్రభాతవార్త :** రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0ను నవంబర్ 1 నుండి 30వరకు ప్రారంభించనున్నది. ప్రతి సంవత్సరం పెన్షనర్లు పెన్షన్ కొనసాగింపు కోసం నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పిం చవలసి ఉంటుంది. పెన్షనర్లకు సాధికారత కల్పించడానికి, లైఫ్ సర్టిఫికేట్లను సమర్పించే ప్రక్రియను మరింత సజావుగా, సౌకర్యవంతంగా ఉండేలా చూసు కోవ డానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచారం పెద్దఎత్తున చేపట్టనుంది. ఈ చొరవ అన్ని పెన్షనర్లకు, ముఖ్యంగా సీనియర్ పెన్షనర్లకు డిజిటల్‌గా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే సౌలభ్యాన్ని అందించడం ద్వారా ప్రయోజనం చేకూరు స్తుంది.

పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమ శాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్ అండ్ పెన్షనర్ల వెల్ఫేర్) యూ.ఐ. డి.ఏ.ఐ, ఎం.ఇ.టి.వై సహకారంతో కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల 'ఈజ్ ఆఫ్ లివింగ్'ని పెంపొందించడానికి ముఖ ప్రమాణీకరణ (ఫేస్ అథెంటి కేషన్)ను ప్రారంభిం చింది. మూడేళ్లలో రాష్ట్ర, కేంద్ర ప్రభు త్వాలకు చెం దిన పెన్షనర్లు 4.50 కోట్లకుపైగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను సమ ర్పించారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల వల్ల పెన్షనర్లు తమ జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించడానికి పెన్షన్ పంపిణీ కార్యా లయాలను సందర్శించాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది. పెన్షనర్లు తమ నివాసాల నుండి డిజిటల్‌గా జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించవచ్చని వెల్లడించారు. లైఫ్ సర్టిఫికేట్ పొందే ప్రక్రియను సులభతరం చేస్తుంది. పెన్షనర్ల సమయం,కృషిని ఆదా చేస్తుందని అధికారులు వెల్లడించారు.




లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ వివరాల నమూనాను ఆవిష్కరించిన రైల్వే అధికారులు

# పిల్లల్ని కనేందుకు అమెరికాలో విముఖత?

## పునరుత్పత్తి రేటు భారీగా పడిపోతున్నట్లు సర్వేలో వెల్లడి

**వాషింగ్టన్, అక్టోబరు 30:** అమెరికాలో పునరు త్పత్తిరేటు భారీగా తగ్గిపోతున్నది. ఈ యేడాది జులైలో ప్రభుత్వ సంస్థ సిడిసి నిర్వహించిన సర్వేలో అమెరికాలో జననాల రేటు ప్రతి మహిళకు 1.6గా మాత్రమే ఉంది. రికార్డు స్థాయికి పడిపోయిందని తెలుస్తోంది. అయితే ఇటీవలి కాలంలో లాన్సెట్ ప్రచురించిన జర్నల్‌లో గర్భం దాల్చేం దుకు అమెరికా మహిళలు సుముఖత వ్యక్తం చేయడం లేదని, కొందరు జాప్యం చేస్తుండటం అయితే మరికొందరు అసలు పిల్లలే వద్దని భావించే ధోరణులు పెరిగినట్లు గుర్తించింది. ఇందుకు అనేక కారణాలు న్నట్లు కూడా గుర్తించింది. జీవన వ్యయం రోజురోజుకూ పెరుగుతుం డటం, జీవనశైలిక కూడా వ్యయభరితం కావడం ఒకింత కారణం అవుతోంది. దీనివల్ల పిల్లలుంటే మరింతగా ఖర్చులు పెరుగుతాయన్న భయాలు కూడా పెరుగుతు న్నాయి. అలాగే ఉన్నత చదువులకోసం అమెరికాలో మహిళలు వెంపర్లాడటం కూడా జననాలరేటు తగ్గుదలకు దోహదం చేస్తోంది. అలాగే అత్యధికశాతం మహిళలు ముందు కెరీర్ వృద్ధిలోకి వచ్చి స్థిరపడినతర్వాతనే పిల్ల లు అని భావించి పిల్లల్ని కనడం వాయిదాలు వేస్తున్నారు. అమెరికాలో 30 ఏళ్లకు పైబడిన ప్రతి జంటలోను ఇదే ధోరణి వ్యక్తం అవుతోంది. వీటికి తోడు



గర్భనిరోధక సాధనాలు విచ్చలవిడిగా అందు బాటులోకి రావడం కూడా కుటుంబ నియంత్రణపై పురుషుల కంటే మహిళలకే ఎక్కువ అవగాహన పెరిగింది. అతితక్కువ మంది దంపతులు మాత్రమే పిల్లల్ని కనడంలో జాప్యం చేస్తే రానురాను పునరుత్పత్తి సామ ర్థ్యం తగ్గిపోతుందన్న భయాలు కూడా వ్యక్తంచేస్తున్నారు. వీటికితోడు అమెరికాలో మహిళలు ఎక్కువగా లివ్‌ఇన్ రిలేషన్‌లో కొనసాగుతున్నారు. వీరు పిల్లలపట్ల అస్సలు ఆసక్తి చూపించడంలేదని సర్వేల్లో తేలింది. ఈ ఏడాది టేలర్ అండ్‌ఫ్రాన్సిస్ ఆన్‌లైన్ సర్వేలో ఆసక్తికర డేటా వెలుగులోకి వచ్చింది. ముందు గానే పిల్లల్ని కనేందుకు యువ దంపతుల్లో నిరాసక్తత పెరిగిపోతోంది. ఫలితంగా గర్భ నిరోధక సాధానాలే ఎక్కువ వాడుకలోకి వచ్చినట్లు తేలింది. ఇలా జననాల రేటు తగ్గి పోవడంవల్ల భవిష్యత్తులో వర్క్‌ఫోర్స్ తగ్గిపోతుందని, వృద్ధజనాభా పెరుగుతుందని, సామాజికంగాను, హెల్త్‌కేర్ వ్యవస్థల్లో వృద్ధ జనాభా సంక్షేమం ప్రభుత్వానికి భారం కూడా అవుతుందన్న అంచనాలున్నాయి. అమెరికా వంటి అభివృద్ధిచెందిన దేశాల్లో ఈ ధోరణులు పారద్రోలాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న భావన వ్యక్తం అవుతోంది. లేదంటే వృద్ధజనాభాను సంరక్షించే బాధ్యతలు యువ దంపతులకే అప్పగించాలని, లేదా వారు స్వచ్ఛంద బాధ్యతలు చేపట్టాల్సిన సమయం వచ్చిందని సర్వేల్లో తేటతెల్లం అయింది.

BAJAJ FINANCE

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/అవు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-12-25) అదిలాబాద్ - ద్వారకా నగర్; PEK4SGL14138259, 14177445, 14227621. ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరాస్తా; PB56SGL13872773, 13960340, 14011325, 14218822, 14268211, 14268957, 14264905, 14321308, 14331372. బాన్సువాడ - బస్ స్టాండ్; PCV9SGL13884888, 13980027, 13993815. భద్రాచలం - ఆర్టిసి బస్ స్టాండ్; PEK5SGL14110980, 14315034. భోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL14226012. భోంగిర్-హైదరాబాద్ రోడ్; PCW1SGL13875653. (11-12-25) భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్; PCW2SGL13949624, 13981104, 13975721, 14002155, 14017405, 14289245. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL14010649, 14089304, 14173311, 14205997, 14223901, 14256704, 14275676, 14296961. గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL13872706, 13877140, 13888584, 13945840, 13995636, 14233252, 14266100, 14287109, 14293925, 14311478. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL13911087, 13957961, 13994643, 14034981, 14050982, 14131767, 14176866, 14312212. హుజూరాబాద్-వరంగల్ రోడ్; PJH1SGL14130882, 14312188. ఇబ్రాహింపట్నం-బీజీఎల్; P19WSGL12743291, 13093511, 13179311, 14105899, 14114087, 14172596. (12-12-25) కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; PGM7SGL13841652, 13960870, 13997194, 13996922, 14037569, 14050956, 14175424. కామారెడ్డి - నిజామ్‌సాగర్ రోడ్; P86QSGL13860508, 13853219, 13852660, 13947697, 13960569, 13968069, 13981758, 13994550, 14094347, 14205552, 14250625, 14289850, 14320636. కరీంనగర్ - సీవీఆర్ఎస్ రోడ్; PCW8SGL13874095, 14071416, 14115594, 14174272, 14272270. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL13117195, 13845772, 13856604, 13966949, 13985963, 13997848, 14056571, 14091421, 14127559, 14297310. ఖమ్మం - జమ్మిబండ రోడ్; PGG1SGL12879998, 13841203, 14128933, 14184569, 14248471, 14265773, 14272240, 14335750. కొండ - మల్లెపల్లి సాగర్ రోడ్; PJV4SGL14056595. (15-12-25): కోరుట్ల - బీజీఎల్; PV44SGL13904529. కోస్గి - శివాజీ చౌక్; PJH6SGL14093627. కొత్తగూడెమ్-మంథుర బస్తి; PEJ5SGL13965725, 13999153, 14002126, 14021428, 14029694, 14172293, 14252971. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; PCW9SGL14029220, 14114547. మణుగూరు - అశోక్ నగర్; PCX1SGL14246966, 14244349. మెదక్ - టిఎల్ బ్రాంహ్మణ్ స్ట్రీట్; PCX2SGL14075367, 14220250, 14249493, 14273655. (16-12-25) మిర్యాలగూడ - బీజీఎల్; P7B7SGL13855075, 13887054, 13966731, 14002054, 14030678, 14054169, 14076159, 14092862, 14112200, 14263458, 14314417, 14319182. ములుగు - గాంధీ చౌక్; PJV5SGL13852054, 13891089, 13948049, 14095516, 14137170, 14137499, 14179444, 14181317, 14233540, 14278247, 14286313, 14319157, 14320815. నాగర్‌కర్నూల్ - బీజీఎల్; P21DSGL13852879, 13961254, 14032666, 14029087, 14223184, 14319935. నల్గొండ - ఆర్పీ రోడ్; P558SGL14128883. నారాయణ్‌పేట్ - సర్వీరెడ్డి చౌరాస్తా; PJH5SGL14109994, 14231390, 14297586. నర్సంపేట్ - జయ్ శ్రీ థియేటర్; ; PCX3SGL13854927, 13869310, 13980147, 14035892, 14256419, 14297256. (17-12-25) నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL13889187, 13913884, 14075061, 14087485, 14181880, 14174590, 14293498, 14315044. నిజామాబాద్ - కపిలా హోటల్ రోడ్; PB94SGL14182804. నిజామాబాద్ - వినాయక నగర్; PCX5SGL13922367, 14014918, 14200854, 14230108, 14233780, 14246332, 14270557. పర్కల్ - బస్ స్టాండ్; PJG8SGL13214964, 13929978, 13945653, 13964662, 13998248, 14019875, 14017768, 14052251, 14072792, 14108528, 14199777, 14314644, 14330572. పటాన్‌చెరు - బీజీఎల్; PY29SGL13930468, 14020987, 14096754, 14315584. పెద్దపల్లి - సుభాష్ నగర్; PE03SGL13922482, 14107734, 14184580, 14231627, 14269874, 14276394, 14295258, 14285766. (18-12-25): సదాశివపేట - రాచయ్య నగర్; PCX6SGL14109594. సహదన్‌నగర్ వెంకటేశ్వర కాలోని; PCX7SGL13875770, 13974592, 14092578, 14198670. సంగారెడ్డి - బీజీఎల్; P4D3SGL13842037, 13893088, 14036451, 14056885, 14057362, 14112888, 14200264, 14320474, 14337725. సత్తుపల్లి సూపర్ మార్కెట్; PCX8SGL13858912, 13894984, 13903112, 14040412, 14131562, 14231136, 14267814, 14288914, 14287341, 14313771. సిద్దిపేట - మెదక్ రోడ్; PGM8SGL13949385, 14017757, 14034766, 14034460, 14249214, 14242318, 14273176, 14296334, 14338494. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL13911492, 14054498, 14093458, 14131936, 14175685, 14223838, 14221995, 14267147, 14320760. (19-12-25) సూర్యాపేట్ - గాంధీ విగ్రహం; PJG4SGL13854729, 13875099, 13908441, 13952327, 14000535, 14077550, 14140468, 14176640, 14222930, 14252003, 14254141, 14314402, 14329945. తుర్కయాంజల్ - రాఘవేంద్ర నగర్; PLP1SGL14052129, 14181901. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL13855995, 13942152, 14187800, 14331475. ఇల్లందు - బుగ్గవాగు; PGC4SGL14242059. జహీరాబాద్ - ఆర్టిసి బస్ స్టాండ్; PER4SGL13886173, 14000368, 14054815, 14097067.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


విజ్ఞానవాడు ముందుగా తోటి మానవుని మానవత్వాన్ని ప్రేమిస్తాడు. ఆ తరువాత సౌందర్యాన్ని ప్రేమిస్తాడు.

-లావోసు

# తెలుగు నేల కకావికలం


తెలుగు నేలపై ప్రకృతి విలయం మూడోకన్ను తెరిచింది. ఐదు రోజులుగా అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణలకు మొంథా తుపాన్ పెను ముప్పే తెచ్చిపెట్టింది. నర్సాపురంలో తుపానుతీరం దాటాక తెలంగాణ వైపు మళ్లి ఛత్తీస్‌గఢ్ వైపు వెళ్లింది. ఆంధ్రప్రదేశ్ పాలకులు గత అనుభవాలతో ప్రాణనష్టం తగ్గించేందుకు చేపట్టిన చర్యలన్నీ సత్ఫలితాలనిచ్చాయి. కోస్తా జిల్లాలు తుపాను భయంతో మూడు రోజుల పాటు చిగురుటాకులా వణికిపోయాయి. ఎన్నడూ లేనట్లుగా భారీ వర్షపాతం నమోదైంది. పంటలన్నీ నీటమునిగి ఇక రైతులు కోలుకునే పరిస్థితి లేదు. సరిగా పదిరోజుల్లో పంట చేతికొస్తుందని ఆశగా ఎదురుచూసే సమయానికి వారి ఆశలు అడియాసలయ్యాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జలఖడ్గం ఇప్పటికీ విసిరి కొడుతోంది. తుపాను బలపడడం, బలహీనపడటం మధ్య ఎంత అలజడి ఉంటుందో కోస్తా తీరప్రాంత ప్రజలకు తెలియనిది కాదు. అయినా ఈసారి వారిలో గుబులు బయలు దేరింది. ప్రజలెవరినీ ఆ పని మీద ఈ పని మీద అంటూ రోడ్డు పైకి చేరకుండా ప్రభుత్వపాలనా యంత్రాంగం కట్టడి చేయడమొక్కటే ఆంధ్రాలో ప్రాణనష్టం జరుగకుండా ఆపింది. ఉప్పాడతీరం దాదాపు సముద్రంలో కలిసిపోయింది. సముద్రానికి కట్టిన గోడ కూలిపోయింది. రాళ్లూ లేవు, రప్పలూ లేవు. అన్నీ చెల్లాచెదురైపోయాయి. పెద్ద పెద్ద వటవృక్షాలు కూడా నేలకొరిగాయి. వర్షాలు, భారీ వర్షాలు, అతి భారీ వర్షాలు అత్యంత భారీ వర్షాలుగా అంచనా వేసుకొని ఎక్కడికక్కడ జాగ్రత్తలు తీసుకున్నా ఆస్తినష్టాన్ని, పంటల నష్టాన్నీ ఆపలేకపోయింది. దాదాపుగా తీరాన్ని తుడిచి పెట్టేసింది. 14 జిల్లాల్లో తుపాను ప్రభావం తీవ్రంగా ఉంది. చెప్పాలంటే ఈ తుపాను తెలుగు రాష్ట్రాల్లో డేంజర్ బెల్స్ మోగించింది. కోనసీమలో కొబ్బరి చెట్లు, తీరానికి దగ్గరలో ఉన్న అన్నిరకాల వృక్షాలు విరిగి నేలకొరిగాయి. తుపాను సమయంలో రోడ్ల మీద జనం లేకుండా చూడటం వలన ప్రాణనష్టం గణనీయంగా తగ్గినట్లే. తీవ్రమైన ఈదురుగాలులకే తొలి నష్టాలు నమోదయ్యాయి. విమానాలు సైతం వాతావరణం అనుకూలించక రద్దుచేశారు. రోడ్ల మీద జనసంచారం లేకుండా వాణిజ్య సంస్థలను కూడా మూసివేయించారు. ప్రకాశం బ్యారేజి ఉధృతంగా ప్రవహిస్తోంటే లక్ష క్యూసెక్కుల నీటిని బయటకు వదిలింది. ఆంధ్రాలో249 మండలాలు 48 మునిసిపాలిటీలు తీవ్రస్థాయిలో తడిసి ముద్దవగా 18 లక్షల మంది ప్రజలపై ప్రభావం పడింది. ముందుగా ప్రచండగాలులు వీచి మొంథాతుపాను ఆంధ్రా నుంచి తెలంగాణ మీదుగా ఛత్తీస్‌గఢ్ చేరుకోగా ఆరాష్ట్రంలో కూడా తీవ్ర నష్టాన్ని మిగిల్చే అవకాశం కనపడుతోంది. నందిగామ వద్ద మున్నేరు వాగు పొంగుతోంది. తుపాన్‌ల సమయంలో జారీ చేయాల్సిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతర సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికనే జరుగుతున్నాయి. తెలంగాణలో భీమదేవరపల్లిలో41.2అత్యధిక వర్షపాతం నమోదైంది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలు ముందస్తుగానే వాతావరణ శాఖ అందించడంతో ఇక్కడి ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. పోర్టుల తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా రాకపోకలు స్తంభించాయి. తుపాను ప్రభావితం ప్రాంతాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకునేందుకు వీలుగా రైళ్లు, బస్సులు నిలిపివేయడంతో జనం ఇంటికే పరిమితమయ్యారు. ఆంధ్రా మీదుగా వెళ్లే దాదాపు 137 రైళ్లను రద్దు చేశారు. తెలంగాణలో కొన్ని రైళ్లుభారీ వర్షాల్లో చిక్కుకుని డోర్నకల్ రైల్వే జంక్షన్‌లో ఆగిపోయాయి. ఈ స్టేషన్‌లో నీళ్లు భారీఎత్తున నిలిచిపోయాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మంవాగులు, వంకలు ఉప్పొంగాయి. మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. హైదరాబాద్ జంటనగరాల్లో కూడా భారీ వర్షాలు కురిసి జనజీవనం లేకుండా చేశాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తుపాను మోత మోగించిన తరుణంలో ఆంధ్రప్రదేశ్‌లో ముందస్తు విద్యుత్ సరఫరా నిలిపివేసి ప్రాణాపాయంలేకుండా జాగ్రత్తపడ్డారు. ఈమొంథా ప్రభావం తమిళనాడును కూడా వదల్లేదు. భారీ వర్షాలతో ముంచెత్తింది. తెలంగాణలో ప్రధాన పట్టణాలన్నీ 2,3 అడుగుల నీటిలో నిండిపోయాయి. రోడ్ల మధ్య గట్లుతెగిపోయాయి. చాలా వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. విజయవాడ నుంచి హైదరాబాద్ జాతీయ రహదారిలో వాహనాలు ప్రయాణించే సౌలభ్యం, సౌకర్యంసరిగ్గా లేదు. కోస్తాతీరాన్ని తుడిచిపెట్టేసినా మొంథా ఇంకా శాంతించినట్లు లేదు. మోస్తరు వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. సహాయక చర్యలకు అవరోధాలున్నాయి. ప్రకాశం బ్యారేజి వరద కట్టలు కాపాడుతున్నా ఎగువ ప్రాంతాల్లో కురిసిని వర్షాలతో వరద పెరుగుతుందనే అంచనాలున్నాయి. బ్యారేజ్ దిగువనున్న లంక గ్రామాలు ఇంకా జాగ్రత్తలు తీసుకోదగిన పరిస్థితిలోనే ఉన్నాయి. నెమ్మది నెమ్మది పునరావాస కేంద్రాల నుంచి జనం ఇంటికి చేరేవరకు వారికోసం ప్రభుత్వమే ఏర్పాట్లు ముమ్మరంగా చేయడంవలన కాస్తంత వారు కుదుటపడ్డారు. కాగా వారి జీవనోపాధి లేకుండా పోయింది. బాధిత ప్రజలంతా ప్రభుత్వసహాయం కోసం ఎదురు చూస్తున్నారు. అనేక ప్రాంతాల్లో కొట్టుకుపోయిన రహదార్లు, రైల్వేట్రాకుల పునరుద్ధరణకు కార్యచరణ మొదలైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1983, 1986, 1996లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకన్నా ఈసారి మొంథాలో ఎక్కువ ఆస్తి, వ్యవసాయం పెటుబడుల నష్టం అధికంగా ఉంటుందని అంచనా మధ్య రైతాంగం కుదేలవుతోంది. నష్టాల అంచనాలో లోపాలు లేకుండా జరిపి ప్రభావిత ప్రజల్ని ఆదుకోవడమే ఒక్కటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

మనిషికి సామర్థ్యం చాలా ముఖ్యం. ఆ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసేది, జీవితాన్ని లోకకళ్యాణం కోసం మలిచేది సౌశీల్యం.



మహాత్మా గాంధీ

మీకిష్టమైనది పొందటానికి కృషి చేయకపోతే మీకు లభించిన దానితోనే సంతృప్తి పడాల్సి వస్తుంది.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



### ముగిసిన అధ్యాయం

ప్రఖ్యాత దివంగత నటి శ్రీదేవి బాహుబలిలో నటించటానికి ఎక్కువ డబ్బులు అడిగిందని, కొన్ని ప్రత్యేక సదుపాయాలు కోరిందని అందుకే ఆమెను బాహుబలి ప్రాజెక్టులోకి తీసుకోలేదని, తమకు మంచే జరిగిందని బాహుబలి దర్శక నిర్మాతలు బాహాటంగా చెప్పినప్పుడు, అప్పుడే ఆమె వివరణ ఇచ్చారు. కాగా, ఆమె మరణించిన తరువాత కూడా సామాజిక మాధ్యమాలలో, టాక్ షోలలో వ్యాఖ్యాతలు బాహుబలిలో నటించిన ఇతర నటులతో పాటుదర్శకనిర్మాతలను ఈవిషయమై పదేపదే ప్రశ్నలను అడుగుతూ జరిగిపోయిన విషయాన్ని టీవీ, యూట్యూబ్ చానళ్ళలో ప్రసారంచేస్తూ వారివారి రేటింగులను, వ్యూస్‌లను పెంచుకోవాలని చూస్తున్నారు. ఇది ముగిసిన అధ్యాయం అయినా కొందరు పనికట్టుకుని అదేపనిగా చేస్తుండటం జర్నలిజంలో దిగజారుడుతనంగా కనిపిస్తోంది.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం

కర్నూలు శివార్లలోని 'చిన్న టేకూరు' వద్ద వేమూరి కావేరి ట్రావెల్ బస్సు దగ్ధమై 19 మంది సజీవదహనం దుర్ఘటన చోటుచేసుకున్న తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ఆర్టీఏ అధికారులు గతనాలుగు రోజుల నుండి విపరీతంగా తనిఖీలు చేస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం అన్న సామెతను ఈ విషయంలో తలపిస్తుంది. ఏదైనా ఇటువంటి దారుణాలుజరిగినప్పుడు వారంరోజులు హడావుడి చేసి మళ్లీ యధావిధిగా ఉంటారు. ఒకవేళ పాత యాక్సిడెంట్స్ నుండి ఏమైనా నేర్చుకుని ఉంటే ఈ బస్ యాక్సిడెంట్ జరిగేదికాదు. ఇప్పటికైనాఆర్టీఏ అధికారులు, ప్రతీరోజూ తనిఖీచేసిఅనుమతుల్లేని వాటినిసీజ్ చేయాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటి కాలంలో చిన్న పిల్లల చేతుల్లో కూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటలకోసం అని మొదలైన ఈ అలవాటు క్రమంగా హానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడం వల్ల కంటి చూపు తగ్గిపోవడం, నిద్ర సరిగా లేకపోవడం, శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది. మొబైల్ గేమ్స్ వీడియోలతో సమయంవృథాఅవ్వడంతో చదువుపైదృష్టి తగ్గిపోతోంది.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ఎరువుల ప్రభావం

వ్యవసాయంలో రైతులు అన్ని రకాల పంటలు మార్కెట్ లోని ఎరువులు లేకుండా పండించడం లేదు. దీనికి ప్రధాన కారణం అధికదిగుబడి, వేగంగా పెరుగుదల ఆశ, రైతుల్లో పోటీ కూడా. అనేక పరిశోధనలు, అనుభవాలు ఆయా పంటల నుండి వచ్చిన గింజలు తప్పనిసరిగా తినడంవల్ల ఎన్నో అనర్థాలు ఉన్నట్లు తేల్చినవి. వీటిలోవ్యాధులు మనకు బాగా ముప్పు. పంటిచేలకు స్ప్రేచేసే వారికి కూడా మందుల ప్రభావంఉంటుంది. వీటి కోసం పెట్టుబడి చెప్పనక్కర్లేదు. భూసారపరిరక్షణ ఎంతో అవసరం. దీర్ఘకాలంలో దిగుబడి బలహీనతకు గురవుతుంది. అనేక స్వచ్ఛంద సంస్థలు సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ వాటి ద్వారా ఉత్పత్తులను ప్రదర్శిస్తూ ప్రజల వినియోగానికి, తద్వారా వచ్చే సేంద్రీయ సాగుకోసం కృషి జరుగుచున్నది. ప్రభుత్వం కూడా దీని మేలు, రక్షణ గుర్తించింది. త్వరలో వీటికి బాగా గుర్తింపు, సాగు అభివృద్ధి కాగలదు .

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### ముందస్తు చర్యలు

ప్రకృతి విపత్తుల నుండి మనల్ని మనం రక్షి ంచుకోవడం అనేది చాలాకష్టమైన ప్రక్రియ. హుద్‌హుద్ తుఫాను సమయం అప్పుడు కూడాముఖ్యమంత్రి కృషి అనన్యసామాన్యము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యంత అందమైన నగరమైన విశాఖపట్నం సిటీను పునర్నిర్మించారు. విద్యుత్ శాఖ వైద్య శాఖలను ఎమర్జెన్సీ సర్వీసులుగా ప్రకటించి అనునిత్యం ప్రజలకు ఆమెచ్చూర్ రేడియో ద్వారా, హామ్ రేడియో ద్వారా వివిధ ప్రసార సాధనాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయడంలో ఎవరైనా చంద్రబాబు నాయుడు గారి తర్వాతే. వీరి మనస్తత్వం కూల్చి వేయడం కాల్చివేయడం పగ తీర్చుకోవడం కాదు పునర్ నిర్మించడం, పూర్వ వైభవాన్ని కల్పించడం.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ప్రకృతి విలయాలు

మానవుని అధీనంలో లేని ప్రకృతి విలయాలు మానవాళి మనుగడను కృంగదీస్తున్నాయి. ఇదివరలో హుద్‌హుద్ తుఫాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నిఅతలాకుతం చేయగా నేటిమొంథా తుఫాను జనావళిని, ఆస్తులను, చేతికొచ్చిన పంటలను అస్తవ్యస్తం చేసింది, ఇంకా చేస్తోంది. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనుండి సరియైన గాడిలోపడుతోంది. ప్రభుత్వం ఏ సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కృత్రిమ వర్షం కురిసేనా! కాలుష్యం తగ్గేనా?

**ఇది ఒక వైపు మన సాంకేతిక సామర్థ్యాన్ని సూచిస్తు న్నప్పటికీ, మరొక వైపు కాలుష్య నియంత్రణలో మన వ్యవ స్థాగత వైఫల్యాన్ని కూడా ఎత్తి చూపుతోంది. గతంలో నీటి కొరత కోసం జరిగిన ప్రయోగాల ఫలితాలు ఢిల్లీ కాలుష్య సమస్యకు పూర్తి హామీ ఇవ్వలేకపోవచ్చు. కాలుష్యం అనేది ఒక బహుముఖ సమస్య, దీనికి కేవలం తాత్కాలిక మార్గాలను కాకుండా, ప్రభుత్వం, పౌరులు, పరిశ్రమలు చిత్తశుద్ధితో పనిచేసి, ఉద్గారాలను తగ్గించడం, ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం, పర్యావరణ నిబంధనలను కఠినంగా అమలుచేయడం వంటి శాశ్వత పరిష్కారాలవైపు దృష్టి సారించాలి. క్లౌడ్ సీడింగ్ వంటి పద్ధతులు అత్యవసర పరిస్థితుల్లో ఉపశమనం కోసం మాత్రమే ఉపయోగపడాలి. అయితే, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం, కాలుష్యం లేని పర్యా వరణాన్ని నిర్మించుకోవడమే మనందరి ముఖ్య లక్ష్యం కావాలి.**

డి.జె మోహన్‌రావు

దేశ రాజధాని ఢిల్లీ ప్రస్తుతం తీవ్రమైన వాతావరణ కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రతి సంవత్సరం చలికాలం ప్రారంభంలో, ముఖ్యంగా దీపావళి పండుగ తర్వాత, ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచీ (ఎక్యూఐ) ప్రమాదకర స్థాయికి చేరుకోవడం ఆన వాయితీగా మారింది. పొగమంచు దట్టంగా కమ్ముకోవడం వల్ల ప్రజలు శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంటలు వంటి తీవ్ర అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కోవడానికి, ఢిల్లీ ప్రభుత్వం ఐఐటీ కాన్పూర్ వంటి సంస్థల సహకారంతో 'క్లౌడ్ సీడింగ్' పద్ధతి ద్వారా కృత్రిమ వర్షం కురిపించేందుకు సిద్ధమైంది. నిజానికి దేశంలో క్లౌడ్ సీడింగ్ ప్రయోగాలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో మన దేశంలో మహారాష్ట్ర, కర్ణాటక వంటి ప్రాంతాలలో నీటి కొరత, కరువు నివారణకు ఇటువంటి ప్రయోగాలు జరిగాయి. వాటి ఫలితాలు సందర్భాన్ని బట్టి మారుతూ వచ్చాయి. కొన్ని ప్రదేశాలలో ఈ పద్ధతి ద్వారా వర్షపాతం పెరిగినట్లు నివేదించగా, మరికొన్నింటిలో వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఆశించిన ఫలితాలు రాలేదు. ప్రస్తుతం ఢిల్లీలో దీనిని ముఖ్యంగా 'కాలుష్య నివారణ' అనే విభిన్న లక్ష్యంతో చేపడుతున్నారు. దీని ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. క్లౌడ్ సీడింగ్ అనేది వాతావరణ పరివర్తన సాంకేతికతలో ఒక భాగం. వర్షం పడడానికి అవసరమైనంత తేమ మేఘాలలో ఉన్నప్పటికీ, బిందువులు ఘనీభవించడానికి లేదా బరువుగా మారడానికి సహజ కణాలు లేనప్పుడు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. ఈ ప్రక్రియలో, విమానం లేదా ప్రత్యేక సాధనాల ద్వారా సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ లేదా పొటాషియం అయోడైడ్ వంటి రసాయన ఉత్ప్రేరకాలను అనువైన మేఘాలలోకి విడుదల చేస్తారు. ఈ రసాయనాలు మేఘాలలో తేమతో కూడిన కణాలకు కేంద్ర బిందువులుగా పనిచేసి, నీటి బిందువులు వేగంగా పెరిగేందుకు దోహదపడతాయి. ముఖ్యంగా, సిల్వర్ అయోడైడ్ మంచుస్ఫటికాల నిర్మాణాన్ని పోలి ఉంటుంది. ఇది అతిశీతలీకరణ ద్రవ నీరు (సూపర్ కూల్డ్ లిక్విడ్ వాటర్) ఉన్న మేఘాలలోకి వెళ్లి, నీటి బిందువులను గడ్డకట్టించి, వాటిని బరువైన మంచు స్ఫటికాలుగా లేదా నీటి బిందువులుగా మారుస్తుంది, తద్వారా చివరకు వర్ష రూపంలో నేలపై పడేలా చేస్తుంది. ఢిల్లీలో కాలుష్య కణాలను కడిగివేయడానికి కృత్రిమ వర్షాన్ని కురిపించడం కోసం ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. ప్రస్తుతం ఢిల్లీప్రభుత్వం చేపట్టిన క్లౌడ్ సీడింగ్ ప్రయోగం ప్రధాన ఉద్దేశం కాలుష్యాన్ని తొలగించడమే. కృత్రిమ వర్షంద్వారా గాలిలో ప్రమా



దకర స్థాయిలో పేరుకుపోయిన పిఎం 2.5, పిఎం 10 వంటి సూక్ష్మ కాలుష్య కణాలను నేలపైకి రప్పించి గాలి నాణ్యతను తాత్కాలికంగా మెరుగుపరచవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఈప్రయోగం విజయవంతం కావాలంటే అనేక సవాళ్లను అధిగమించాలి. ప్రధానంగా, కృత్రిమ వర్షాన్ని ప్రేరేపించడానికి మేఘాలలో కనీసం 50 శాతం తేమ ఉండాలి. వాతావరణంలో తేమ శాతం తక్కువగా ఉంటే రసాయనాలను విడుదల చేసినా వర్షం కురిసే అవకాశాలు చాలా తక్కువగాఉంటాయి. గతంలో ఈప్రయోగం వాయిదా పడటానికి వాతావరణంలోని ఈ అనుకూలత లోపమే ముఖ్య కారణం. అంతేకాకుండా, కేవలం అనువైన మేఘాలు సరైన ఎత్తులో ఉష్ణోగ్రత వద్ద ఉన్నప్పుడే ఈ ప్రక్రియ పనిచేస్తుంది. ఐఐటీ కాన్పూర్ వంటి సంస్థలు కృషి చేస్తున్నప్పటికీ వాతావరణ అనిశ్చితి, సరైన సమన్వ యం ఈ ప్రయోగ ఫలితాలను ప్రభావితం చేస్తాయి. క్లౌడ్‌సీడింగ్ కాలుష్య సమస్యకు ఒక తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇవ్వగలదు, కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదు. కాలుష్య మూల కారణాలైన వాహనాల ఉద్గారాలు, పారిశ్రామిక వ్యర్థాలు, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను దహ నం చేయడం వంటి సమస్యలను కఠినంగా అరికట్టడం ద్వారా మాత్రమే ఢిల్లీ కాలుష్యాన్ని దీర్ఘకాలంలో నియంతించగలం. అంతే తప్ప, ప్రతిసంవత్సరం కృత్రిమ వర్షంపై ఆధారపడటం ఆర్థికంగా, పర్యావరణపరంగా స్థిరమైన పరిష్కారం కాదు. అంతేకాకుండా ఈ ప్రక్రియలో ఉపయోగించే సిల్వర్ అయో డైడ్‌వంటి రసాయనాల దీర్ఘకాలిక పర్యావరణ ప్రభావాలపై అనేక ఆందోళనలు ఉన్నాయి. ఈ రసాయ నాలు మట్టి, నీటి వనరులు, స్థానిక జీవ వైవిధ్యం పై ఎలాంటి ప్రభావం చూపుతాయో అనే దానిపై పారదర్శకమైన, సమగ్రమైన అధ్యయనాలు జరగాల్సిన అవసరం ఉంది. కొన్ని అంతర్జాతీయ నివేదికల ప్రకారం, ఈ రసాయనాల స్థాయిలు ప్రమాదకరంగా లేనప్పటికీ వాటి నిరంతర వాడకం వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఢిల్లీలో క్లౌడ్‌సీడింగ్ ప్రయోగం అనేది దేశ రాజధాని ఎదుర్కొంటున్న తీవ్రమైన కాలుష్య సంక్షోభాన్ని పరిష్కరించ డానికి జరుగుతున్న ఒక నిస్సహాయ ప్రయ్కత్నంగా చూడవచ్చు. ఇది ఒకవైపు మన సాంకేతిక సామర్థ్యాన్ని సూచిస్తున్నప్పటికీ, మరొక వైపు కాలుష్య నియంత్ర ణలో మన వ్యవస్థాగత వైఫల్యాన్ని కూడా ఎత్తి చూపుతోంది. గతంలో నీటి కొరత కోసం జరిగిన ప్రయోగాల ఫలితాలు ఢిల్లీ కాలుష్య సమస్యకు పూర్తి హామీ ఇవ్వలేక పోవచ్చు. కాలుష్యం అనేది ఒక బహుముఖ సమస్య, దీనికి కేవలం తాత్కాలిక మార్గాలను కాకుండా, ప్రభుత్వం, పౌరులు, పరిశ్రమలు చిత్తశుద్ధితో పనిచేసి, ఉద్గారాలను తగ్గించడం, ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం, పర్యావరణ నిబంధనలను కఠినంగా అమలుచేయడం వంటి శాశ్వతపరిష్కారాలవైపు దృష్టి సారించాలి. క్లౌడ్ సీడింగ్ వంటి పద్ధతులు అత్యవసర పరిస్థితుల్లోఉపశమనం కోసంమాత్రమే ఉపయోగపడాలి. ఆరోగ్యకరమైన భవి ష్యత్తు కోసం, కాలుష్యం లేని పర్యావరణాన్ని నిర్మించుకో వడమే మనందరి ముఖ్య లక్ష్యం కావాలి. ●

# విద్యలో నాణ్యత పెంపు అవసరం

తరిగోపుల నారాయణస్వామి

భారత రాజ్యాంగం ప్రజలకు విద్యా హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించింది. ఆ దిశగా 2009లోపార్లమెంటు విద్యా హక్కు చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం ప్రతి చిన్నారికి 6 నుండి 14 సంవత్సరాల మధ్య ఉచిత, తప్పనిసరి విద్య హక్కుగా లభించాలి. ఈ చట్టం 2010లో దేశమంతటా అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం విద్యా నాణ్యతను కాపాడేందుకు, ప్రాథమిక పాఠశాలల్లో బోధించే ప్రతి ఉపాధ్యాయుడు తగిన అర్హతలు పొందిన వాడై ఉండాలి. అందులో ప్రధానంగా ఉపాధ్యాయ అర్హత పరీక్షను తప్పనిసరి చేశారు. ఈ పరీక్ష ద్వారా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాన్ని అంచనా వేసే విధానాన్ని ప్రారంభించారు. కానీ 2010కు ముందు దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమ నియామక నియమాల ప్రకారం ఉపాధ్యాయులను నియమించాయి. ఆ సమయంలో అర్హత పరీక్ష అనే విధానం లేదు. కాబట్టి వేలాదిమంది ఉపాధ్యాయులు తమ అర్హతలు, సేవాభావంతో ప్రభుత్వ పాఠశాలల్లో దీర్ఘకాలంగా సేవలందిస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో, ప్రస్తుతం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నవారు సైతం టెట్ పాస్ అయి ఉండాలి అని స్పష్టం చేసింది. ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళనకు దారితీసింది. ఎందుకంటే పదుల ఏళ్లుగా బోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఈ కొత్త అర్హతకు ఎలా అనుగుణం కావాలి అన్న ప్రశ్న ముందుకొచ్చింది. 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అప్పుడు టెట్ రాయే అవకాశం లేకపోయింది. ఇప్పుడు దశాబ్దాల తర్వాత రాయమని చెప్పడం న్యాయపరంగా సాధ్యమే అయినా, మానవతా దృష్ట్యా పరిపాలనా పరంగా ఇది కఠినమైన నిర్ణయమే అనిచెప్పాలి. చట్టం తయారు చేసిన సమయంలో పార్లమెంటు సభ్యులు, నిపుణులు, విద్యా విధాన నిర్ణేతలు 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయుల భవిష్యత్తు గురించి ప్రత్యేక నిబంధనలు ఉంచాల్సిన అవసరం ఉంది. కానీ ఆ అంశం ఆచట్టంలో మరిచిపోయారు లేదా తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. చట్టాలు రూపొందించేటప్పుడు ప్రస్తుత పరిస్థితులు మాత్రమే కాక భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేయడం ప్రజాప్రతినిధుల కర్తవ్యం. కానీ ఆలోచనలోపం వల్ల ఇప్పుడు ఈ సమస్య దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. ఒకవేళ ఇలాగే ఇతర రంగాల్లో కూడా అమలు చేస్తే ఎలా ఉంటుంది అనేది ప్రశ్న. ఉదాహరణకు 2005లో నియమితులైన ప్రభుత్వ ఇంజనీర్, డాక్టర్, పోలీసు అధికారులందరికీ ఇప్పటి నిబంధనలకు అనుగుణంగా మళ్లీ పరీక్ష రాయండి అంటే అది సాధ్యమా? అదే పరిస్థితి ఇప్పుడు ఉపాధ్యాయులకూ ఎదురవుతోంది. విద్యారంగం అంటే కేవలం బోధన కాదు, అది వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది. ఈ రంగంలో అనుభవం, సేవాభావం, విద్యార్థి మానసికత పట్ల అవగాహన అన్నీ కీలకం. ఇలాంటి విలువైన అనుభవం ఉన్నఉపాధ్యాయుల మీద ఒకేచట్టం ద్వారా న్యాయపరమైన భారాన్ని మోపడం తగదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ రాయమని చెప్పడం వారిని అనవసరమైన ఒత్తిడికి గురిచేయడం అవుతుంది. దీనివల్ల విద్యా వ్యవస్థలో ఆత్మవిశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉంది. సేవలు చేస్తున్న ఉపాధ్యాయులు కంటే కొత్తగా వచ్చినవారికి ప్రాధాన్యంఇవ్వబడే పరిస్థితి ఏర్పడుతుంది. విద్యా నాణ్యత పెంపు అవసరం అందరికీ అంగీకారమైనది. కానీ దానికి పరిష్కారం టెట్ పరీక్ష మాత్రమే కాదు. నిరంతర ఉపాధ్యాయ శిక్షణ, బోధన పద్ధతుల నవీకరణ, విద్యార్థి ఉపాధ్యాయ సంభాషణల పునరుద్ధరణవంటి అంశాలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సుప్రీంకోర్టు తీర్పు వెనుక ఉద్దేశం విద్యానాణ్యతను పెంచడం అయినప్పటికీ, అది పరిపాలనా వాస్తవాలకు అనుగుణంగా ఉండాలి. చట్టం కేవలం పాఠ్యపుస్తకాల్లోనే ఉండకూడదు, దాని అమలులో మానవ విలువలుప్రతిఫలించాలి. ఇప్పుడు అవసరం ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఈసమస్యపై చర్చించి సానుకూల నిర్ణయానికి రావాలి. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకై ఒక స్పష్ట మినహాయింపు నిబంధన తీసుకురావాలి. ●

# డిజిటల్ చెల్లింపులలో సరికొత్త అధ్యాయం 'థంబ్ పే'

యేచన్ చంద్ర శేఖర్

బొటనవేలితో ఆర్థిక లావాదేవీలేంటి అని ఆశ్చర్యపోకండి. ప్రభుత్వం, ఇతర చట్ట సంస్థల ఆమోదం పొందిన తరువాత హర్యానాలోని గురుగ్రామ్ ప్రధాన కార్యాలయంగా పుల్కిత్ అహూజ స్థాపించిన ప్రాక్సీ సంస్థ ఈ విప్లవాత్మక డిజిటల్ చెల్లింపుల విధానానికి శ్రీకారం చుట్టనుంది. ప్రాక్సీ 'థంబ్ పే'బయోమెట్రిక్స్ ఉపయోగించి సురక్షితమైనఆధార్ అనుసంధానిత యుపిఐ చెల్లింపులను అందిస్తుంది. గ్రామీణ ప్రాంతవాసులు, వృద్ధులు బ్యాంకింగ్ సౌకర్యం తక్కువగా ఉన్న భారతీయులకు ఇది చాలా సౌకర్యవంతంగా ఉండనుంది. ఢిల్లీకి చెందిన స్టార్టప్ అయిన ప్రాక్సీ ద్వారా బయోమెట్రిక్ చెల్లింపు పరికరం 'థంబ్ పే' ఆవిష్కరణతో భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ సరికొత్త ఆవిష్కరణల దశలోకి ప్రవేశిస్తోంది. ఈ పరికరం వినియోగదారులను ఆధార్ అనుసంధానిత యుపిఐ ప్రామాణీకరణ ద్వారా సురక్షితమైన చెల్లింపులు చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ ప్రక్రియ స్మార్ట్ ఫోన్‌లు, కార్డులు లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసే అవసరాన్ని పూర్తిగా తొలగిస్తుంది. ముఖ్యంగా ఈ అధునాతన విధానం స్మార్ట్‌ఫోన్ వ్యాప్తి లేదా డిజిటల్ అక్షరాస్యత పరిమితంగా ఉన్న ప్రాంతాలలో ఆర్థిక లావాదేవీలను సులభతరం చేస్తుంది. భారతదేశం తన వినూత్నమైన, విస్తృతంగా ప్రజాదరణ పొందిన ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వ్యవస్థ ద్వారా డిజిటల్ చెల్లింపులలో తన ఆధిపత్యాన్ని స్థాపించుకుంటోంది. ఇది భారత ప్రభుత్వ చొరవ పటిష్టమైన డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాల పునాదులపై నిర్మించబడింది. భారత డిజిటల్ చెల్లింపుల విధానం ప్రపంచంలోని రియల్‌టైమ్ డిజిటల్ చెల్లింపు లావాదేవీలలో దాదాపు 50 శాతం వాటా కలిగి ఉండడమేకాక ఇతరదేశాలకు ఒక ప్రేరణాత్మక నమూనాగా నిలుస్తోంది. భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు గణనీయమైన వృద్ధిని సాధించడానికి ప్రధానంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ఎంతగానో దోహదపడింది. ఇది ఇప్పుడు ప్రతినెల బిలియన్ల కొద్దీ లావాదేవీల ప్రక్రియను సమర్థవంతంగా చేపడుతోంది. భారతదేశం రియల్ టైమ్ చెల్లింపుల పరిమాణంలో ప్రపంచంలోనే ముందుంది. భారతదేశంలో యుపిఐ వ్యవస్థ మాత్రమే జూన్ 2025లో 18 బిలియన్లకు పైగా లావాదేవీల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం, దాని భారీ ప్రజాదరణకు నిదర్శనం. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వంటి అంతర్జాతీయ సంస్థలు నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థల నుండి డిజిటల్ ఆర్థిక వ్యవస్థలకు మారాలని కోరుకునే ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఒక బ్లూప్రింట్‌గా భారత నమూనాను అధ్యయనం చేయడం ఈ విధానం యొక్క విజయానికి దర్పణం. అయితే, స్మార్ట్‌ఫోన్లు లేని పౌరులు లేదా యాప్‌లు, క్యూఆర్ కోడ్‌ల గురించి అంతగా అవగాహన లేనివారు డిజిటల్ చెల్లింపుల సౌలభ్యాన్ని విరివిగా వినియోగించుకోలేకపోతున్నారు. ప్రాక్సీ థంబ్ పే ఈ అంతరాన్ని నేరుగా పరిష్కరిస్తుంది. ఆధార్ బయోమెట్రిక్ ప్రామాణీకరణ ఫ్రేమ్‌వర్క్‌ను ఉపయోగించడం ద్వారా, ఇది వినియోగదారులు వారి వేలిముద్ర లేదాబొటనవేలు ముద్రతో చెల్లింపులు చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఆవిష్కరణమరింత సమ్మిళిత నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు భారతదేశం ప్రయాణాన్ని వేగవంతం చేస్తుంది. థంబ్ పే పరికరం బయోమెట్రిక్ స్కానర్‌లను ఆధార్ ధృవీకరణతో అనుసంధానించి



వాటిని యుపిఐ ప్లాట్‌ఫామ్‌లకు జోడిస్తుంది. వినియోగదారుడు థంబ్ పే పరికరం బయోమెట్రిక్ రీడర్‌పై బొటనవేలు లేదా వేలును ఉంచగానే, ఆ పరికరం ఆధార్ సురక్షితబయోమెట్రిక్ డేటాబేస్‌తో సరిపోల్చుకుని చూసి, సదరు వినియోగదారుని గుర్తింపును ధృవీకరిస్తుంది. ప్రామాణీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే యుపిఐ లావాదేవీలు నిజ సమయంలో ప్రాసెస్ చేయబడతాయి. వినియోగదారులకు పూర్తి భద్రతను నిర్ధారించే ఈ పద్ధతి స్మార్ట్‌ఫోన్‌లపై ఆధారపడటాన్ని తొలగించడంతో పాటు వ్యాపారులు వినియోగదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. స్మార్ట్ ఫోన్ అవగాహన ఉన్న పట్టణ భారతీయులలో అధికశాతం మంది యుపిఐ వ్యవస్థలో బాగా కలిసిపోయినప్పటికీ, థంబ్ పే నిజమైన ఉపయోగం గ్రామీణ, అంతగా అభివృద్ధి చెందని పట్టణ ప్రాంత మార్కెట్లలో ఉంది. థంబ్ పే దాదాపు సున్నా శాతం సాంకేతిక సవాళ్ళతో చెల్లింపులను అనుమతించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గిస్తుంది. ఎలాంటి సాంకేతిక ఇతర సవాళ్లు లేకుండా థంబ్ పే విధానం విస్తృతంగా వినియోగంలోకి వస్తే, రైతులు రోజువారీ కూలీ కార్మికులు నగదు లేదా స్మార్ట్‌ఫోన్‌లను తమతో తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. వృద్ధులు వయోజనులు ఒక సాధారణ బయోమెట్రిక్ పరికరంపై తమ బొటన వేలు లేదా వేలును ఉంచడం ద్వారా వారి వారి లావాదేవీలను సునాయాసంగా చేసుకోవచ్చు. భారీ యాప్‌లు లేదా నెట్‌వర్క్‌లపై ఆధారపడాల్సిన పనిలేకపోవడంతో, ఇది వ్యాపారులకుకూడా అత్యంత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇటీవలి కాలంలో భద్రత గోప్యతా పరిగణనలు, డేటా గోప్యత బయోమెట్రిక్ దుర్వినియోగం గురించి పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో, థంబ్ పే కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉంటుందని ప్రాక్సీ భరోసా ఇస్తోంది. లావాదేవీలు ఆధార్ సురక్షిత ఫ్రేమ్‌వర్క్‌పై ఆధారపడి ఉండడం, వినియోగదారు బయోమెట్రిక్‌లు పరికరంలో నిల్వ చేయబడవు కనుక ఎన్‌క్రిప్టెడ్ ధృవీకరణ గుర్తింపు పూర్తి రక్షణను నిర్ధారిస్తుంది. ఈ వ్యవస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పి సి ఐ) మార్గదర్శకాలతో కూడా అనుసంధానించబడినందున, ఇది సురక్షితమైన సమగ్ర డిజిటల్ ఫైనాన్స్ కోసం ప్రభుత్వం నియమని బంధనలకు అనుగుణంగా ఉంటుంది. అంతేకాదు, బయోమెట్రిక్ చెల్లింపుల రేసులో థంబ్ పే భారతదేశాన్ని ముందు వరుసలో ఉంచబోతోంది. రాబోయే సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ మార్కెట్ 5 ట్రిలియన్ డాలర్లకు మించి ఉంటుందని అంచనా. చైనా "పామ్ పే" వ్యవస్థలో ఉపయోగించే ఖరీదైన పామ్‌స్కాన్ వ్యవస్థల మాదిరిగా కాకుండా, 'థంబ్ పే" భారతదేశంప్రస్తుత ఆధార్ యుపిఐ మౌలిక సదుపాయాలపై అభివృద్ధి చేయబడడంతో, చైనా పామ్ పే మాదిరిగా డేటాపై రాజీపడకుండా లేదా వినియోగదారుల నుండి అదనపు డేటాను సేకరించకుండానే డిజిటల్ చెల్లింపు సేవలను అందిస్తుంది. చిన్న దుకాణాలు, గ్రామీణ మార్కెట్లు పెద్ద రిటైల్ అవుట్‌లెట్‌లలో ఉపయోగించడానికి అనుకూలంగా సాధారణ బ్యాటరీ శక్తితో పనిచేసే 'థంబ్ పే" పరికరం రెండు వేలరూపాయల లోపే ఉంటుంది. ఇది ఆధార్‌లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాలకు నేరుగా కనెక్ట్ అవుతుంది కాబట్టి, అటువంటి ఖాతా ఉన్న ఎవరైనా ఎటువంటి అదనపు రిజిస్ట్రేషన్ లేకుండా దీనిని ఉపయోగించవచ్చు. ఈ పరికరం ఇప్పటికే పైలట్ ట్రయల్స్‌ను పూర్తి చేసుకొని ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఈ రెండు నియంత్రణ సంస్థల నుండి ఆమోదం పొందినతర్వాత, ప్రాక్సీ బ్యాంకులు ఫిన్‌టెక్ సంస్థలతో దశలవారీగా 'థంబ్ పే' విధానాన్ని అమలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. "డిజిటల్ ఇండియా" లక్ష్యసాధనలో భాగంగా భారత ప్రభుత్వం చాలా కాలంగా ఆధార్‌ఆధారిత చెల్లింపు వ్యవస్థను బ్యాంకులు, ఇతర చెల్లింపు సేవాప్రదాతల ద్వారా ప్రోత్సహిస్తోంది. థంబ్ పే సరిగ్గా ఈసూత్రాలపై అభివృద్ధి చేయబడడంతో, ప్రభుత్వ మద్దతుగల చొరవలను సమర్థవంతంగానిర్వహించి అంతగా సాంకేతిక పరిజ్ఞానం లేని వినియోగదారులకు చక్కనిపరిష్కారాన్ని అందించే అవకాశంఉంటుంది. ●

# అణు జలాంతర్గామి డ్రోన్ పరీక్ష విజయవంతం

## - రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, అక్టోబరు 30:** అణ్వాయుధ సామర్థ్యం కలిగిన పోసిడాన్ మానవరహిత అండర్‌వాటర్ వెహికిల్ (అణుజలాంతర్గామి డ్రోన్)ను విజయవంతంగా పరీక్షి ంచినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. ఆ వెహికల్‌ను జలాంతర్గామి నుంచి బూస్టర్ ఇంజిన్ సాయంతో విజయవంతంగా పరీక్షి ంచినట్లు చెప్పారు. మంగళవారం అణ్వాయుధ టార్పిడో పరీక్ష జరిగినట్లు పుతిన్ పేర్కొన్నారు. పోసిడాన్‌ను అణ్వాయుధ సామర్థ్యం కలిగిన టార్పిడోగా చెబుతున్నారు. అయితే సముద్ర గర్భంలో ఆ టార్పిడో ఆటోమెటిక్‌గా న్యూక్లియర్ ప్రొపల్సన్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేస్తుందని పుతిన్ తెలిపారు. మాస్కోలో మిలిటరీ ఆస్పత్రి సందర్శించిన పుతిన్, అక్కడ మీడియాతో మాట్లాడుతూ... ఇలాంటి ఆయుధం మరొకటి లేదన్నారు. పోసిడాన్‌ను అడ్డగించే విధానం ఏదీ లేదన్నారు. తమ వద్ద ఉన్న ఖండాంతర క్షి పణి సర్మత్ కన్నా బెటర్‌గా పోసిడాన్ తన సామర్థ్యాన్ని చాటినట్లు పుతిన్ వెల్లడించారు. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బురెవిస్నిక్ క్షి పణిని కూడా ఇటీవల రష్యా పరీక్షి ంచిన విషయం

# ఛాత్ పూజకు యునెస్కో గుర్తింపు తెస్తాం




> ఆర్‌జెడి- కాంగ్రెస్ బంధాన్ని '5కె'గా అభివర్ణన
>
> ఆ పార్టీలది ఆటవిక పాలన, అభివృద్ధి ఉండదు
>
> ముజఫర్‌పూర్ ఎన్నికల సభలో ప్రధాని మోడీ

**ముజఫర్‌పూర్, అక్టోబరు 30:** కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు దశాబ్దాలపాటు బీహార్‌ను పాలించారు, కానీ అభివృద్ధి చేయలేదు. కేవలం ద్రోహం, తప్పుడు వాగ్దానాలు మాత్రమే ఇచ్చాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆరోపణలు గుపించారు. ఆ రెండు పార్టీల మధ్య ఉన్న సంబంధం నీళ్లు, నూనె లాంటిదని విమర్శించారు. గురువారంనాడు ముజఫర్‌పూర్ లో నిర్వహించిన ఎన్నికల సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఆర్‌జెడి- కాంగ్రెస్ కూటమిపై విమర్శలు గుప్పించారు. ఓట్ల కోసం ఛాత్ ఉత్సవాన్ని కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు అవమానిస్తున్నాయి. ఛాత్ పూజను డ్రామాగా పేర్కొన్నాయని, ఈ అవమానాన్ని బీహార్ ప్రజలు ఎన్నేళ్లయినా మర్చిపోరని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. బీహారీ ప్రజలు గొప్పగా జరుపుకునే ఛాట్ పూజకు యునెస్కో వారసత్వ సంపద గుర్తింపు తీసుకురానున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. "ఛట్ పూజ తర్వాత ఇది నా మొదటి బిహార్ పర్యటన. ఇది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఈ పండుగు భక్తికి మాత్రమే కాదు. సమానత్వానికి నిలయం. ఛట్ పాటలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఓ పోటీని నిర్వహించనుంది. పోటీ విజేతను ప్రజలే నిర్ణయిస్తారు. వచ్చే ఏడాది ఛట్ పండు గకు ముందు విజేతలను గుర్తిస్తారు. ఛట్ పూజ సంప్రదాయాలను యువత పాటల ద్వారా పెద్ద నుంచి నేర్చుకుంటారు. దానిని దృష్టిలో పెట్టుకుని బహుళ కళాకారులతో కలిసి మేం ఈ ఛట్ పాటల పోటీని నిర్వహిస్తాం. ఇందులో దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రజలు పోటీ పడటానికి అవకాశం లభిస్తుంది" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. "బీహార్ మధురమైన భాషను, సంస్కృతిని ప్రపంచంలోని ప్రతి మూలకు వ్యాప్తి చేయడం, గౌరవాన్ని పెంచడం, అభివృద్ధి చేయడం ఎన్‌డిఏ, బిజెపికి అతి పెద్ద ప్రాధాన్యత. వికసిత్ భారత్ కోసం వికసిత్ బీహార్ చాలా అవసరం" అని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు ఎక్కడ ఉంటే అక్కడ ఆటవిక రాజ్యం వస్తుందని, ఎక్కడైతే ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీల దుష్పరిపాలన ఉంటుందో అక్కడ అభివృద్ధి జాడ కనిపించదని అన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో అక్కడ సామాజిక న్యాయం జరగదని చెప్పారు. పేదల హక్కులు దోచుకుంటారని, కొన్ని కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయని అన్నారు. అలాంటి వ్యక్తులు బీహార్‌కు ఎప్పటికీ మంచి చేయలేరని ఆరోపించారు. "కాంగ్రెస్- ఆర్‌జెడి కూటమి పాలన ఐదు 'కే' పదాల్లో చెప్పొచ్చు. కట్టా (నాటు తుపాకీలు), క్రూరతా(క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్(అవినీతి)" అని ప్రధాని మోడీ ఆరోపణలు గుప్పించారు. "కాంగ్రెస్- ఆర్‌జెడి పార్టీల నేతలు బయటకు కలిసి ఉన్నట్టు కనిపించినా అంతర్గతంగా కొట్లాడుకుంటారు. బీహార్‌లో ఆర్‌జెడి పాలనలో 35వేల నుంచి 40వేల కిడ్నాప్‌లు జరిగాయి. ఆ పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో నేటి యువత ఊహించలేరు. ఏడుస్తూ, బాధపడుతూ ఉన్న తల్లిదండ్రుల బాధలు అప్పట్లో ఆర్‌జెడికి ఏమాత్రం పట్టనట్టు ఉండేవి. నేటికీ కూడా ప్రజల సంతోషం లేదా దుఃఖం గురించి ఎలాంటి ఆందోళన లేదు" అని ప్రధాని మోడీ మండి పడ్డారు. రైల్వేను లూటీ చేసినవాళ్లు.. బీహార్ ప్రాంతాన్ని ఎలా డెవలప్ చేస్తారని అన్నారు. బీహార్‌లో జంగిల్‌రాజ్ నడిచిందని, షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారని ఆరోపించారు.


# అమెరికాలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు

## అధ్యక్షుడు ట్రంప్ ఆదేశం



**వాషింగ్టన్, అక్టోబరు 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. అణ్వాయుద్ధ పరీక్షలు తిరిగి ప్రారంభించాలని తాను డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌ను ఆదేశించినట్లు తెలిపారు. రష్యా, చైనాలు తమ అణ్వాయుధ కార్యక్రమాలను విస్తరిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మేరకు ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. 'ప్రపంచంలోని ఇతర దేశాల కంటే యుఎస్ ఎక్కువ అణ్వాయుధాలు కలిగి ఉంది. నా మొదటి పదవీ కాలంలోనే దీన్ని సాధించాం. దీనికి విపరీతమైన విధ్వంసకర శక్తి ఉన్నందున నేను ఇది చేయడానికి ఇష్టపడలేదు. కానీ.. ఇప్పుడు వేరే మార్గం లేదు. అణ్వాయుధ కార్యక్రమాల్లో రష్యా రెండో స్థానంలో ఉంది. చైనా మూడో స్థానంలో ఉంది. ఐదేళ్లలోపు అవి సమానంగా ఉంటాయి. ఇతర దేశాలు దీని కార్యక్రమాలు విస్తరిస్తున్నందున.. మన అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించాలని నేను యుద్ధ శాఖను ఆదేశించాను. ఈ ప్రక్రియ వెంటనే ప్రారంభమవుతుంది' అని ట్రంప్ రాసుకొచ్చారు. రష్యా తన ఆయుధ ఉత్పత్తిని విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల కీలక ఆయుధ నియంత్రణ ఒప్పందాల నుంచి వైదొలగి.. అధునాతన అణు సామర్థ్యాలను విస్తరిస్తోంది. అణుశక్తి ఆధారిత సబ్‌మెర్సిబుల్ డ్రోన్ 'పోసిడాన్'ను విజయవంతంగా పరీక్షించిన సంగతి తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ స్వయంగా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ క్రమంలో బీజింగ్ కూడా ఈన ఆయుధ సంపత్తిని విస్తరిస్తోంది. మరో ఐదేళ్లలోపు చైనా అణు సామర్థ్యాలు.. అమెరికా, రష్యాకు సమాన స్థాయికి చేరుకోగవని యుఎస్ నిఘా వర్గాలు ఇటీవల హెచ్చరించాయి. మరోవైపు.. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీకి కొన్ని గంటల ముందు ట్రంప్ అణుపరీక్షల గురించి ప్రకటన చేయడం గమనార్హం. ట్రంప్ ఆదేశాల గురించి పెంటగాన్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

# స్నేహితురాలి ఇంట్లో మహిళా డిఎస్పీ చోరీ!



**భోపాల్, అక్టోబరు 30:** మధ్యప్రదేశ్‌లో ఓ మహిళా పోలీసు ఆఫీసర్ దొంగతనానికి పాల్పడింది. ఈ ఘటన బోపాల్‌లోని జహంగిరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. తన స్నేహితురాలి ఇంట్లోనే ఆమె నగదు ఎత్తుకెళ్లింది. ఈ ఘటన మధ్యప్రదేశ్ పోలీసు శాఖలో తీవ్ర కలకలం సృష్టించింది. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో కల్పనా రఘువంపీ డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే స్నేహితురాలి ఇంటికి వెళ్లి అక్కడ నుంచి రెండు లక్షల నగదు, మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లిందామె. ఈ ఘటనలో ఆ మహిళా డీఎస్పీపై కేసు నమోదు చేశారు. డీఎస్పీ కల్పనపై ఆమె స్నేహితురాలు ఫిర్యాదు చేసింది. మొబైల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి స్నానానికి వెళ్లిన సమయంలో దొంగతనం జరిగినట్లు ఆమె చెప్పింది. స్నానం చేసేందుకు బాత్రూంకు వెళ్లిన సమయంలో డీఎస్పీ కల్పన వచ్చిన క్యాష్, సెల్‌ఫోన్ తీసుకెళ్లిందన్నారు. నగదు, ఫోన్ మిస్ కావడంతో సీసీటీవీ పరిశీలిస్తే ఆ సమయంలో డీఎస్పీ కల్పన వచ్చి వెళ్లినట్లు కనిపించింది. చేతుల్లో కరెన్సీ కట్టలు ఉన్న దృశ్యాలు కనిపించాయి. దీంతో షాకైన ఆ మహిళ పోలీసు స్టేషన్‌కు వెళ్లి డీఎస్పీ కల్పనపై ఫిర్యాదు చేసింది. సీసీటీవీ ఫూటేజ్ ఆధారంగా రఘువంశీపై చోరీ కేసు పెట్టారు.

# కుమార్తెమరణించిన బాధలో ఉన్నా లంచాలు ఇవ్వాల్సి వచ్చింది

## ఓ మాజీ సిఎఫ్ఒ ఆవేదన!

**బెంగళూరు, అక్టోబర్ 30:** లంచాలు ఇచ్చి తాను ఎంతగానో విసిగిపోయానని, కుమార్తె మరణించిన బాధలో ఉన్నా ఎవరూ కనికరం చూపలేదని బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి నెట్టింట్లో షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో సిఎఫ్ఒ విధులు నిర్వర్తించినట్లు తన పోస్ట్‌లో పేర్కొన్న ఆయన లింక్డిన్‌లో ఆ పోస్టు షేర్ చేశారు. దాని ప్రకారం బెంగళూరు చెందిన కె.శివకుమార్ 34 ఏళ్ల కుమార్తె అక్షయ మెదడుల్లో రక్తస్రావం కారణంగా సెప్టెంబర్‌లో ప్రాణాలు కోల్పోయారు. తన కుమార్తె బిటెక్, ఐఐఎం అహ్మదాబాద్ నుంచి ఎంబిఎ పూర్తి చేశారని వెల్లడించారు. ఆమె గోల్డ్‌మన్ శాక్స్‌లో కూడా పనిచేశారు. కూతురు మరణించిన తర్వాత లాంఛనాలు పూర్తిచేసి, సంబంధిత పత్రాలు పొందేందుకు అంబులెన్స్ ఆపరేటర్లు, పోలీసు అధికారులు, శ్మశానవాటిక సిబ్బంది, స్థానిక యంత్రాంగానికి చెందిన ఉద్యోగులు ఇలా ప్రతి ఒక్కరికి లంచం ఇవ్వాల్సి వచ్చిందని వెల్లడించారు. నా బిడ్డ మృతదేహాన్ని తరలించడానికి అంబులెన్స్ డ్రైవర్ రూ.3 వేలు వసూలు చేశాడు. ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్ట్ కోసం పోలీస్ స్టేషన్‌కు వెళితే బహిరంగంగానే నగదు డిమాండ్ చేశారు. ఉన్న ఒక్కగానొక్క బిడ్డ చనిపోయి నేనుంటే అలాంటి తండ్రిపట్ల వారు ఎలాంటి కనికరం చూపలేదు. నా దగ్గర డబ్బు ఉంది. ఇచ్చాను. కానీ పేదవాళ్ల పరిస్థితి ఏంటి? ఇలా డబ్బు వసూలు చేసినప్పుడు తమకు ఒక కుటుంబం ఉందన్న ఆలోచన వారికి రాదా? అంతేగాక మరణ ధృవీకరణపత్రం కోసం నేను ఇబ్బంది పడాల్సి వచ్చింది. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని, సిబ్బంది ఎవరూ లేరని అయిదురోజుల పాటు తిప్పి పంపారు. అధికారిక రుసుం కంటే ఎక్కువ మొత్తం చెల్లించిన తరువాత బెంగళూరు మహానగర పాలక సీనియర్ సిబ్బంది దానిని జారీ చేశారు. నారాయణమూర్తి, అజీజ్ ప్రేమ్‌జీ, కిరణ్ మజుందార్ షా వంటి బిలియనీర్లు ఈ నగరాన్ని కాపాడగలరా? అని ఆ తండ్రి ఉద్వేగానికి గురయ్యారు. అయితే ఆ తర్వాత తన పోస్టును ఆయన తొలగించారు. అయినప్పటికీ ఇందుకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ పోస్టు తమ దృష్టికి వచ్చిన వెంటనే బెంగళూరు వైట్‌ఫీల్డ్ పోలీస్ స్టేషన్ ఉన్నతాధికారులు తక్షణం స్పందించారు. ఈ కేసులో లంచం ఆరోపణలు ఎదుర్కొన్న ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా అనిచిత ప్రవర్తనను పోలీస్ శాఖ సహించదని పేర్కొన్నారు.

# వర్క్ పర్మిట్ల ఆటోమేటిక్ రెన్యువల్ రద్దు

## వేలాది మంది భారతీయ ఉద్యోగులపై పిడుగు!



**వాషింగ్టన్, అక్టోబరు 30:** వలసదారులపై కఠిన విధానాలు అమలుచేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. వలసదారుల పని అనుమతులను ఆటోమేటిక్‌గా రెన్యువల్ చేసే విధానానికి ముగింపు పలికింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ఈ మేరకు ప్రకటన చేసింది. దీంతో వేలాది మంది విదేశీయులు ముఖ్యంగా భారతీయులు తమ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది. 'అక్టోబరు 30 లేదా ఆ తర్వాత నుంచి వర్క్ పర్మిట్లను (ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్స్) పునరుద్ధరించుకునేందుకు దరఖాస్తు చేసుకునే వలసదారులకు ఇకపై ఆటోమేటిక్ రెన్యువల్ ఉండదు. అయితే ఈ తేదీ కంటే ముందు పని అనుమతులను పొడిగించుకున్న వారిపై ఎలాంటి ప్రభావం ఉండదు' అని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తమ ప్రకటనలో వెల్లడించింది. ప్రజా భద్రత, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చినట్లు తెలిపింది. గతంలో బైడెన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వలసదారులు తమ వర్క్ పర్మిట్ కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా 540 రోజుల వరకు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు వీలుండేది. ఈ విధానానికి ముగింపు పలుకుతూ తాజాగా ట్రంప్ సర్కారు కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. పని అనుమతుల పొడిగింపు కోసం వలసదారులు ముందుగానే దరఖాస్తు చేస్తు కోవాలని అగ్రరాజ్య అధికారులు స్పష్టం చేశారు. 'ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ల (ఇఎడి) రెన్యువల్ కోసం దరఖాస్తులను వలసదారులు ఎంత ఆలస్యం చేస్తే వారికి అంత నష్టం. తాత్కాలికంగా పని అనుమతులను కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే వర్క్ పర్మిట్ల గడువు ముగియ దానికి 180 రోజుల ముందే రెన్యువల్ కోసం దరఖాస్తులు సమర్పిస్తే మంచిది' అని యుఎస్‌సిఐఎస్ సూచించింది. అమెరికాలో ఉద్యోగం అవకాశం మాత్రమేనని, వలసదారుల హక్కు కాదని యుఎస్‌సిఐఎస్ డైరెక్టర్ జోసెఫ్ అన్నారు. ఏమిటీ ఇఎడి? ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఇఎడి) అనేది ఓ వ్యక్తికి నిర్దిష్ట కాల వ్యవధి వరకు అమెరికాలో పనిచేసేందుకు అధికారం ఉందని నిరూపించే పత్రం. ఇది ఉంటేనే వలస దారులు అమెరికాలో ఉద్యోగం చేసుకు నేందుకు అనుమతులు లభిస్తాయి. అయితే, గ్రీన్‌కార్డుతో శాశ్వత నివాసం పొందిన వారు ఈ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి న అవసరం లేదు.

# బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో నకిలీ శాస్త్రవేత్త అరెస్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30:** ప్రముఖ అణు పరిశోధనా విభాగం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో నకిలీ శాస్త్రవేత్తగా చలామని అవుతున్న అక్తర్ కుతుబుద్దీన్ హుస్సేనీ ఇటీవల అరెస్టయ్యాడు. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడి వద్ద అణు కార్యక్రమాలకు సంబంధించిన కీలకమైన డేటాతో పాటు 14 మ్యాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిలో సున్నితమైన సమాచారం ఏదైనా ఉందా అన్న కోణంలో పరిశీలిస్తున్నామన్నారు. గతవారం ముంబయిలో అరెస్టయిన అక్తర్ నుంచి అనేక నకిలీ పాస్‌పోర్టులు, ఆధార్, పాన్‌కార్డులు గుర్తించారు. వీటితో పాటు బార్క్‌కు సంబంధించిన రెండు నకిలీ ఐడి కార్డులు కనుగొన్నారు. ఇతడు కొన్ని నెలలుగా అనేక అంతర్జాతీయ కాల్స్ చేశాడని, ఆ రికార్డులను పరిశీలిస్తున్నామన్నారు. న్యూక్లియర్ డేటాకు సంబంధించి అక్తర్‌కు పలు విదేశీ నెట్‌వర్క్‌లతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. జంషెడ్‌పుర్ నివాసి అయిన అక్తర్ నకిలీ పాస్‌పోర్టుతో కొంతకాలం దుబాయ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఆ తర్వాత అతడు అక్కడ బహిష్కరణకు గురయ్యాడని వెల్లడించారు. ఈ క్రమంలో నకిలీ పాస్‌పోర్టులు ఉపయోగించి దుబాయ్, ఇరాన్ వంటి ఇతర దేశాల్లోనూ ప్రయాణించినట్లు గుర్తించారు. ఇరానియన్ గూఢచారులతో జరిగిన ఓ ఒప్పందం ద్వారా వచ్చిన డబ్బుతో విదేశాల్లో పెట్టుబడి పెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. గూఢచర్యానికి పాల్పడుతూ నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతున్న ఆరోపణపై అక్తర్ సోదరుడు మహమ్మద్ అదిల్ హుస్సేనీని కూడా ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు.

# ట్రంప్‌ను ఎదుర్కొనే ధైర్యం మోడీకి లేదు

> రెండేళ్లలో బీహార్‌లో ఎన్డీయే చేసిందేమీ లేదు
>
> ఓటు చోరీతోనే కేంద్రంలో అధికారంలోకొచ్చింది
>
> నలంద ఎన్నికల సభలో రాహుల్ ఆరోపణలు



**నలంద, అక్టోబరు 30:** "భారత్- పాకిస్తాన్ మధ్య వివాదం తన వల్లే ఆగిపోయిందని అమెరికా అధ్యక్షుడు చాలాసార్లు పేర్కొన్నారు. కానీ, మన ప్రధానమంత్రి మోడీకి ఆయనను ఎదుర్కొనే ధైర్యం లేదు" అని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నలందలో నిర్వహించిన ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, బీహార్ ఇప్పుడు పేపర్ లీకేజీలు, కనీస ఆరోగ్య మౌలిక సదుపాయాలకు కరువైన ప్రాంతంగా మారిందన్నారు. 20ఏళ్ల ఎన్‌డిఏ పాలనలో బీహార్‌లో చేసిందేమీ లేదని, పెద్దలకు, పారిశ్రామిక వేత్తలకు భూములు, రాయితీలు, ప్రోత్సాహకాలిచ్చారు అంటూ ఆరోపణలు గుప్పించారు. గత లోక్‌సభ ఎన్నికలలో ఎన్‌డిఏ ఓటు చోరీ ద్వారా విజయం సాధించిందని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నాశనం చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని రాహుల్‌గాంధీ దుయ్యబట్టారు. బీహార్‌లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, అది రైతులు, కార్మికులు, దళితులు, బలహీన వర్గాల ప్రభుత్వం అవుతుందని, అన్ని వర్గాల ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, ప్రపంచంలోనే అత్యుత్తమ విశ్వ విద్యాలయం నలందలో వస్తుందని హామీనిచ్చారు.

# సంక్షిప్తంగా..

## లావ్రే మ్యూజియం చోరీకేసులో అయిదుగురి అరెస్ట్



**ప్యారిస్, అక్టోబరు 30:** ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్ట్ మ్యూజియం లావ్రేలో భారీ చోరీ కేసులో తాజాగా ఐదుగురు అనుమానితుల్ని పోలీసులు అరెస్ట్ చేసారు. మ్యూజియంలోని అపోలో గ్యాలరీ నుంచి దాదాపు 102 మిలియన్ డాలర్ల విలువైన ఆభరణాలను దొంగలు అపహరించారు. ఈ విషయాన్ని ఫ్రెంచ్ మీడియా నివేదించింది. ఇప్పటికే ఇద్దరు అనుమానితుల్ని పోలీసులు అరెస్ట్ చేసారు. దోపిడీలో తమ ప్రమేయం ఉందని నిందితులు అంగీకరించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ లారే బెకువా తెలిపారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ప్రసిద్ధ చెందిన లూవ్రా మ్యూజియంలో ఈనెల 19న భారీ చోరీ జరిగింది. మోనాలిసా లాంటి కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియంలో నెపోలియన్ కాలం నాటి ఆభరణాలను అపహరించారు.

## నటుడు ప్రభు, అమెరికా కాన్సులేట్‌లకు బాంబు బెదరింపులు




**చెన్నై, అక్టోబరు 30:** చెన్నైలో మరోసారి బాంబు కలకలం రేగింది. ప్రముఖ నటుడు ప్రభు నివాసంతో పాటు, అమెరికా రాయబార కార్యాలయానికి బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన ఈమెయిల్‌తో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. తమిళనాడు డీజీపీ కార్యాలయానికి వచ్చిన ఓ ఈమెయిల్‌లో ఈ బెదిరింపులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చెన్నైలోని అన్నా ప్లైఓవర్ సమీపంలో ఉన్న అమెరికా కాన్సులేట్‌లో, ఆ తర్వాత నటుడు ప్రభు ఇంట్లో బాంబు పేలుతుందని దుండగులు హెచ్చరించారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే చెన్నై పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్స్‌తో రంగంలోకి దిగారు. అమెరికా కాన్సులేట్ భవనం, నటుడు ప్రభు నివాసం వద్ద భద్రత కట్టుదిట్టం చేసారు.

## అయోధ్య రామమందిరానికి రూ.3 వేల కోట్ల విరాళాలు

**అయోధ్య, అక్టోబరు 30:** అయోధ్య రామమందిరం నిర్మాణం కోసం ప్రజలు రూ.3 వేల కోట్లకుపైగా విరాళాలు ఇచ్చినట్లు రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఆలయ ప్రాజెక్టు మొత్తం ఖర్చు దాదాపు రూ.1,800 కోట్లని.. ఇప్పటి వరకూ రూ.1,500 కోట్ల బిల్లులు చెల్లించినట్లు వెల్లడించారు. 2022లో నిర్మాణం కోసం విరాళాలు ప్రకటించినప్పటి నుంచి ఈ మొత్తం వచ్చినట్లు తెలిపారు. నవంబరు 25న ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకలకు దాతలందరినీ ఆహ్వానిస్తామని ఆయన తెలిపారు. ఆరోజు ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతారని, రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరిస్తారని వివరించారు. దాదాపు 8 వేల మందికిపైగా ఆహ్వానితులు ఇందులో పాల్గొంటారని ఆయన చెప్పారు.

## నవంబరు 1నుంచి అయ్యప్ప దర్శనాల ఆన్‌లైన్ బుకింగ్



**పతనంతిట్ట, అక్టోబరు 30:** శబరిమల అయ్యప్పస్వామి దర్శనాలకు చెందిన ఆన్‌లైన్ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ ఏడాది కూడా భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం రానున్నారు. మండల పూజ సీజన్ నవంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది. డిసెంబర్ 27వ తేదీన ఆ సీజన్ ముగుస్తుంది. ఇందు కోసం ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అయ్యప్ప స్వామి దర్శనం కోసం వర్చువల్ క్యూ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీన ప్రారంభించనున్నట్లు బోర్డు ప్రకటించిది. ప్రతి రోజు 70 వేల మంది భక్తులకు క్యూలైన్ టికెట్లను అమ్మనున్నారు. ఇక స్పాట్ బుకింగ్ కోసం 20 వేల టికెట్లను కేటాయించారు. మండల సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బోర్డు సమీక్షా సమావేశం నిర్వహించింది. పంబ వద్ద భారీ పందిరిని నిర్మించనున్నారు.

## గ్లోబల్ సెక్యూరిటీ హబ్‌గా భారత్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** భారత్ వేగంగా గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ హబ్‌గా అవతరిస్తోందని, ఈ రంగంలో 400కు పైగా స్టార్టప్‌లు, 6.5 లక్షల మంది నైపుణ్యం కలిగిన నిపుణులతో దేశ సైబర్ భద్రతా పరిశ్రమ 20 బిలియన్ డాలర్ల స్థాయికి చేరిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖకు చెందిన సెర్ట్‌ఇన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సంజయ్ బహల్ తెలిపారు. ఐరోపా సమాఖ్య దేశాల నుంచి వచ్చిన బృందంతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని ఆవిష్కర్తలు థ్రెట్ డిటెక్షన్ సైబర్ ఫోరెన్సిక్స్, ఏఐ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థల వంటి అత్యాధునిక పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారని, సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని నిర్మించడంలో ఇది కీలకమని ఆయన వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రెండు వైపులా పదునున్న కత్తి లాంటిదన్నారు.

# దక్షిణ,ఈశాన్య భారత్‌పై దావూద్ గ్యాంగ్ ఫోకస్!



**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** దావూద్ ఇబ్రహీంకు చెందిన డ్రగ్స్ సిండికేట్‌పై నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) ఉక్కుపాదం మోపుతోంది. గత కొన్ని నెలలుగా మహారాష్ట్ర కేంద్రంగా పనిచేస్తున్న ఈ నెట్‌వర్క్‌పై ఎన్‌సీబీ అధికారులు వరుస దాడులు చేస్తున్నారు. డానిష్ చిక్నా, మహమ్మద్ సలీం షేక్ వంటి కీలక సభ్యుల అరెస్టులతో డీగ్యాంగ్ భారీగా దెబ్బతింది. దీంతో నష్టాల నుంచి గట్టెక్కేందుకు, తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఈ సిండికేట్ ఇప్పుడు కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. ఇంటెలిజెన్స్ ఏజెన్సీల కథనం ప్రకారం, ఇప్పటివరకు మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలే కేంద్రంగా పనిచేసిన దావూద్ నెట్‌వర్క్.. ఇప్పుడు దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. మహారాష్ట్రలో నిఘా తీవ్రతరం కావడంతో అక్కడి నుంచి దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరాను నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో కార్యకలాపాల కేంద్రాన్ని మార్చాలని డీసిండికేట్ నిర్ణయించింది. ప్రస్తుతం భారత డ్రగ్స్ మార్కెట్ బాధ్యతలను ఐఎస్ఐ ఏజెంట్, దావూద్ అనుచరుడైన హాజీ సలీం చూసుకుంటున్నాడు. గతంలో దావూద్ కుడిభుజంగా ఉన్న ఛోటా షకీల్ కొంతకాలంగా తెరమరుగు కావడంతో సలీం ప్రాధాన్యత పెరిగింది. అంతర్జాతీయ వ్యవహారాలను దావూద్ సోదరుడు అనీస్ ఇబ్రహీం పర్యవేక్షిస్తుండగా, భారత్‌లో కార్యకలాపాలు మొత్తం సలీం చేతుల మీదుగానే సాగుతున్నాయి. ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ప్రకారం, శ్రీలంక మార్గం ద్వారా తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు భారీగా డ్రగ్స్ చేరవేసి, అక్కడి నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు భూమార్గంలో సరఫరా చేయాలని డీసిండికేట్ ప్లాన్ చేస్తోంది. ఇప్పటివరకు దేశం నుంచి విదేశాలకు డ్రగ్స్ పంపేందుకు దక్షిణాది ప్రాంతాన్ని వాడుకున్న ఈ ముఠా, ఇప్పుడు దేశంలోకి డ్రగ్స్ తెచ్చేందుకు ఇదే మార్గాన్ని ఎంచుకుంది.

## న్యాక్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనీలకు ఉద్యోగావకాశాలు

### 3 నుంచి నైపుణ్య శిక్షణ: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, వారధి ట్రస్ట్ సౌజన్యంతో ఉద్యోగావకాశాలతో కూడిన నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నవంబరు 3 నుంచి నిర్వహించనున్నట్లు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, ఎన్ఎసి వైస్‌చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సివి ల్ సూపర్‌వైజర్, ఎలక్ట్రిషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయనీ, శిక్షణతోపాటు ఉచిత భోజనం, నివాసం, వసతి సదుపాయాలు కల్పించబడతాయన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు సర్టిఫికేట్‌తోపాటు ఉద్యోగావకాశాలు అందించ బడుతాయని మంత్రి తెలిపారు. శిక్షణకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన నంబర్లు: 8008937800 / 9032504507 ఫోన్ చేయాలని మంత్రి పేర్కొన్నారు.

## వచ్చే నెల 8 నుంచి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

### తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) అధ్వర్యంలో నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలను నవంబరు 8 నుంచి నిర్వహించనున్నారు. నవంబరు 16 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు కమిషన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. నవంబరు 2025 సెషన్, నోట్ నం. 04/2025 ప్రకారం కమిషన్ నిర్ణయించిన విధంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలతో సహా హెచ్‌ఎండిఏ పరిధిలో డిపార్ట్‌మెంటల్ టెస్ట్ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలిపింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ నం. 04/2025ను గతంలోనే జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నవంబరు 1 సాయంత్రం 5 గంటల నుండి కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుండి తమ హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. భవిష్యత్తు అవసరాల కోసం హాల్ టికెట్లను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని అభ్యర్థులకు కమిషన్ సూచించింది. హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడంలో ఏదైనా ఇబ్బంది ఎదురైతే, అభ్యర్థులు 040-22445566 ద్వారా హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చని కమిషన్ పేర్కొంది.

## ఎస్ఎస్‌సి పరీక్ష ఫీజు స్వీకరణ ప్రారంభం

### నవంబరు 13 తుది గడువు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో చేరిన విద్యార్థులకి సంబంధించి వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు గురువారం నుంచి ప్రారంభించారు. నవంబరు 13 వరకు అపరాధ రుసుం లేకుండా ఫీజును స్వీకరించనున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ పివి శ్రీహరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ. 50తో నవంబరు 15 నుంచి 29 వరకు, రూ. 200తో డిసెంబరు 2 నుంచి 11 వరకు, అపరాధ రుసుం రూ. 500తో డిసెంబరు 15 నుంచి 19 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు.

విద్యా ర్థుల డేటాను నవంబరు 18 లోపు పాఠశాల ప్రధానోపాధ్యా యులు (హెచ్‌ఎం), జిల్లా విద్యాధికారి(డీఈవో) లకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని సబ్జెక్టులకు రూ. 125 ఫీజుగా నిర్ణయించారు. మూడు సబ్జెక్టుల వరకు రూ. 110, మూడు సబ్జెక్టుల కంటే ఎక్కువ అయితే 125 చెల్లించాలని పేర్కొన్నారు. ఒకేషనల్ విద్యార్థులు పరీక్ష ఫీజుకు అదనంగా రూ. 60 చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## రేపటి నుంచి ఎం ఫార్మసీ, ఫార్మా-డి ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్

### 4 వరకు దరఖాస్తులకు అవకాశం

### 6 నుంచి 8 వరకు వెబ్‌ఆప్షన్లు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఫార్మసీ కాలేజీల్లో ఎం ఫార్మసీ, ఫార్మా డి(పిబి) కోర్సుల్లో అడ్మిషన్ల కోసం పిజి ఈ సెట్-2025 ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను నవంబరు 1 నుంచి ప్రారంభించనున్నారు. నవంబరు 1 నుంచి 4 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు 5న అర్హత కలిగిన అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నవంబరు 6 నుంచి 8 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. వెబ్ ఆప్షన్లకు నవంబరు 8న ఎడిట్ సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి నవంబరు 12న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీటు పొందిన వారు నవంబురు 13 నుంచి 15లోగా ఆయా కాలేజీల్లో చేరాలని కన్వీనర్ పాండురంగారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

# బియ్యం ఎగుమతితో రైతు ఆదాయం పెంపునకు కృషి




### పౌర సరఫరాల కమిషనర్ ముత్యాల స్టీఫెన్ రవీంద్ర

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉత్పత్తి అయ్యే ధాన్యంలో పోషకవిలువలు నాణ్యతా ప్రమాణాలు ప్రపంచానికి తెలియడంతో బియ్యం ఎగుమతి సామర్థ్యం పెరిగిందని ఇంకా తెలంగాణలో సాగు చేస్తున్న వరిధాన్యం రకాలను ప్రపంచానికి పరిచయడం చేయడంతో పాటు రైతు ఆదాయం పెంచడానికి పూనుకొన్నామని తెలంగాణ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముత్యాల స్టీఫెన్ రవీంద్ర చెప్పారు. గురువారం న్యూఢిల్లీ లోని భారత్ మండపం హాల్ నెం.14లో నిర్వహించిన భారత్ ఇంటర్నేషనల్ రైస్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఆయన వివరించారు తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంతో కలిసి ఒక స్టాల్‌ను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. తెలంగాణ బియ్యం ఎగుమతి సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఉద్దేశంతో ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నామని అన్నారు. ఈ సమావేశానికి వచ్చిన వివిధ దేశాల ప్రతినిధుల దృష్టిని తెలంగాణ స్టాల్ ఆకర్షించింది. కువైట్, ఆఫ్రికా దేశాల ప్రతినిధి ఎన్‌సీఈఎల్ ఎండీ ఉనుపోమ్ కౌసిక్, ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రేమ్ గార్గ్, దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖ బియ్యం ఎగుమతిదారులు తెలంగాణ స్టాల్‌ను సందర్శించారనీ స్టీఫెన్ చెప్పారు. ఎంటీయూ 1010, ఆర్ఎన్ఆర్ 15048, బీపీటీ 5204, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 118 జైశ్రీరామ్, హెచ్ ఎంటీ సోనా, చిట్టిముత్యాలు వంటి ప్రీమియం రకాల బియ్యాన్ని తెలంగాణ స్టాల్‌లో ప్రదర్శించామని రవీంద్ర తెలిపారు. తెలంగాణలో పండించే బియ్యాన్ని ఇప్పటికే పిలిప్పిన్స్‌కు ఎగుమతి చేస్తున్నామని అలాగే మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేసేలా ప్రయత్నాలు చేస్తున్నామనీ చెప్పారు. బియ్యం ఎగుమతి పెరిగితే తెలంగాణ రైతులకు చాలా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ కమిషనర్, సెక్రెటరీ కోఆర్డినేషన్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అదనపు డైరెక్టర్ రోహిత్‌సింగ్, ఇతర పౌర సరఫరాల శాఖ ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

# అజారుద్దీన్ మంత్రి కాకుండా అడ్డుకొంటున్న బిజెపి, బిఆర్ఎస్

### బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు ప్రజలు అడ్డుకోవాలి

### ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం జరగకుండా బిజెపి,బిఆర్ఎస్ రెండు పార్టీలు అడ్డుకొనే ప్రయత్నాలు చేస్తున్నాయని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆరోపించారు. గురువారం సిఎల్‌పిలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు మొదలుపెట్టారని వాటిని అడ్డుకోవాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. గతంలో రాజస్థాన్ లో ఉప ఎన్నిక అభ్యర్థిని పోలింగ్ కు 20 రోజుల ముందు బిజెపి మంత్రివర్గంలోకి తీసుకుందని ఆయన చరిత్రను గుర్తుచేశారు. మైనార్టీ కి మంత్రి వర్గంలోకి తీసుకోవడం బిజెపికి ఇష్టం లేదని విమర్శించారు. బిఆర్ఎస్ దీన్ని ప్రశ్నించకుండా బిజెపి సహకరిస్తోందని ఆరోపించారు.

బిఆర్ఎస్, బిజెపి లోపాయికారీ ఒప్పందాన్ని గతంలోనే కవిత బయటపెట్టిందని అద్దంకిదయాకర్ అన్నారు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి 8 సీట్లు రావడానికి బిఆర్ఎస్ సహకరించిందనీ ఆయన ఆరోపించారు. రాజకీయ రహస్య ఒప్పందంలో భాగంగానే అజారుద్దీన్ ప్రమాణస్వీకారాన్ని ఈ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయనీ ఆవేదన చెందారు. బిజెపి ద్వంద్వ నీతి అవలభిస్తోందనీ, బిసి బిడ్డకు జూబ్లీహిల్స్ లో టికెట్ ఇస్తే రౌడీ షీటర్ ని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మైనార్టీలు అంటే బిజెపికి, బిఆర్ఎస్ పార్టీలకు నచ్చవనీ జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాసే ప్రయత్నం బిజెపి చేస్తోందని అన్నారు.

# బిసి జాతి పోరాటంలో తలవంచను

### ఎంపి, బిసి జెఎసి చైర్మన్ ఆర్.కృష్ణయ్య

### 80 బిసి కుల సంఘాలు, 35 బిసి సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, విద్యార్థి, ఉపాధ్యాయ, విశ్వవిద్యాలయాలు, యువజన సంఘాల సమావేశం- బిసి జాక్ కన్వీనర్ల నియామకం




సభలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య, రాంమూర్తిగౌడ్, గుజ్జసత్యం, రామకోటి, నీల వెంకటేష్, అనంతయ్య, రామలింగం, అనురాధ, లక్ష్మి, పద్మ, సౌజన్య తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 30, ప్రభాతవార్త :** బిసిల న్యాయమైన డిమాండ్లు, అభ్యున్నతి, చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం ఎన్ని సమస్యలొచ్చినా పార్టీలను, ప్రభుత్వాలను, అంతర్గతకుట్రలు, వ్యతిరేకులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని, బిసి జాతికోసం పోరాటంలో ఎప్పుడూ ఎక్కడా తలవంచను, తలదించనని ఎన్ని త్యాగాలకైనా సిద్ధమేనని రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు బిసి జెఏసి చైర్మన్ ఆర్.కృష్ణయ్య ఉద్వేగభరితంగా శపథం చేస్తూ, చట్టసభలో బిసిలకు రిజర్వేషన్లు సాధించిన బిసిలు రాజ్యాధి కారం సాధించిన తర్వాతనే నాజీవి పోతుందని స్పష్టం చేశారు. పార్లమెంటులో బిసి బిల్లు పెట్టేవరకు ఎవ్వరినీ వదిలి పెట్టనని సభాముఖంగా వాగ్దానం చేశారు. ఇందుకు అన్ని కులసంఘాలు, బిసి సంఘాలు, ఉద్యోగ, విద్యార్థి, ఉపాధ్యాయ, అన్నిరంగాల సంఘాలు కలసికట్టుగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈమేరకు లకిడీకాపూల్‌లోని ఒక హోటల్‌లోని సమావేశ వేదిక గురువారం మధ్యాహ్నం రాంమూర్తిగౌడ్, గుజ్జ సత్యం, అల్లంపల్లి రామకోటి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిసి జాక్ ఆధ్వర్యంలో 80 బిసి కులసంఘాలు, 35 బిసి సంఘాలు, ఇతరత్రా అన్నిరంగాల బిసి సంఘాల సమావేశంలో ఆర్. కృష్ణ య్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్యమ భవిష్యత్ కార్యక్రమాలకు నిర్ణయం తీసుకుంటూ ప్రసంగిం చారు. ఇటీవల బిసి జెఏసి పిలుపుమేరకు దిగ్విజయంగా జరిగిన రాష్ట్రవ్యాప్త బంద్‌తో రాజ్యాంగ వ్యవస్థలకే దిమ్మదిరిగిపోయి బిసిల సత్తా ఏమిటో అర్థమైందన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభు త్వానికి రాజ్యాంగం ఇచ్చింది కనుకనే ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. ఈ జిఒ రాజ్యాంగ, న్యాయపరంగా బలంగా ఉందని, కేసు హైకోర్టు, సుప్రీం కోర్టులో గెలుస్తుందని స్పష్టం చేశారు. పోటీతత్వం ప్రతీ బిసిల్లో రావాలని అన్నిస్థాయిల్లో బిసి జాక్ కన్వీనర్లను నియమిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 25 మందిని ఆయా సంఘాల తరఫున జాక్ రాష్ట్ర కన్వీనర్లుగా ఎంపిక చేసినట్లు ఆర్.కృష్ణయ్య వారిపేర్లను వెల్లడించారు. వచ్చే సమా వేశంలో మిగతా కులసంఘాల కన్వీనర్లను నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు నీల వెంకటేష్, బి.కృష్ణ, అనంతయ్య, రాజేందర్, రాందేవ్, మనికంఠ, రాజునేత, సతీష్, రామలింగం, అనురాధగౌడ్, పద్మ, లక్ష్మి, సౌజన్య, శివయాదవ్ తదితర నాయ కులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీస్ ఇచ్చిన 'భోజనం' ఏజెన్సీలతో మాట్లాడండి

### డిఇఒలకు పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశం


**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో అమలుచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు నేడు (అక్టోబరు31)న జిల్లా సమ్మెను, అలాగే నవంబరు 12న స్టేట్ స్ట్రయిక్ చేస్తా మని నోటీసు ఇవ్వడంతో పాఠశాల విద్య డైరెక్టర్ స్పందించారు. నోటీసులు ఇచ్చిన ఏజెన్సీలతో వెంటనే సంప్రదింపులు జరిపి సమ్మె జరగకుండా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారుల (డీఈవో)ను ఆదేశిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

నేటితోపాటు, నవంబరు 12న కూడా మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్న ఏజెన్సీలు సమ్మెలోకి వెళ్లకుండా నివారించేలా వారితో చర్చలు జరపాలని పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ డీఈవోలకు సూచించారు. సమ్మె నోటీసు ఇచ్చిన ఏజెన్సీలు స్ట్రయిక్ కొనసాగిస్తే ఇతర మార్గాల ద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# డిఎంఇ, నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేయాలి

### ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**హైదరాబాద్ అక్టోబరు 30, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి,చర్యలు తీసుకోవాలని, డీఎంఈ, నర్సింగ్ రిజిస్ట్రార్, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కోఠి లోని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం నిరసన ధర్నా నిర్వహించి, అనంతరం డైరెక్టర్ నరేంద్ర కుమార్ పేషీలో ఏఐవైఎఫ్ రాష్ట్ర బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ. కల్లూరు ధర్మేంద్ర. మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై విచారణ జరపాలి. గత 5 సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో ప్రకారం సంబంధిత చిరునామాల్లో నర్సింగ్ స్కూల్స్ మరియు కళాశాలలు నిర్వహించకుండా ఇతర ప్రాంతాల్లో, జిల్లాల్లో నిర్వహిస్తున్నారని, అలాగే ఒకే భవనంలో 2 నుండి 6 ఇన్‌స్టిట్యూషన్స్ నిర్వహించడం, భవనాలు, ఫ్యాకల్టీ, మౌలిక వసతులు, విద్యార్థులు క్లినికల్ సైడ్ ప్రాక్టీస్ చేస్తున్నారా లేదా అనే విషయాల పట్ల బాధ్యతా రహితంగా వ్యవహరిస్తు న్నారని వారు ధ్వజమెత్తారు. విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించి విద్యార్థుల భవిష్యత్తును, ప్రభుత్వ వ్యవస్థని భ్రష్టు పట్టించిన ఈ అధికారుల పైన, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో నర్సింగ్ ఎడ్యు కేషన్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దాసు కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్‌ల పైన ఏసీబీ ద్వారా విచారణ చేయించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రం లోని నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి,చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



కోఠిలోని వైద్య విద్య సంచాలకుల కార్యాలయం ముందు నిరసన



## హరీశ్‌రావు ఇంటికి వెళ్లి పరామర్శించిన కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 30:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీమంత్రి హరీశ్‌రావును పరామర్శించారు. హరీశ్‌రావు తండ్రి సత్య నారాయణరావు మూడు రోజుల క్రితం మరణించిన సంగతి తెలిసిందే. గురు వారం హరీశ్ ఇంటికి వెళ్లిన కవిత, ఆయన కుటుంబసభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సత్యనారాయణరావు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి, కాసేపు కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. కాగా, ఈ పరామర్శకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. సత్యనారాయణరావు అంత్య క్రియలకు కవిత హాజరుకాలేదు. దీంతో హరీశ్‌తో ఆమెకు ఉన్న విభేదాల కారణంగానే రాలేదంటూ రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో, మూడురోజుల తర్వాత కవిత స్వయంగా హరీశ్ ఇంటికి వెళ్లి పరా మర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో కవిత.. హరీశ్‌పై తీవ్రమైన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై హరీశ్ నేరుగా స్పందించకపోయినా, తన ప్రస్థానం తెరిచిన పుస్తకం అంటూ పరోక్షంగా సమాధానమిచ్చారు. ఆ వివాదం తర్వాత హరీశ్ ఇంటికి కవిత వెళ్లడం ఇదే మొదటిసారి.



కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలుకుతున్న మాల మహానాడు నాయకులు

## ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మాల మహానాడు మద్దతు : జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ పార్టీతో విభేదించి, పోరాటం చేస్తున్నప్పటికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం దిశగా బిసి అభ్యర్థి నవీన్ యాదవ్‌ని ఎన్నికల్లో నిలబెట్టినందుకు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని మాల మహానాడు జాతీయ కమిటీ ప్రకటించింది. జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో ఉండగా ప్రధాన రాజకీయ పార్టీలలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాజిన న్యాయం దిశగా బలహీన వర్గాల అభ్యర్థిని నిలిపినందున నవీన్‌యాదవ్ విజయం కోసం కార్యకర్తలు కృషి చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మాలలకు సరైన ప్రాతినిధ్యం కల్పించడం తోపాటు సామాజిక న్యాయం దిశగా రాజ్యాంగాన్ని కాపాడటానికి ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు.

ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాల అభ్యర్థులకు అవకాశం కల్పించాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికే మాల మహానాడు కార్యకర్తలు నవీన్‌యాదవ్ విజయం కోసం విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారని, ప్రజల నుంచి మంది స్పందన వస్తున్నదన్నారు. ఎన్నికల్లో మతోన్మాదులు బలపడకుండా చూడాల్సిన బాధ్యత లౌకిక వాదులపై ఉందని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రధాన రాజకీయ పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాల అభ్యర్థిని నిలబెట్టి బిసిలకు అన్యాయం చేశాయని ఆరోపించారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు మందా రంజిత్ కుమార్, బైండ్ల శ్రీనివాసులు, ఎం.సరళ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ చిత్తు కావడం సత్యం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్ అక్టోబరు 30,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కుర్చీలో రేవంత్ రెడ్డి కూర్చోవడం జీర్ణించుకోలేక కెటిఆర్ తెగ గింజుకుంటున్నాడని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ విమర్శించారు. గురువారం సిఎల్‌పి కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వం పడిపోతుందని కెటిఆర్ గోతి నక్కలా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెటిఆర్ మాటలతో ఆయనలోని కుట్ర, కుతంత్రం అంతా బయ టపడిందని ఆరోపించారు. పదవి కోసం ఎంత నీచానికైనా దిగజారు తామని ఆయన బహిరంగంగానే చెప్పుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ప్రభుత్వం కూలిపోతుందని నీచపు మాటలు మాట్లాడావు, నీ అయ్య, నీ కుట్రలు తెలిసే 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా ప్రభుత్వానికి మద్దతు తెలిపారని ఆయన చెప్పారు. జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఉండదని జోస్యం చెప్పారు.




సమావేశంలో అభివాదం చేస్తున్న వెన్నెల గద్దర్, రామిరెడ్డి, ప్రఫుల్‌కుమార్ తదితరులు

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలి

### తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల

**హైదరాబాద్, అక్టోబరు 30,ప్రభాతవార్త:** పదేళ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంలో తెలంగాణ ఉద్యమ కారుల పాత్ర చాలా గొప్పదని, అదే సంకల్పంతో మరో మారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దత్తు ఇస్తున్న ప్రతీ తెలంగాణ ఉద్యమ కారునికి ఉద్యమాభివందనాలు తెలుపుతున్నట్లు తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్, గద్దర్ కుమార్తె వెన్నెల తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఉద్యమకారులు ఎటువైపు అన్న అంశంపై చర్చా వేదిక లో జేఏసీ అధ్యక్షుడు రామిరెడ్డి, ప్రఫుల్ కుమార్ లతో కలిసి ఆమె మాట్లాడారు. కళాకారులకు, ఉద్యమకారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, వారి డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క త్వరలోనే తీరుస్తారని చెప్పిన మాటను గుర్తు చేశారు. న్యాయం జరగాలని, ఒక బీసీ బిడ్డకు టికెట్ ఇస్తే గెలిపించుకునే బాధ్యతను ఉద్యమకారుల జేఏసీ తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

## ఓపెన్ స్కూల్ టెన్త్‌లో 48 శాతం.. ఇంటర్‌లో 58 శాతం ఉత్తీర్ణత

### నేటి నుంచి వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్‌కి మెమోలు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) అధ్వర్యంలో నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. టెన్త్‌లో 48.86 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇంటర్‌లో 58.21 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ(టాస్) డైరక్టర్ పివి శ్రీహరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన మార్కుల మెమోలు నేటి(శుక్రవారం) నుంచి అందుబాటులో ఉంటాయని తెలిపారు. అధికారిక వెబ్‌సైట్‌లో తమ ఫలితాలను చూసుకోవచ్చని, డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఎస్ఎస్‌సీ పరీక్షకు 9,717 మంది హాజరు కాగా వారిలో 4,748 మంది (48.86 శాతం) ఉత్తీర్ణుల య్యారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 2,900 మంది బాలురు ఉండగా.. 1,848 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షకు 11,520 మంది హాజరు కాగా 6,706 మంది (58.21 శాతం) ఉత్తీర్ణుల య్యారు. అందులో బాలురు 4,419 మంది, బాలికలు 2,287 మంది ఉన్నా రు. పరీక్షకు సంబంధించి మార్కుల జాబితా మరో 25 రోజుల్లో ఆయా విద్యా సంస్థలకు అందజేస్తామని, అక్టోబర్ 31 సాయంత్రం నుంచి వెబ్ ద్వారా మార్కుల మెమోరాండం డౌన్‌లోడ్‌కు అందుబాటులో ఉంటుందన్నారు. మార్కుల మెమోలో ఏమైనా తప్పిదాలు ఉంటే నవంబర్ 14లోపు సంబంధిత డీఈవో, ప్రిన్సిపల్ ద్వారా టాస్ రాష్ట్ర కార్యాలయానికి తెలియజేయాలన్నారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు నవంబర్ 4 నుంచి 12 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. ఇంటర్ రీకౌంటింగ్‌కు రూ.400, ఎస్ఎస్‌సీకి రూ.350 ప్రతి సబ్జెక్టుకి రుసుము చెల్లించాల్సి ఉంటుందని, రీవెరిఫికేషన్‌కి రూ. 1200 చెల్లించాలని ఆ ప్రకటనలో వెల్లడించారు.

# కల్తీ నెయ్యి కేసులో భారీ కుట్ర!

**2022లోనే కిలోకు రూ. 25 కమీషన్ డిమాండ్**
**ప్రీమియర్ అగ్రిఫుడ్స్ ఒప్పందంతో పెద్ద మొత్తంలో ముడుపులు**
**సుబ్బారెడ్డి పిఎ సంచలన సమాచారం**




**తిరుమల, అక్టోబరు 30, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి సంబంధించి అవసరమైన నెయ్యిసరఫరాలో 2019వ సంవత్సరం నుండి 2024వరకు భారీగా కుట్రలు జరిగాయనేది సిబిఐ సిట్ అధికారులు నిగ్గుతేల్చారు. అప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీ కంపెనీ నెయ్యిసరఫరా చేసేందుకు 2022లో కూడా సిద్ధమైంది. అయితే టిటిడికి నెయ్యి సరఫరాచేసే ఆ డైరీ నుండి కిలోకు 25రూపాయలు కమీషన్ ఇవ్వాలని అప్పటి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పిఎ)కడూరు చిన్న అప్పన్న డిమాండ్ చేశాడు. అయితే ఆ సంస్థ యాజమాన్యం నిరాకరించడంతో టిటిడి మార్కెటింగ్ కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణను అప్పన్న పిలిపించుకుని నెయ్యి సరఫరా చేస్తున్న బోలేబాబాడెయిరీ యాజమాన్యంతో సంప్రదించాడు. కానీ అనుకున్న విధంగా కమీషన్‌లకు మొగ్గుచూపలేదు. దీంతో ఆ డైరీపై అనర్హత వేటువేసేలా జిఎంపై అప్పన్న ఒత్తిడి చేశాడు. అప్పన్న ఒత్తిడితో బోలేబాబా కాంట్రాక్ట్ రద్దయ్యి నెల్లూరు జిల్లాలోని ప్రీమియర్ అగ్రిఫుడ్స్ యాజమాన్యం తెరపైకి వచ్చారు. దీంతో కిలో నెయ్యి సరఫరాకు 138 రూపాయలు ఎక్కువగా టెండర్ దక్కించుకుని అప్పన్నకు 50లక్షలు రూపాయలు ముడుపులుగా ఇచ్చిందని సిట్ అధికారులు ఆధారాలతో తేల్చారు. 50లక్షలు ఆయన నుండి ఎవరికి చేరిందనేది ఇప్పుడు టిటిడి వర్గాల నుండి రావాల్సిన సమాధానం. బుధవారం రాత్రి అప్పన్నను రిమాండ్‌కు పంపేముందు ఈ కీలక వాంగ్మూలం రాబట్టారని ఓ పోలీస్ అధికారి సమాచారం.

ఇప్పుడు కీలకంగా కల్తీనెయ్యి సరఫరాలో భారీగా కుట్రలు జరిగాయని సిట్ కోర్టుకు సమర్పించిన ఆధారాల్లో పేర్కొంది. వ్యూహాత్మకంగా ఒక పథకం ప్రకారమే నెయ్యిసరఫరాలో కల్తీకూడా జరిగిందనేది సిట్ ఆధారాలు రాబట్టింది. ఇప్పుడు అప్పన్న నుండి రాబట్టిన సమాచారంతో త్వరలోనే టిటిడిలో కొందరు అధికారులు అరెస్టుకానున్నారనేది గుప్పుమంటోంది.

గత ఐదేళ్లలో టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో పాత్రధారులను అరెస్ట్ చేసిన సిబిఐసిట్ తాజాగా సూత్రధారులైన రాజకీయనేతల అరెస్ట్‌కు రంగం సిద్ధంచేసుకొంటోంది. ఈ కేసులో టిటిడి మాజీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డిని త్వరలోనే విచారణ చేసే అవకాశం ఉంది. ఆయన పిఎను అరెస్ట్‌చేసిన సిట్ అధికారులు నెల్లూరు ఎసిబి కోర్టులో ఎ 24గా ప్రవేశపెట్టారు. గురువారం ఎసిబి న్యాయమూర్తి అతనికి రిమాండ్ విధించారు. ఆ తరువాత ఇప్పుడు ఏం జరగనుందనేది ఉత్కంఠే. గత పదినెలలుగా తీవ్రస్థాయిలో దర్యాప్తు చేపట్టిన సిట్ అధికారులు టిటిడికి నెయ్యిసరఫరాకు టెండర్లలో పాల్గొన్న విధానం, ఆపై స్వచ్ఛమైన ఆవునెయ్యిసరఫరా చేయాల్సి ఉండగా పలురకాల నూనెలు కల్తీచేసి పంపడం వంటివి వెలుగుచూశాయి. టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరా చేసిందని టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేయడం విదితమే. 10లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఎఆర్ డైరీకి గత ఏడాది మే 15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20, 25తేదీలతోబాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనేది గతంలోనే సిట్‌కు అందిన సమాచారం. ఈ పాపంలో ఇదివరకు ఎఆర్ డైరీ ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్ కాంత్ చావ్డాలతోబాటు 15మందివరకు ఉద్యోగులను అరెస్టుచేసిన విషయం విదితమే. ఈ కేసుపై పూర్తిస్థాయిలో నివేదకలు సిబిఐ చీఫ్ సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో తిరిగి దర్యాప్తు ప్రారంభించింది. కల్తీనెయ్యికి సహకరించిన సూత్రధారులను తేల్చాలని ఆదేశించడంతో మళ్లీ రెండురోజులుగా సిబిఐ అధికారులు తిరుపతికి చేరుకుని విచారణ వేగంచేశారు. సిట్ అదుపులో మరో ఐదుమంది టిటిడి ఉద్యోగులు ఉండటం, వారిని విచారణ చేస్తున్నారు.

**ఇక 'మాజీ'ల విచారణ, అరెస్ట్ !**

టిటిడి లడ్డూలకు కల్తీనెయ్యి పెద్దమొత్తంలో సరఫరాచేసిన పాపంలో సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో పూర్తి స్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేశారు. ఇప్పుడు ఆ సమాచారం మేరకు ఢిల్లీ, విశాఖ పట్నం, విజయవాడ సిబిఐ అధికారులు డిఎస్పీ స్థాయి అధికారులు, తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీ వెంకట్రావుతో కలసి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో రెండవసారి విచారణ చేస్తున్నారు. నెయ్యి కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై ఉన్న నివేదికలతో పోల్చుకుంటున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, MB ఇంట్రా డివిజన్, కామారెడ్డి

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన. NIT No.01/EE/MB/KMRD/టెండర్ నోటీస్/2025-26, తేది: 23.10.2025.

మొత్తం పనుల సంఖ్య (1నం.లు) పనుల పేరు: కామారెడ్డి జిల్లా, యల్లారెడ్డి నియోజకవర్గం యొక్క గాంధారి మండలంలో TGEMRS పాఠశాలకు మెయిన్ పంపింగ్ ఏర్పాటు. మొత్తం ECV : 7.00 లక్షలతో. దిగువ సంతకందారు టెండర్‌లు కోరుతున్నారు. టెండర్‌దారులు టెండర్ షెడ్యూల్‌ను 27.10.2025 ఉ.10.30 ఆపై డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. మరియు ఆన్‌లైన్‌లో NIT ప్రచురింపబడిన తేదీ నుండి (7) పని రోజులు చివరి తేదీ. అన్ని తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, MB ఇంట్రా డివిజన్, కామారెడ్డి.

DIPR.NO. 9969-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 30.10.2025



UMMEED
ఉమ్మీద్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U64990HR2016PTC057984
నమోదిత కార్యాలయం వద్ద: యూనిట్ 2009-14, 20వ అంతస్తు, మూగ్గం గ్లోబల్ పార్క్, గోల్ఫ్ కోర్స్ ఎక్స్‌టెన్షన్ రోడ్, సెక్టార్ -58, గురుగ్రామ్ (హర్యానా) - 122011

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8 మరియు 9 క్రింద ఋణగ్రహీతకు, ప్రైవేట్ ఒడంబడికచే స్థిరాస్తి యొక్క విక్రయం యొక్క ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), సహఋణగ్రహీత(లు), మరియు హామీదారు(లు), ఎవరి వివరాలు క్రింద పేర్కొనబడినవో వారికి ప్రకటించునది ఏమనగా క్రింద వివరించబడిన స్థిరాస్తి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడి/ఛార్జ్డు అయినదో అది M/s ఉమ్మీద్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే తీసుకోనబడి 19.09.2025న భౌతికంగా స్వాధీనం చేసుకొనబడింది. దాని విక్రయానికి 25.09.2025 తేదీ బహిరంగ వేలం ప్రకటన, మరియు వేలం 29.10.2025న షెడ్యూల్/నిర్ధారించబడింది. దానికి సంబంధించి మీకు తెలియజేయునది ఏమనగా, సదరు వేలం "సదరూ హాజరు కానందున" కారణంగా ఆర్థిక సంస్థకే విఫలమైంది/నిష్ఫలత సాధ్యం కాలేదు. విక్రయ ప్రకటన యొక్క సదరు ప్రచురణను అనుసరించి, ఇప్పుడు ఉద్దేశించిన/ప్రతిపాదిత ఒక కొనుగోలుదారు ఆర్థిక సంస్థను సమీపించి మరియు క్రింది షెడ్యూల్ ఆస్తి ప్రకారం సెక్యూర్డ్ ఆస్తి కొనుగోలు ఆఫర్ చేసారు. అందువలన ఆ ఆర్థిక సంస్థ ఇందుమూలముగా తెలియపరుస్తూ సూచించునది ఏమనగా రెండవ విక్రయం అయినందున 07 రోజుల నోటీస్ మరియు చిరునామాదారులైన మీకు పిలుపు ఏమనగా 07 రోజుల కాలంలోపుగా 23.09.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు ప్లస్ 22.09.2025 నాటికి బుణాలు/బకాయి మొత్తం అనగా రూ.2,409,884/- సొమ్మును చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. మీరు పై ఇవ్వబడిన బుణ/బకాయి మొత్తం చెల్లించటంలో విఫలమైతే, సెక్యూర్డ్ ఆస్తిని ప్రైవేట్ ఒప్పందం ద్వారా (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(5)(డి) నిబంధన ఏర్పాటు క్రింద నిర్దేశించబడిన విధంగా) ఏదీ ఎక్కడ ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఉన్నది అలా ప్రాతిపదికన మరియు ప్రస్తుతం ఉన్న బాధ్యత, ఏవైనా ఉంటే వాటితో సహా పేర్కొనబడిన/ప్రతిపాదించబడిన కొనుగోలుదారునికి విక్రయించబడుతుంది.

దయచేసి గమనిక:- సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 ప్రకారం చిరునామాదారులైన మీ నుండి [illegible] ఒకవేళ పోస్ట్ పోల్ ఏదైనా వుంటే [illegible] వేయబడుతుంది.

ఋణగ్రహీతలు మరియు తనఖా ఆస్తి యొక్క వివరణ

1. యార్వల్ రాజయ్య తండ్రి యార్వల్ రాములు (ఋణగ్రహీత) 2. యార్వల్ లక్ష్మి భర్త: యార్వల్ రాజయ్య (సహ ఋణగ్రహీత) పై ఇద్దరూ ఇం.నం. 5-117/3, కామారెడ్డి దేవనపల్లి, నిజామాబాద్, తెలంగాణ-503111 వద్ద నివాసం. వద్దకూడా: ఇం.నం. 4-104/1ఎ కామారెడ్డి దేవనపల్లి, నిజామాబాద్, తెలంగాణ - 503111. సెక్యూర్డ్/తనఖా పెట్టబడిన స్థిర నివాసిత ఆస్తికి సంబంధించి: కామారెడ్డి జిల్లా, కామారెడ్డి మండలం, యొక్క దేవనపల్లి గ్రామంలో వున్న 760చ.అ. కవర్ ప్లింత్ ఏరియా, ఆర్‌సిసి రూఫ్ దానిలో 99.6 చ.మీ.కు సమానం (120చ.గజాలు). దాని మొత్తం ఏరియా 1080చ.అ. మరియు తూర్పు నుండి పడమర 45.0అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం 24.0అ. కొలతల బిటి(డి)లో, GPLP No.3/90 ప్రకారం, సర్వే నం. 213/2A PALKY. లో వడివున్న బహిరంగ ప్లాట్ నం.37పై నిర్మించబడిన నం. 5-117/3 ఇల్లు కలిగివున్న స్థిర నివాసిత ఆస్తి. సెక్యూర్డ్/తనఖా పెట్టబడిన దానికి సంబంధించి. సరిహద్దులు ఈ విధంగా : ఉత్తరం : బహిరంగ ప్లాట్ నం.36. దక్షిణం : బహిరంగ ప్లాట్ నం. 38 & 39. తూర్పు : వెంకటేశం యొక్క బహిరంగ ప్లాట్. పడమర ; రోడ్ 30అ. వెడల్పు. ఏవైనా విచారణకు దయచేసి శ్రీ గౌరవ్ త్రిపాఠీకు మొబైల్ : 9650055701 పై పిలుపు ఇవ్వండి

తేదీ : 31 - అక్టోబర్-2025
ప్రదేశం : గురుగ్రామ్, హర్యానా
సం/- అధీకృత అధికారి
ఉమ్మీద్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు


## భావితరాలకు వేదాలు ఎంతో ముఖ్యం

**భగవద్గీత, హనుమాన్ చాలీసా గ్రంథాల విశిష్టతను అందరూ తెలుసుకోవాలి: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**

**భూదాన్ పోచంపల్లి, అక్టోబరు 30, ప్రభాతవార్త:** భావితరాలకు వేదాలు, పురాతన గ్రంథాలు స్ఫూర్తినిచ్చే మార్గదర్శకాలు అవుతాయని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లయిపల్లి గ్రామంలో సప్తపర్ణి ఫౌండేషన్, వేద భారతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత- హనుమాన్ చాలీసాపుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ భగవద్గీత, హనుమాన్ చాలీసా వంటి పవిత్ర గ్రంథాలు మనకు ఆధ్యాత్మికత, ధైర్యం, విశ్వాసం, వ్యక్తిత్వ నిర్మాణం నేర్పుతాయని, వేదాలను భావితరాలకు అందించడం, వాటిని లిప్యంతరీకరణ చేయడం గొప్ప సేవ. సప్తపర్ణి, వేద భారతి ఫౌండేషన్లు పర్యావరణ పరిరక్షణ, గోరక్షణ, గో సేవ, సమాజ సేవ వంటి రంగాల్లో చేస్తున్న సేవలు అభినందనీయమైనవని అన్నారు. భగవద్గీత జీవన విధానానికి మార్గదర్శకమని, హనుమాన్ చాలీసా వంటి పవిత్ర గ్రంథాల ద్వారా భక్తి, ధైర్యం పెంపొందుతాయని గవర్నర్ పేర్కొన్నారు.

**మహిళల వన్డే వరల్డ్‌కప్**

## ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా

**నవీముంబయి, అక్టోబరు 30:** మహిళల ప్రపంచకప్‌లో భారత్ మహిళా జట్టు ఎనిమిదిసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియాకు చెక్ పెడుతూ రికార్డు లక్ష్యాన్ని మరో ఓవర్ ఉండగానే గెలుపుసాధించింది. భారీ ఛేదనలో జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్) చిరస్మరణీయ శతకంతో చెలరేగగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89)తో సెంచరీ భాగస్వామ్యంతో విజయానికి బాటలు వేశారు. ఆఖర్లో రీచా ఘోష్(26), అమన్‌జోత్ కౌర్(11 నాటౌట్) ఒత్తిడిలోనూ గొప్పగా ఆడటంతో వరల్డ్ కప్ నాకౌట్ చరిత్రలో టీమిండియా అత్యధిక లక్ష్యాన్ని ఛేదించింది. 5 వికెట్ల తేడాతో కంగారూలను ఓడించిన హర్మన్‌ప్రీత్ సేన ఆదివారం దక్షిణాఫ్రికాతో టైటిల్ పోరులో తలపడనుంది. సొంతగడ్డపై జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌లో ఫేవరెట్ భారత జట్టు గొప్ప పోరాటపటిమతో ఫైనల్ చేరింది. లీగ్ దశలో న్యూజిలాండ్‌పై భారీ విజయంతో సెమీస్ చేరిన టీమిండియా అదిరే ఆటతో ఆస్ట్రేలియాను మట్టికరిపించింది. బౌలర్లు అదేపనిగా పరుగులు సమర్పించుకోవడంతో కంగారూ టీమ్ 339 పరుగుల కష్ట సాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే షఫాలీ వర్మ(10) ఎల్బీగా ఔటయ్యింది. ఫామ్‌లో ఉన్న స్మృతి మంధాన(24) దురదృష్టవశాత్తూ వికెట్ కీపర్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్), హర్మన్‌ప్రీత్ కౌర్(89)లు క్రీజులో పాతుకుపోయి ప్రత్యర్థి బౌలర్లకు పరీక్ష పెట్టారు. రికార్డు లక్ష్యాన్ని కరిగించి రికార్డు నెలకొల్పింది టీమిండియా. ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వకుండా కంగారూలను కంగారెత్తించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 2017 సెమీఫైనల్ ఫలితాన్ని పునరావృతం చేసింది. భారత డగౌట్‌లో సంబురాలు మొదలవ్వగా తొమ్మిదో టైటిల్ వేటను రెండడుగుల దూరంలో ముగించింది ఆసీస్. భారీ ఛేదనలో దంచేస్తారనుకుంటే భారత ఓపెనర్లు పవర్ ప్లేలోనే డగౌట్ చేరారు. రెండో ఓవర్లోనే షఫాలీ వర్మ(10) ఎల్బీగా ఔట్ కాగా సూపర్ ఫామ్‌లో ఉన్న స్మృతి మంధాన(24) అనూహ్యంగా వెనుదిరిగింది. కిమ్ గార్త్ వేసిన 10వ ఓవర్ రెండో బంతికి తను వికెట్ కీపర్ అలీసా చేతికి చిక్కింది. అంపైర్ ఆ బంతిని వైడ్ ఇవ్వగా రివ్యూ తీసుకుంది ఆసీస్ కెప్టెన్. అల్ట్రా ఎడ్జ్‌లో స్పైక్స్ కనిపించగా మంధాన నిరాశగా పెవిలియన్ చేరింది. దాంతో రెండో వికెట్ 46 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. పవర్ ప్లేలో రెండు వికెట్లు పడిన వేళ జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్న జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89)లు శతక భాగస్వామ్యం నెలకొల్పారు. స్ట్రయిక్ రొటేట్ చేస్తూ బౌండరీలు రాబడుతూ స్కోర్ 200 దాటించిన ఈ జోడీ జట్టును గెలుపు దిశగా నడిపింది.

## మొంథా తుఫాన్‌తో దెబ్బతిన్నరోడ్ల శాశ్వత పునరుద్ధరణ రూ.225 కోట్లు అంచనా వ్యయం: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 30,ప్రభాతవార్త:** మొంథా తుఫానుతో దెబ్బతిన్న రోడ్లను శాశ్వత ప్రాతిపదికన పునరుద్దరణ చేయడం కోసం రూ.225కోట్లు వ్యయం అవుతోందనిఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మొంథా తుఫాను కారణంగా మంగళవారం నుంచి రెండురోజుల పాటు కురిసిన భారీ వర్షంతో ఆర్ అండ్ బి రోడ్లు 334 లోకేషన్స్ లో 230 కి.మీ దెబ్బతిన్నాయనీ మంత్రి వివరించారు. గురువారం మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి సిఎం వీడియో కాన్ఫరెన్స్ కోసం అధికారులతో సమీక్ష జరిపారు. రోడ్లు భవనాలశాఖ ఇఎన్‌సి,సిఇ లు,ఫీల్డ్ ఇంజనీర్లను తాను అప్రమత్తం చేయడంతో ముందు జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రాణనష్టం రోడ్లపై ఆస్తి నష్టం వంటివి జరగకుండా నివారించగలిగామని అన్నారు. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు,బ్రిడ్జిలు, కాజ్ వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు 7కోట్లు,శాశ్వత పునరుద్ధరణకు 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందనీ అధికారులు అంచనాలు రూపొందించారన్నారు.

## ఉప ఎన్నిక అభ్యర్థిని మంత్రివర్గంలోకి తీసుకొన్న చరిత్ర బిజెపిది

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాజస్థాన్ లో శ్రీ గంగానగర్ జిల్లా శ్రీ కరణ్ పూర్ నియోజకవర్గం ఉప ఎన్నిక బిజెపి ఉప ఎన్నికల అభ్యర్థి సురేంద్ర పాల్ సింగ్‌ను ఉప ఎన్నకలకు 20 రోజుల ముందు మంత్రి వర్గంలోకి తీసుకొన్న బిజెపి కేవలం మైనార్టీ అన్న ద్వేషంతో అజారుద్దీన్ ప్రమాణస్వీకారాన్ని అడ్డుకుంటోం దని ఉపముఖ్యమంత్రి భటి విక్రమార్క ఆరోపించారు. గాంధీభవన్ లో ఆయన గురువారం మాట్లాడుతూ బిజెపి ద్వంద్వ ప్రమాణాలకు ఇది నిదర్శనం అని విమర్శించారు. మహమ్మద్ అజారుద్దీన్ ను రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసుకోకుండా బిజెపి కుట్రలు చేస్తోందని ఆవేదన చెందారు. అజారుద్దీన్ దేశ క్రికెట్ జట్టుకు సుధీర్ఘ కాలం కెప్టెన్ గా వ్యవహరించారని క్రికెట్ లో దేశానికి ఎంతో సేవ చేశారనీ దేశ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన క్రీడాకారుల్లో అజారుద్దీన్ ఒకరని ఆయన చరిత్రను డిప్యూటీ సిఎం వివరించారు. అజారుద్దీన్ లాంటి విఖ్యాత క్రీడాకారుడికి మంత్రి వర్గంలో అవకాశం కల్పిస్తుంటే బిజెపి అడ్డుకుంటోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అజారుద్దీన్ పైన బిజెపి, బిఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయనీ బిజెపి, బిఆర్ఎస్ తెర వెనుక బంధం గురించి ఇప్పటికే కల్వకుంట్ల కవిత స్పష్టం చేసిందనీ ఆయన తెలిపారు. అజారుద్దీన్‌తో ప్రమాణ స్వీకారం చేయించకుండా రాష్ట్ర గవర్నర్‌పైన బిజెపి ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచా రం ఉందని ఆయన వెల్లడించారు. నాకున్న సమాచారం మేరకు వారు గొప్ప వ్యక్తి అలా చేయరు అని భావిస్తు న్నాననీ అభిప్రాయ పడ్డారు. కుట్ర లో భాగంగా ఎన్నికల కమిషన్ కు బిజెపి ఫిర్యాదు చేసిందనీ బిజెపి, బిఆర్ఎస్ కుట్ర లను మైనార్టీలు అర్థం చేసుకోవాలనీ అన్నారుతుఫానుకు సంబంధించి ప్రభుత్వం 46 గంటల ముందే అప్రమత్తమయింది 24 గంటలు పనిచేసిందని చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్, చీఫ్ సెక్రటరీ తో పాటు మొత్తం యంత్రాంగం అప్రమత్తమై కావలసిన చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ ముందస్తు చర్యల మూలంగా భారీ ప్రాణ, ఆస్తి, ఇతర నష్టం జరగకుండా చూడగలిగాం. అన్ని ప్రయత్నాలు చేసినా ప్రకృతి విపత్తు వల్ల కొన్ని నష్టాలు జరుగుతాయనీ ఆయన అభిప్రాయ పడ్డారు. నష్టాలు అంచనా వేసి నష్టపోయిన వారికి సహాయం చేస్తాం. తుఫాను నష్టం పై ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో ఆలోచన చేస్తుందని చెప్పారు.

## నవీన్‌యాదవ్‌పై చర్యలు తీసుకోండి

**రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బిఆర్ఎస్ ఫిర్యాదు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,అక్టోబరు30:** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ ప్రతినిధి బృందం గురువారం ఫిర్యాదు చేసింది. వారం రోజుల్లో బీఆర్ఎస్ కేడర్‌ను లేకుండా చేస్తానన్న నవీన్ యాదవ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నేతలు పల్లె రవికుమార్, కె.కిషోర్ గౌడ్, రామచంద్రు నాయక్, ఉపేంద్ర చారి ఉన్నారు.

## మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్ ద్వారా విద్యార్థుల్లో పబ్లిక్ స్పీకింగ్

**నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్న నారాయణ స్కూళ్లు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,అక్టోబరు30:** విద్యార్థుల్లో పబ్లిక్ స్పీకింగ్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం,



సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి "మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్ సీజన్6 కార్యక్రమాన్ని నారాయణ స్కూల్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ పోటీ విద్యార్థులలో సమర్థవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్, విశ్లేషణాత్మక ఆలోచన, స్వీయ భావవ్యక్తీకరణను ప్రోత్సహించే లక్ష్యంతో రూపుదిద్దింది. గత 6 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ పోటీ, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని నారాయణ స్కూల్స్‌లో నిర్వహించబడుతూ ఇప్పుడు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక కార్యక్రమంగా ఎదిగింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నారాయణలో 100 శాతం పాల్గొనడం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల ఉత్సాహం, అంకితభారం ప్రతిబింబించాయి. ఈ మాస్టర్ అరేటర్ కాంటెస్ట్ జూలై నుంచి అక్టోబర్ 2025 వరకు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించబడింది. ప్రస్తుతం భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో కొనసాగుతోంది. 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యార్థులు "నేను జంతువులతో మాట్లాడగలిగితే," "నేను సూపర్ హీరో అయితే, "ప్రపంచంలో నేను మార్చాలనుకునే ఒక విషయం" వంటి సృజనాత్మకమైన ఆలోచనాత్మక అంశాలపై ప్రసంగించారు. ఈ అంశాలు పిల్లల సృజనాత్మకత, కుతూహలం, ఆత్మవిశ్వాసాన్ని వెలికి తీశాయి. 8,9వ తరగతి విద్యార్థులు అయితే, సంయుక్త రాజ్య సమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎస్‌డిజీస్) ఆధారంగా "గుణాత్మక విద్య" "లింగ సమానత్వం" "ఆరోగ్యం, శ్రేయస్సు శుద్ధ జలము, పారిశుద్ధ్యం," "కాలుష్య నియంత్రణ" వంటి సామాజిక, గ్లోబల్ అంశాలపై ప్రసంగించారు. ఇది విద్యార్థులలో సామాజిక చైతన్యాన్ని పెంచుతూ, తరుగతి గదులను వాటి ఆలోచించే దిశగా ప్రేరేపించాయి. ఈ పోటీ ద్వారా విద్యార్థులు తమ ఉచ్చారణ, స్వర నియంత్రణ, శరీర భాష, ఆత్మవిశ్వాసాన్ని మెరుగుపరుచుకున్నారు, అలాగే ప్రేక్షకుల ముందు ధైర్యంగా తమ ఆలోచనలను వ్యక్తపరచడం నేర్చుకున్నారు. ప్రతి విద్యార్థిని శరీర భాష భాషా, ప్రావీణ్యం, స్వర మాడ్యులేషన్, కంటెంట్ నాణ్యత, సృజనాత్మకత, సమయ పాలన ఆధారంగా పోటీలో మార్పులను చేశారు. విజేతలకు మొదటి, రెండవ,మూడవ బహుమతులు ప్రధానం చేసి వారి ప్రతిభను గౌరవించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ స్కూల్స్ ప్రతి విద్యార్థి తన స్వరాన్ని కనుగొని, దాని అర్థవంతంగా వినిపించే ధైర్యాన్ని పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పిల్లలు తమ ఆలోచనలను ఆత్మవిశ్వాసంతో వ్యక్తం చేసినప్పుడు, వారు కలలకు ఒక అడుగు దగ్గరపుతారు అని నారాయణ విద్యాసంస్థ నమ్ముతోందన్నారు. నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ కేవలం చదువు ఒక్కటే కాదు, విద్యార్థి సమగ్రాభివృద్ధి కోసం అన్నిభ కార్యక్రమాలు చదువులో భాగంగా అందించటం నారాయణ ప్రత్యేకత అని పేర్కొన్నారు.

## మంత్రిగా యువత స్వావలంబన, మైనార్టీల శ్రేయస్సుకు అజారుద్దీన్ కృషి

**పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** అజారుద్దీన్ మంత్రిగా యువతకు స్ఫూర్తిగా ఆర్థికస్వావలంభను,మైనార్టీల శ్రేయస్సు కోసం కృషి చేస్తారన్న నమ్మకముంది టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తంచేశారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మేటి క్రీడాకారుడు అజారుద్దీన్ కేబినేట్ లోకి తీసుకోవాలని భావిస్తే బిజెపిబిఆర్ఎస్ అడ్డుకోవాలని చూస్తున్నాయనీ ఆవేదన చెందారు. కెప్టెన్ గా అజారుద్దీన్ దేశానికి సుదీర్ఘ కాలం సేవలు అందించారని,బిజెపిబిఆర్ఎస్ చీకటి ఒప్పందాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. అజారుద్దీన్ కేబినేట్ లోకి తీసుకోవాలని సిఎం భావిస్తే దాన్ని అడ్డుకునేందుకు బిజెపి కుటీల ప్రయత్నం చేస్తోందని అన్నారు. అజారుద్దీన్ గురించి దేశ, రాష్ట్ర ప్రజలకు తెలియంది కాదని ఆయన అన్నారు.

క్రీడా ప్రపంచానికే కాదు ఎంపిగా అజారుద్దీన్ ప్రజలకు సేవలందించారని గత చరిత్రను వివరించారు అజారుద్దీన్ ను మంత్రి కాకుండా ఎలక్షన్ కమిషన్ కు బిజెపి నేతలు ఫిర్యాదు చేయడం విచారకరమని అన్నారు. అనైతికంగా అజారుద్దీన్ మంత్రి కాకుండా బిజెపి బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నదనీ బిజెపి ద్వంద్వ వైఖరి ప్రజలకు తెలియాల్సి న అవసరముందని అన్నారు. గతంలో బిజెపి రాజస్థాన్ లో ఉప ఎన్నిక అభ్యర్థి ని మంత్రిని చేశారని . శ్రీ గంగానగర్ జిల్లా శ్రీ కరణ్ పూర్ నియోజకవర్గం ఉప ఎన్నిక బిజెపి అభ్యర్థిగా ఉన్న సురేంద్ర పాల్ సింగ్ మంత్రిగా చేయలేదా అని తెలంగాణ బిజెపి నేతలను ఆయన ప్రశ్నించారు. ఉపఎన్నిక కు 20 రోజుల ముందు సురేంద్ర పాల్ సింగ్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవడం కూడా ఇప్పుడు తప్పైతే అప్పుడు కూడా ఎన్నికల నియమావళిని ఉల్లం ఘించి నట్లే కదా అని ఆయన ప్రశ్నించారు. ఉపఎన్నిక అభ్య ర్థిని మంత్రిగా చేస్తే తప్పులేనిది? అజారుద్దీన్ మంత్రి చేస్తే తప్పేంటి అని బిజెపి నేతలను సూటిగా అడిగారు.


BAJAJ FINANCE

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమవళి & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ అక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-12-25) అదిలాబాద్ - ద్వారకా నగర్; PEK4SGL14138259, 14177445, 14227621. ఆర్మూర్ – అంబేడ్కర్ చౌరాస్తా; PB56SGL13872773, 13960340, 14011325, 14218822, 14268211, 14268957, 14264905, 14321308, 14331372. బాన్సువాడ - బస్ స్టాండ్; PCV9SGL13884888, 13980027, 13993815. భద్రాచలం - ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL14110980, 14315034. భోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL14226012. భోంగిర్-హైదరాబాద్ రోడ్; PCW1SGL13875653. (11-12-25) భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్; PCW2SGL13949624, 13981104, 13975721, 14002155, 14017405, 14289245. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL14010649, 14089304, 14173311, 14205997, 14223901, 14256704, 14275676, 14296961. గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL13872706, 13877140, 13888584, 13945840, 13995636, 14233252, 14266100, 14287109, 14293925, 14311478. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL13911087, 13957961, 13994643, 14034981, 14050982, 14131767, 14176866, 14312212. హుజూరాబాద్-వరంగల్ రోడ్; PJH1SGL14130882, 14312188. ఇబ్రాహింపట్నం-బీజీఎల్; P19WSGL12743291, 13093511, 13179311, 14105899, 14114087, 14172596. (12-12-25) కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; PGM7SGL13841652, 13960870, 13997194, 13996922, 14037569, 14050956, 14175424. కామారెడ్డి - నిజామ్‌సాగర్ రోడ్; P86QSGL13860508, 13853219, 13852660, 13947697, 13960569, 13968069, 13981758, 13994550, 14094347, 14205552, 14250625, 14289850, 14320636. కరీంనగర్ - సీవీఆర్ఎస్ రోడ్; PCW8SGL13874095, 14071416, 14115594, 14174272, 14272270. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL13117195, 13845772, 13856604, 13966949, 13985963, 13997848, 14056571, 14091421, 14127559, 14297310. ఖమ్మం - జమ్మిబండ రోడ్; PGG1SGL12879998, 13841203, 14128933, 14184569, 14248471, 14265773, 14272240, 14335750. కొండ - మల్లెపల్లి సాగర్ రోడ్; PJV4SGL14056595. (15-12-25): కోరుట్ల - బీజీఎల్; PV44SGL13904529. కోస్గి - శివాజీ చౌక్; PJH6SGL14093627. కొత్తగూడెమ్-మధుర బస్తీ; PEJ5SGL13965725, 13999153, 14002126, 14021428, 14029694, 14172293, 14252971. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; PCW9SGL14029220, 14114547. మణుగూరు - అశోక్ నగర్; PCX1SGL14246966, 14244349. మెదక్ - టిఎల్ బ్రాంహ్మణ్ స్ట్రీట్; PCX2SGL14075367, 14220250, 14249493, 14273655. (16-12-25) మిర్యాలగూడ - బీజీఎల్; P7B7SGL13855075, 13887054, 13966731, 14002054, 14030678, 14054169, 14076159, 14092862, 14112200, 14263458, 14314417, 14319182. ములుగు - గాంధీ చౌక్; PJV5SGL13852054, 13891089, 13948049, 14095516, 14137170, 14137499, 14179444, 14181317, 14233540, 14278247, 14286313, 14319157, 14320815. నాగర్‌కర్నూల్ - బీజీఎల్; P21DSGL13852879, 13961254, 14032666, 14029087, 14223184, 14319935. నల్గొండ - ఆర్‌పీ రోడ్; P558SGL14128883. నారాయణ్‌పేట్ - నర్సిరెడ్డి చౌరాస్తా; PJH5SGL14109994, 14231390, 14297586. నర్సంపేట్ - జయ్ శ్రీ థియేటర్; ; PCX3SGL13854927, 13869310, 13980147, 14035892, 14256419, 14297256. (17-12-25) నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL13889187, 13913884, 14075061, 14087485, 14181880, 14174590, 14293498, 14315044. నిజామాబాద్ - కపిలా హోటల్ రోడ్; PB94SGL14182804. నిజామాబాద్ - వినాయక నగర్; PCX5SGL13922367, 14014918, 14200854, 14230108, 14233780, 14246332, 14270557. పర్కాల్ - బస్ స్టాండ్; PJG8SGL13214964, 13929978, 13945653, 13964662, 13998248, 14019875, 14017768, 14052251, 14072792, 14108528, 14199777, 14314644, 14330572. పటాన్‌చెరు - బీజీఎల్; PY29SGL13930468, 14020987, 14096754, 14315584. పెద్దపల్లె - సుభాష్ నగర్; PEO3SGL13922482, 14107734, 14184580, 14231627, 14269874, 14276394, 14295258, 14285766. (18-12-25): సదాశివపేట - రాచయ్య నగర్; PCX6SGL14109594. సహదేనగర్ వెంకటేశ్వర కాలోని; PCX7SGL13875770, 13974592, 14092578, 14198670. సంగారెడ్డి - బీజీఎల్; P4D3SGL13842037, 13893088, 14036451, 14056885, 14057362, 14112888, 14200264, 14320474, 14337725. సత్తుపల్లి సూపర్ మార్కెట్; PCX8SGL13858912, 13894984, 13903112, 14040412, 14131562, 14231136, 14267814, 14288914, 14287341, 14313771. సిద్దిపేట - మెదక్ రోడ్; PGM8SGL13949385, 14017757, 14034766, 14034460, 14249214, 14242318, 14273176, 14296334, 14338494. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL13911492, 14054498, 14093458, 14131936, 14175685, 14223838, 14221995, 14267147, 14320760. (19-12-25) సూర్యాపేట్ - గాంధీ విగ్రహం; PJG4SGL13854729, 13875099, 13908441, 13952327, 14000535, 14077550, 14140468, 14176640, 14222930, 14252003, 14254141, 14314402, 14329945. తుర్కయాంజల్ - రాఘవేంద్ర నగర్; PLP1SGL14052129, 14181901. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL13855995, 13942152, 14187800, 14331475. ఇల్లందు - బుగ్గవాగు; PGC4SGL14242059. జహీరాబాద్ – ఆర్‌టిసి బస్ స్టాండ్; PER4SGL13886173, 14000368, 14054815, 14097067.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# తెర



## హై వోల్టేజ్ డ్రామా ప్రేక్షకుల్ని సర్ ప్రైజ్ చేస్తుంది
### డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్

**నేషనల్ క్రష్** రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా హైలైట్స్ తెలిపారు దర్శకుడు రాహుల్ రవీంద్రన్. నేను కాలేజ్ లో ఉన్నప్పుడు చూసిన ఒక ఇన్సిడెంట్ ఆధారంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా కథ రాశాను. అప్పట్లో వచ్చిన ఓ పాట కూడా నన్ను ఈ కథ రాసేందుకు ఇన్స్ పైర్ చేసింది. ఇలా టైమ్ ఉన్నప్పుడు కొన్ని స్క్రిప్ట్స్ చేసుకున్నాను. ఆహా వాళ్లు మాకొక ప్రాజెక్ట్ చేయండి అని అడిగారు. వారికి "ది గర్ల్ ఫ్రెండ్" కథ పంపాను. నేను, రశ్మిక, గీతా ఆర్ట్స్ కాంబినేషన్ లో ఒక సినిమా చేయాల్సి ఉండేది. "ది గర్ల్ ఫ్రెండ్" కథను అల్లు అరవింద్ గారు చదివి దీంట్లో సినిమాకు కావాల్సిన కంటెంట్ ఉంది. ఓటీటీకి వద్దు సినిమానే చేద్దామని అన్నారు. రశ్మిక, మా కాంబోలో ముందు అనుకున్న కథ పక్కనపెట్టి ఈ కథనే సినిమాగా మొదలుపెట్టాం.

రశ్మికకు స్క్రిప్ట్ పంపినప్పుడు చదివి చెప్తానంది. రెండు రోజుల్లోనే స్క్రిప్ట్ మొత్తం కంప్లీట్ గా చదివి కాల్ చేసింది.

ఈ మూవీ మనం వెంటనే చేస్తున్నాం, ఇలాంటి కథ ఆడియెన్స్ కు చెప్పాలి, ఒక అమ్మాయిగా నేను ఈ కథకు చాలా కనెక్ట్ అయ్యాను, బయట ఉన్న అమ్మాయిలు అందరికీ నేను ఇచ్చే బిగ్ హగ్ ఈ సినిమా అని




చెప్పింది. నేను ఏ కథ రాసినా నా స్నేహితులు సమంత, వెన్నెల కిషోర్, అడివి శేష్, డైరెక్టర్ సుజీత్..ఇలా కొంతమందికి పంపిస్తుంటా. అలా "ది గర్ల్ ఫ్రెండ్" కథ కూడా పంపాను. సమంతను ఈ సినిమాలో హీరోయిన్‌గా అనుకున్నారనే వార్తలూ వచ్చాయి. సమంత ఈ స్క్రిప్ట్ చదివాక, నేను కాదు మరొక హీరోయిన్ అయితేనే ఈ మూవీకి బాగుంటారని సజెషన్ ఇచ్చింది. టీజర్, ట్రైలర్ లో ఆడియెన్స్ ను కావాలనే మిస్ డైరెక్ట్ చేశాం. మెయిన్ కంటెంట్ థియేటర్ లో చూస్తేనే ఎంజాయ్ చేస్తారు. మీకు ట్రైలర్ లో ఉన్న హై వోల్టేజ్ ఇంటెన్స్ డ్రామానే సెకండాఫ్ లో ఉంటుంది. ఈ డ్రామా సర్ ప్రైజ్ చేస్తుంది. ఒక జంట లైఫ్ లో ఇలా జరిగింది అనేది నాకు తెలిసిన పద్ధతిలో చూపించాను. అంతే కానీ ఎలాంటి సందేశాలు, నీతులు చెప్పలేదు. సినిమా చూసి ఆడియెన్స్ ఆలోచించుకుంటారనే నమ్మకం ఉంది. రశ్మిక యానిమల్ సినిమా రిలీజై వందల కోట్ల రూపాయల వసూళ్లు సాధిస్తున్నప్పుడు నాకు కొంచెం భయమేసింది. రశ్మికను ఇంత రియలిస్టిక్ గా చూపిస్తున్నాం, అక్కడేమో యానిమల్ ఆడియెన్స్ మీద మరో ఇంప్రెషన్ వేస్తోంది అని అనుకున్నా. రశ్మికకు నా సందేహం తెలిసి, ఈ కథకు మీరు నన్ను ఇలాగే స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయాలి. రియలిస్టిగానే నా క్యారెక్టర్ కనిపించాలి అని సపోర్ట్ చేసింది. మనం వుమెన్ సెంట్రిక్ మూవీస్ అని పిలుస్తుంటాం కానీ ఆ ముద్ర పోయేందుకు ఇంకా చాలా టైమ్ పడుతుంది. ఈ కథలో హీరో హీరోయిన్ ఇద్దరి పాత్రలకు ఇంపార్టెన్స్ ఉంటుంది. హీరోయిన్ పాయింట్ ఆఫ్ వ్యూలో కథను చూపిస్తున్నాం.

"ది గర్ల్ ఫ్రెండ్" మూవీలోని విక్రమ్ క్యారెక్టర్ కోసం సెర్చ్ చేశాను. ఈ అబ్బాయి కాలేజ్ లో అడుగుపెట్టగానే చాలామంది అమ్మాయిలు ఇష్టపడతారు అనేలా కనిపించాలి అనుకున్నా. దసరా సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ లో దీక్షిత్ ను చూసి ఇతను విక్రమ్ క్యారెక్టర్ కు బాగుంటాడు అనిపించింది. మూవీలో హీరో హీరోయిన్స్ పీజీ స్టూడెంట్స్. ఒక లెక్చరర్ రోల్ ఉంది. ఆ క్యారెక్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేస్తే బాగుంటుంది అనిపించింది. ఆయనను అప్రోచ్ అయితే వద్దు, నన్ను స్క్రీన్ మీద చూడగానే ఆడియెన్స్ నవ్వుతారు అని రిజెక్ట్ చేశారు. చివరకు ఆ రోల్ నేనేచేయాల్సి వచ్చింది. అనూ ఇమ్మాన్యుయేల్ కూడా తన క్యారెక్టర్ కు పర్ఫెక్ట్ గా సెట్ అయ్యింది. హేషమ్ అబ్దుల్ వాహబ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆయన మ్యూజిక్ తో మూవీలోని ఫీల్ మరింత పెరిగింది. తనతో వర్క్ చేసిన ఎక్సిపీరియన్స్ బాగుంది. నా లైఫ్ లో నేను చూసినవి, చదివినవి, తెలుసుకున్న ఇన్సిడెంట్స్ నుంచి ఇన్స్ పైర్ అయి కథ రాస్తుంటాను. దర్శకుడిగా నాకొక తరహా, ఒక ముద్ర ఉండాలని ఎప్పుడూ కోరుకోలేదు. నేను కొన్ని మూవీస్ చేశాక అందులో నా తరహా విలువలు, నమ్మకాలు చూసి ఆడియెన్స్ కు రాహుల్ డైరెక్షన్ లో ఇలాంటి సెన్సిబిలిటీస్ ఉన్నాయి.



## ఇంకా వెయిటింగ్‌లోనే..

**ఉప్పెన** భామ కృతి శెట్టి తొలి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుని ఆ తర్వాత ఏమాత్రం ఇంపాక్ట్ చూపించలేకపోయింది. ఉప్పెన భామ కృతి శెట్టి తొలి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుని ఆ తర్వాత ఏమాత్రం ఇంపాక్ట్ చూపించలేకపోయింది. ఉప్పెన ఆతర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు ఈ3 సినిమాలు అమ్మడికి మంచి బజ్ తీసుకు రాగా ఇక ఆ తర్వాత చేసిన ప్రతి సినిమా గ్రాఫ్ పడిపోయేలా చేసింది కానీ అమ్మడికి ఏమాత్రం వర్క్ అవుట్ అవ్వలేదు. చివరగా మనమే అంటూ శర్వానంద్‌తో ఒక అటెంప్ట్ చేసింది. అది కూడా ఆడియన్స్ ని ఏమాత్రం ఇంప్రెస్ చేయలేకపోయింది. బేబమ్మగా పాపులారిటీ తెచ్చుకున్నా కూడా కృతికి అసలు ఛాన్స్ లు రావట్లేదు. ఆ సినిమా దరిదాపుల్లో కూడా ఎవరూ లేరుగా.. అమ్మడు తమిళ్ లో ప్రయత్నాలు.. ఐతే తెలుగులో ఎలాగు అవకాశాలు లేవని అమ్మడు తమిళ్ లో తన ప్రయత్నాలు మొదలు పెట్టింది. రవి మోహన్ తో జీనీ సినిమా ఏడాది క్రితమే చేసినా అది ఇంకా రిలీజ్ కాలేదు. డిసెంబర్ లో ఆ సినిమా రిలీజ్ ఉండొచ్చని తెలుస్తుంది. మరోపక్క యూత్ స్టార్ ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె అంటూ మరో సినిమా చేసింది కృతి శెట్టి. ఆ సినిమా అసలైతే ఈ దీవాళీకి రిలీజ్ అవ్వాల్సింది కానీ డ్యూడ్ రిలీజ్ ఉండటం వల్ల ప్రదీప్ ఎల్.ఐ.కె వాయిదా పడింది.ప్రదీప్ డ్యూడ్ కూడా సూపర్ హిట్ అయ్యింది కాబట్టి కృతి శెట్టి ఎల్.ఐ.కె మీద తన హోప్స్ అన్ని పెట్టుకుంది. అంతేకాదు ప్రదీప్ సినిమాలు తెలుగులోకూడామంచి బజ్ ఏర్పరచుకుంటున్నాయి. గ్లామర్ తో బుట్టలో పడేయాలనే ప్లాన్.. ఈమధ్య సోషల్ మీడియా ఫోటో షూట్స్ లో కూడా తన స్కిన్ షోతో ఎట్రాక్ చేస్తుంది. ఫోటో షూట్స్ వల్ల ఛాన్స్ లు వస్తాయా అన్నది కన్ఫర్మ్ గా చెప్పడం కష్టం కానీ ఆడియన్స్ కి తన గ్లామర్ తో బుట్టలో పడేయాలనే ప్లాన్ మాత్రం చాలా మంది హీరోయిన్స్ కి బాగానే వర్క్ అవుట్ అయ్యింది. ఎల్.ఐ.కె, జీనీ రెండు సినిమాలు కూడా డిసెంబర్ లోనే రిలీజ్ టార్గెట్ పెట్టుకున్నాయి. ఈ రెండు సినిమాలు సక్సెస్ ఐతే కోలీవుడ్ లో అయినా బిజీ అవ్వాలని చూస్తుంది కృతి శెట్టి. ఐతే పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న టాలీవుడ్ మీదే కృతి ఫస్ట్ ఫోకస్ చేస్తుందని తెలుస్తుంది. ఐతే ఉప్పెన హిట్ తర్వాత వచ్చిన ప్రతి ఛాన్స్ ని కాదనకుండా చేసిన అమ్మడు ఆ టైం లోనే కాస్త ఆచి తూచి స్టోరీస్ ఎంపిక చేసుకుని ఉంటే ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేదీ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన సెన్సేషనల్ హిట్ హనుమాన్ తర్వాత తన సినిమా టిక్‌యూనివర్స్ ని ఆ సినిమా తోనే అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.

## 130 యేళ్ల వేడుకలో రష్మిక షో ..

**రశ్మిక మందన్న** ఫ్యాషన్ ఐకాన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఫ్యాషన్ షోలకు, కొత్త ఫ్యాషన్ కార్యక్రమాలకు హాజరు అవుతూ రష్మిక కనిపిస్తూ ఉంటుంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫ్యాషన్ ఐకాన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఫ్యాషన్ షోలకు, కొత్త ఫ్యాషన్ కార్యక్రమాలకు హాజరు అవుతూ రష్మిక కనిపిస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు స్వరోవ్స్కి కార్యక్రమంలో పాల్గొంది. లాస్ ఏంజిల్స్‌లో స్వరోవ్స్కి నిర్వహించిన మాస్టర్స్ ఆఫ్ లైఫ్ లో రష్మిక మెరిసింది. 130 ఏళ్ల అసాధారణ డిజైనర్ మోడల్స్‌ను ఈ కార్యక్రమంలో సదరు సంస్థ ప్రదర్శించింది. ఎంతో మంది సినీ ప్రముఖులు, మోడల్స్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో మన నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రష్మిక ధరించిన ఔట్ ఫిట్, ఆమె ధరించిన ఆభరణాలు ఆకట్టుకున్నాయి. మోడల్‌గా రష్మిక మరోసారి ఆకట్టుకుంది అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియా ద్వారా ఈ ఫోటోలను షేర్ చేస్తూ వస్తున్నారు. రష్మిక మందన్న బ్లాక్ అండ్ వైట్ ఔట్ ఫిట్... బ్లాక్ అండ్ వైట్ ఔట్ ఫిట్ ధరించిన రష్మిక మందన్న దానికి తగ్గట్లుగా నెక్ డైమండ్ చౌకర్ ను ధరించడం ద్వారా మరింత అందంగా కనిపిస్తుంది. ఆమె మేకోవర్ సైతం సింపుల్ అండ్ స్వీట్‌గా ఉండటంతో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. సాధారణంగానే రష్మిక మందన్న అందమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందమైన ఫోటోలతో అలరిస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు, రష్మిక మందన్న ట్రెండీ లుక్ మెప్పించే విధంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉండటం వల్లే పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా రష్మిక వెలుగు వెలుగుతోంది అంటూ సినీ విశ్లేషకులు సైతం సోషల్ మీడియా ద్వారా స్పందిస్తున్నారు. రష్మిక సినిమాలతో ఎంతో బిజీగా ఉన్నా ఇలాంటి కార్యక్రమాలకు హాజరు కావడం ద్వారా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తుంది. ఆ సినిమా దరిదాపుల్లో కూడా ఎవరూ లేరుగా.. ఛావా సినిమాతో బ్లాక్ బస్టర్ విజయం... ఇక రష్మిక మందన్న సినిమాల విషయానికి వస్తే ఈ ఏడాది ఇప్పటికే ఛావా, సికిందర్, కుబేరా, థామా సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఛావా సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాలోని రష్మిక మందన్న పాత్రకు మంచి మార్కులు దక్కాయి. బాలీవుడ్‌లోనూ ఈమె క్రేజ్ మరింతగా పెరిగే విధంగా ఛావా సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. వరుస విజయాలతో ఏకంగా బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్‌కు జోడీగా నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. కానీ ఆ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. అయినా కూడా బాలీవుడ్‌లో రష్మిక మందన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. సోషల్ మీడియాలోనూ ఆమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి, ఆమె స్టార్‌డం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో రష్మిక... ఇటీవల రష్మిక థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీలో రూపొందిన థామా సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను భయపెట్టలేక పోయింది. అయితే రష్మిక పాత్రకు, ఆమె నటకు మంచి మార్కులు దక్కాయి. హార్రర్ సినిమాల్లోనూ రష్మిక నటించగలదు అని థామా సినిమా నిరూపించింది. ఇక మరో లేడీ ఓరియంటెడ్ మూవీ ది గర్ల్ ఫ్రెండ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రష్మిక మందన్న రెడీగా ఉంది. ఇదే ఏడాదిలో ఆ సినిమా కూడా రాబోతుంది. వచ్చే నెలలో విడుదల కాబోతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ట్రైలర్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ట్రైలర్‌కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కడంతో పాటు, మంచి పాత్రలో రష్మిక కనిపించబోతుంది అనే నమ్మకం, విశ్వాసం కలిగించింది.

## 'అరుంధతి' రీమేక్ కోసం
### తెలుగు హీరోయిన్ ఫైనల్ అయ్యిందా?

**ఇండియన్** సినిమా దగ్గర హారర్ థ్రిల్లర్




సినిమాలు ఒకింత తక్కువే. కామెడీ కలిపేసి ఇప్పుడు వస్తున్నాయి కానీ ప్రాపర్ హారర్ సినిమాల లిస్ట్ లో మాత్రం తక్కువే కనిపిస్తాయి. అలాంటి తక్కువ సినిమాల్లో కూడా డెఫినెట్‌గా ఉండే సినిమా అందులో మన తెలుగు సినిమా.అరుంధతి" కూడా ఒకటి. మరి ఈ సినిమాకి రీమేక్ కోసం తెలుగు బ్యూటీ శ్రీలీల లాక్ అయినట్టు వచ్చిన టాక్ వైరల్ అవుతుంది.అదేంటి ఆల్రెడీ తెలుగు సినిమా మళ్లీ తెలుగు హీరోయిన్ తో రీమేక్ అను కుంటున్నారా? ఇది తెలుగు లో కాదు హిందీలో సినిమాకి అట. హిందీలో ఎప్పుడు నుంచో పలువురు స్టార్ హీరోయిన్స్ తో అరుంధతి రీమేక్ కి ప్లాన్స్ జరిగాయి. కాని అది ఫైనల్ గా శ్రీలీల వరకు వచ్చింది అంటూ కొత్త రూమర్స్ మొదలయ్యాయి. మరి ఇందులో ఎంతవరకూ నిజం ఉంది అనేది కాలమే నిర్ణయించాలి.

## నవంబర్ 21న ముందుకు రానున్న 'అగ్లీ'

**నందు,** అవిక గోర్ జంటగా నవంబర్ 21వ తేదిన ప్రేక్షకుల ముందుకు రానున్న రొమాంటిక్ థ్రిల్లర్ 'అగ్లీ స్టోరీ'నందు, అవికా గోర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'అగ్లీ స్టోరీ'. రియా జియా ప్రొడక్షన్స్ పతాకం మీద సిహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా ప్రణవ స్వరూప్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి శ్రీసాయికుమార్ దారా సినిమాటోగ్రఫీ చేయగా శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్ని అందించారు. శ్రీకాంత్ పట్నాయక్, మిథున్ సోమ ఎడిటింగ్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన టైటిల్ గ్లింప్స్, టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. కాగా ఈ చిత్రం నవంబర్ 21వ తేదిన ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం తెలిపారు. రొమాంటిక్ థ్రిల్లర్ జోనర్ లో రానున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.నటీనటులు : నందు, అవికాగోర్, రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్ఞా నయన్

బ్యానర్ : రియా జియా ప్రొడక్షన్స్

ప్రొడ్యూసర్ : సుభాషిని, కొండా లక్ష్మణ్

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: ప్రణవ స్వరూప్

సహ నిర్మాతలు : రాజ్ నాగ్, అశ్విని శ్రీకృష్ణ

కెమెరా: శ్రీసాయికుమార్ దారా

, ఎడిటింగ్ : శ్రీకాంత్ పట్నాయక్

: సంగీతం: శ్రవణ్ భరద్వాజ్

ఆర్ట్ డైరెక్టర్ : విఠల్ కోసనం,



పి ఆర్ ఓ: మధు వి ఆర్. డిజిటల్ మీడియా : డిజిటల్ దుకాణం.

## రాకింగ్‌స్టార్ యుష్ హీరోగా 'టాక్సిక్'



**మార్చి 19,** 2026లో రాకింగ్ స్టార్ యష్ భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' రిలీజ్.. రూమర్స్‌కి చెక్ పెట్టిన మేకర్స్ రాకింగ్ స్టార్ యశ్ హీరో గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే టాక్సిక్ మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని హాలీవుడ్ స్థాయికి ధీటుగా తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్ వాయిదా పడనుందంటూ పుకార్లు వచ్చిన నేపథ్యంలో ఫిల్మ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ నిర్మాతలను సంప్రదించి విడుదల తేదీపై క్లారిటీ తీసుకున్నారు.'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' సినిమా రిలీజ్ డేట్‌పై వచ్చిన రూమర్స్‌కి చెక్ పెట్టారు. సినిమా రిలీజ్ డేట్‌లో ఎలాంటి మార్పు లేదని నిర్మాతలు ప్రకటించినట్లే మార్చి 19, 2026కే విడుదలవుతుందని ప్రకటించారు. ఏప్రిల్ నెల నుంచి పోస్ట్ ప్రొడక్షన్‌లో భాగంగా విఎఫ్ఎక్స్ పనులు ప్రారంభమయ్యాయి. మరో వైపు యష్ ముంబైలో రామాయణ సినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. టాక్సిక్ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ వర్క్ ఏడాది జనవరి నుంచి ప్రారంభమవుతుందని తెలియ జేశారు.ఇంకా 140 రోజులు మాత్రమే ఉన్నాయని తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. టాక్సిక్ మూవీ మార్చి 19, 2026లో విడుదలవుతుందని పేర్కొంది. మెయిన్ ఫెస్టివల్స్ సీజన్ సందర్భంగా 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' రిలీజ్ కానుంది. గుడి పడ్వా, ఉగాది సహా ప్రాంతీయ నూతన సంవత్సర వేడుకలు ఒకేసారి వస్తున్నాయి.

వీటితో పాటు ఈద్ పండుగ ఉండటం వల్ల ఈ రోజుల్లో బాక్సాఫీస్ దగ్గర సినిమా భారీ ప్రభావం చూపనుంది. కెజియఫ్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ తర్వాత యష్ నటిస్తోన్న సినిమా'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమా ఇంగ్లీష్, కన్నడలో తెరకెక్కుతోంది.దీన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.రీజువి ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తోన్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్', దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా ఒకేసారి విడుదలవుతూ ఈ పండుగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు సిద్ధమవుతోంది .

## 'మహా కాళి' ఫస్ట్‌లుక్



**ఇలా** ఆ యూని వర్స్ లో భాగంగా తెరకెక్కిస్తున్న లేడీ ఓరియెంటెడ్ సూపర్ హీరో చిత్రమే "మహా కాళి".దర్శకు రాలుపూజాకొల్లూరు తెరకెక్కిస్తున్న ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ ఇంకా మహా కాళీగా ఎవరు కనిపిస్తారు అనేది రివీల్ చేసారు. ఒక ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో కన్నడ నటి రీసెంట్‌గా కింగ్డమ్‌లో కనిపించిన నటి భూమి శెట్టి నటిస్తున్నట్టు రివీల్ చేశారు.దీనితో ఈ సాలిడ్ అప్డేట్ సోషల్ మీడియాని టేకోవర్ చేసింది. ఇక ఈ సినిమా పనులు శరవేగంగా కొనసాగుతుండగా త్వరలోనే మరిన్ని డీటెయిల్స్ బయటకి రానున్నాయి.

## నవంబర్ 1, 2 తేదీల్లో సినిమాటికా ఎక్స్‌పో

### పి.జి. విందా, మేనేజింగ్ డైరెక్టర్

**సినిమా** అనేది ఒక కల. ఆ కలను సాకారం చేసేది సాంకేతికత, సృజనాత్మకత, మరియు కొత్త ఆవిష్కరణలు. అదే దిశలో సినిమాటికా ఎక్స్పో 2025 సినిమా భవిష్యత్తుకి వేదికగా ముందుకు సాగుతోంది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని నవోటెల్ బీ।దిదిలో నవంబర్ 1-2 తేదీలలో జరిగే ఈ సినిమాటికా ఎక్స్పో 2025" ద్వారా ప్రపంచ సినిమా దిశగా మన అడుగులు వేస్తున్నాం. తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణమైన ఈ ఎక్స్పోను నేను, వ సినిక క్రియేటర్స్ కౌన్సిల్‌ఖి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో, ।..సహకారంతో నిర్వహిస్తున్నాము. ఈ 3వ ఎడిషన్‌లో ఫుజిఫిల్మ్ వంటి ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్లు పాల్గొంటున్నాయి. సినిమాటోగ్రఫీ, .., వర్చువల్ ప్రొడక్షన్, తి। ఫిల్మ్‌మేకింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై మాస్టర్ క్లాసులు, వర్క్‌షాప్‌లు నెట్‌వర్కింగ్ సెషన్లు జరగనున్నాయి. ఈ సంవత్సరం మా థీమ్ ....." ఇది కేవలం నినాదం కాదు, భారతీయ సినిమాను గ్లోబల్ వేదికపై నిలబెట్టే మా దృక్పథం. 2023లో ఇండియాలో తొలిసారి ఫిల్మ్‌టెక్ ఎక్స్పోగా చిసినిమాటికా" గుర్తింపు పొందింది. 2024లో వర్చువల్



ప్రొడక్షన్ మరియు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసి కొత్త దిశలో అడుగేసింది. 2025లో మన గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు'హాలీవుడ్ టు హైదరాబాద్" కాన్సెప్ట్‌తో భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లే కొత్త మైలురాయిగా ఈ ఎడిషన్ నిలుస్తుంది. సినిమా, టెక్నాలజీ, ఆర్ట్, మరియు కల్చర్‌లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భారత సినిమా పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకంగా నిలవడం మా లక్ష్యం...."

ఈ నినాదం కేవలం మాట కాదు, మన దిశను నిర్వచించే దారి. ఇది ఒక ఎక్స్పో కాదు. ఇది మన సినిమా భవిష్యత్తు కోసం మన సమిష్టి కృషి అవసరం. హైదరాబాద్ నుంచి హాలీవుడ్ దాకా, మన సృజనాత్మకతకు గ్లోబల్ వేదికగా నిలిచే ఈ ప్రయాణంలో ప్రతి సినీ ప్రొఫెషనల్, ప్రతి టెక్నీషియన్ భాగస్వామి కావాలి.

# ఆత్మరక్షణ కోసం 'ముక్క మార్'



**యవ్వనంలోకి వచ్చాక అబ్బాయిలకి స్వేచ్ఛ దొరుకుతుంది. అమ్మాయిలకి మాత్రం ఆంక్షలు మొదలవుతాయి. స్కూలు, కాలేజీ, ఆఫీసు... వేధింపులు లేని ప్రదేశాలే లేవు మరి. కాబట్టే 'జాగ్రత్త' పేరుతో ఈ కట్టడి. దీంతో చేస్తే స్వేచ్ఛని ఇష్టపడుతున్నారు ఆడవాళ్లు. అదే ప్రమాదం ఎదురైనప్పుడునే ధైర్యం ఉంటే? వాళ్లూ రాణిస్తారుగా ఇదే ఆలోచించారు. ఇషితా శర్మ.**

దాని ఫలితమే 'ముక్క మార్'. అత్యాచారానికి గురైన ఓ అమ్మాయి మీద డాక్యుమెంటరీ చూశారట ఇషిత. ఆదామె మీద తీవ్ర ప్రభావం చూపింది. దీనికితోడు రక్షణ భయంతో చదువు, ఉద్యోగం మానేస్తున్నవారి కథలు మరింత బాధించాయి. దీనికి పరిష్కారమేంటి అన్న ఆలోచనలో పడ్డారామె. తనది ముంబయి. ఇషిత కథక్ డ్యాన్సర్, నటి. ఓరోజు పని ముగించుకునేసరికి ఆలస్యమైంది. ఒక్కరే కార్లో వస్తోంటే కొందరు ఆకతాయిలు వెంబడించారట. తనకి మార్షల్ ఆర్ట్స్ తెలుసు.



చేతికి పని చెప్పేసరికి పారిపోయారట. అప్పుడే ప్రతి అమ్మాయికీ తనని తాను రక్షించుకునే సామర్థం ఉంటే ఎక్కడా వెనకడుగు వేయాల్సిన అవసరం ఉండదు కదా అన్న ఆలోచన తట్టిందామెకు.

కొంతమంది పిల్లలకు స్వయంగా ఆత్మరక్షణ విద్య నేర్పడం మొదలుపెట్టారు. నలుగురితో మొదలు పెడితే సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. దీనితో 2018లో 'ముక్కా మార్' పేరుతో ఎన్జీఓ ప్రారంభించారు. పాఠశాలలను సంప్రదించి అమ్మాయిలకు ఉచితంగా కుంగ్ఫూ, కరాటే, కలరియపట్టు వంటివాటితోపాటు ఆపద ఎదురైనా, బంధీ అయినా తప్పించుకునే విధానాలను నేర్పిస్తున్నారు.

**'ఆత్మక్షణ విద్యే కాదు...** గుడ్, బ్యాడ్ టచ్, పిల్లల హక్కులు వంటివాటిపై వేధింపులు ఎదురైనప్పుడు ముందుకొచ్చి ప్రశ్నించడం, సంబంధిత సంస్థల నుంచి తీసుకోవడం వంటివీ నేర్పిస్తున్నాం' అంటారు ఇషిత. పిల్లల్ని మార్షల్ ఆర్ట్స్ ప్రోత్సహిస్తున్నారామె. అలా రాష్ట్ర, జాతీయస్థాయుల్లో పోటీపడి పతకాలు చాలామందే. పెరుగుతున్న విద్యార్థులకు తగ్గట్టుగా శిక్షకులనీ తయారు చేస్తున్నా గుర్తింపుగా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఎవరో వచ్చి రక్షిస్తారని చూడకూడదు. అవసరమైతే పిడికిలి బిగించి తనకోసం తను పోరాడాలి. ఆ 'ముక్క మార్' అని మా సంస్థకి పేరు పెట్టా. ప్రస్తుతం ముంబయి, ఢిల్లీకి దేశవ్యాప్తం చేయాలని కోరిక అంటున్నారీమె.

# జాతీయస్థాయి హ్యాకథాన్‌లో పురస్కారం

**పాఠశాల రోజుల్లోనే పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేశారామె. ఆపై వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణల నివారణకు నడుం బిగించారు. తాజాగా ఈ అంశంపై జాతీయ స్థాయి హ్యాకథాన్‌లో పాల్గొని పురస్కారాన్ని అందుకున్నారు ఫాతిమా ఫరీహా.**

మాది హైదరాబాద్. పదో తరగతి నుంచే పర్యావరణంపట్ల ఆసక్తి కలిగింది. ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్', నేచర్ లవర్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థల్లో వాలంటీర్గా పనిచేశా. డిగ్రీకి వెళ్లాక బర్డ్స్ క్లబ్‌లో చేరడం, జువాలజీ ప్రొఫెసర్ ఇచ్చిన ప్రోత్సాహంతో ఆసక్తి మరింత పెరిగింది. డిగ్రీ పూర్తయ్యాక మొత్తం సమయాన్ని వన్యప్రాణి సంరక్షణకు కేటాయించాలనుకున్నా. అదే నన్ను 'హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ వైపు నడిపించింది. పెద్దపులులు, చిరుతల సంరక్షణకే పరిమితం కాకుండా వాటి దీర్ఘకాల మనుగడకు పర్యావరణాన్ని సంరక్షించాలనే లక్ష్యం పెట్టుకున్నా. ఈ అంశం పైన హైదరాబాద్‌లో పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నా. పోచారం అభయారణ్యం, కామారెడ్డి ప్రాంతాల్లో గత పదేళ్లలో 18 చిరుతలు చనిపోవడం తీవ్ర ఆవేదన కలిగించింది. ఆ ప్రాంతాలకు వెళ్లి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. చిరుతలు కనిపించినప్పుడు కనిపించిన తీరుని ప్రజల్ని అడిగి తెలుసుకున్నాం. భయాందోళనలవల్లే సమస్యలు ఎదురవుతున్నాయి. చిరుతలు ఏ పరిస్థితుల్లో జనావాసాల్లోకి వస్తున్నాయి, అలాంటప్పుడు ఏం చేయాలన్నదానిపైన ప్రజలకు అవగాహన కల్పిస్తాం. లేని మనుషులు, వన్యప్రాణుల మధ్య సంఘర్షణను నివారిస్తాం. మొదట్లో కుటుంబ సభ్యులనుంచి నేను చేస్తున్న కార్యక్రమాలకు మద్దతు రాలేదు. రిస్క్‌తో కూడుకున్నదని, మెడిసిన్ చదివే అవకాశాల్ని కోల్పోతానని ఆందోళన చెందారు. అయినా నా పట్టుదలను చూసి తర్వాత అంగీకరించారు. పెద్దక్క నుంచి సహకారం అందులోంది. మహిళగా ఇవన్నీ చేస్తుననందుకు ఎంతో గర్వంగా ఉంటుంది.





శత్రువులుగా చూడకుండా.. కేంద్ర పర్యావరణ శాఖ, వైల్డ్లైఫ్ ఇన్ డిగ్రీ ఆఫ్ ఇండియా... డెహ్రాడూన్‌లో 'హ్యూమన్‌వైల్డ్లైఫ్ కాన్ఫ్లిక్ట్ ఎగ్జిస్టెన్స్' అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి హ్యాకథాన్‌లో పాల్గొని దీనికో పరిష్కారం ప్రణాళిక సూచించాను. అందుకుగానూ కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్ చేతుల మీదుగా పురస్కారం దక్కింది. మనుషులుచిరుతల మధ్య ఘర్షణల్ని తగ్గించడానికి... గ్రామాల్లో ఎవరైనా చిరుతను చూస్తే తక్షణమే వివరాలను పంచుకునేలా ఆప్ని తెస్తాం. శాటిలైట్ డేటాతో అనుసంధానించి... ఏఐ ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థను రూపొందించబోతున్నాం. చిరుతలను శత్రువులుగా చూడకుండా మిత్రులుగా, పొలాల రక్షకులుగా చూసేలా ప్రజలకు అవగాహన కల్పిస్తాం.

# 7 నెలల గర్భిణి సత్తా !

7 నెలల గర్భిణి వెయిట్ లిఫ్టింగ్లో ఢిల్లీ లేడీ కానిస్టేబుల్ సత్తా చూపారు. 145 కేజీలు బరువుతో కాంస్యం సంకల్ప బలానికి పట్టుదల, కఠోర శ్రమ తోడైతే సాధించలేనిదేదీ ఉండదు. ఈ విషయాన్ని ఓ మహిళా పోలీస్ కానిస్టేబుల్ నిరూపించారు. ఢిల్లీకి చెందిన సోనికా యాదవ్ ఏడు నెలల నిండు గర్భిణి .





జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఏపీలో జరిగిన పోలీస్ పోటీల్లో ఢిల్లీకి చెందిన సోనికా యాదవ్ ఈ అరుదైన ఘనతను అందుకున్నారు.


ఢిల్లీ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్గా పనిచేస్తున్న సోనికా యాదవ్ వెయిట్ లిఫ్టింగ్ అంటే ఎంతో ఇష్టం.గతంలో అనేక పోటీల్లో పాల్గొని పతకాలు కూడా సాధించారు. పెళ్లయ్యాక కూడా తన సాధనను ఆపలేదు. ఈ ఏడాది ఏప్రిల్‌లో గర్భం దాల్చినప్పటికీ, వైద్యుల పర్యవేక్షణలో తన శిక్షణను కొనసాగించారు. ఇటీవల ఏపీలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ 2025-2026 పోటీల్లో ఆమె పాల్గొన్నారు.ఏడు నెలల గర్భంతో పోటీలకు హాజరైన సోనికాను చూసి అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. ఆమె కేవలం సాధారణ విభాగంలోపాల్గొంటారని భావించారు. కానీ, ఆమె ఎంపికలోనే ఎంతో వైవిధ్యం కనపడింది. విభిన్న ఆలోచనలతో ముందుకు సాగారు. విజయం సొంతం చేసుకున్నారు. 145 కేజీల డెడ్ లిఫ్ట్, 125 కేజీల స్క్వాట్స్, 80 కేజీల బెంచ్ ప్రెస్ వంటి కఠినమైన విభాగాల్లో పాల్గొన్నారు. అత్యంత పట్టుదలతో పోటీపడి 145 కేజీల డెడ్ లిఫ్ట్ విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించారు.

# బుగాడీ సొగసు మురిపెం !

ఫ్యాషన్ ఫ్యాషన్








భారతీయ సంస్కృతినీ, స్త్రీత్వాన్నీ ప్రతిబింబించడంలో ఆభరణాలది ఎప్పుడూ ప్రత్యేక స్థానం. ముఖ్యంగా పెళ్లిళ్లు, పండుగల సమయాల్లో మగువకి నిండుదనం తెస్తాయి. మనమూ అందంగా కనిపించడం సహజమే దుస్తులు ఏంచుకునే నగల్లో బుగాడీనీ చేర్చండి. కళంతా మీ దగ్గరే ఉంటుంది. కాలం మారినా... హవా తగ్గని నగల్లో ఇది ఒకటి. చెవిపై భాగంలో ధరించే దీన్ని ప్రాంతాన్ని బట్టి బుగుడీ, బుగాడీ, కొప్పు అని రకరకాలుగా పిలుస్తారు. ముఖ్యంగా మహారాష్ట్రలో తల్లి నుంచి కూతుళ్లకు అందే ఆచారంగా, వధువులు తప్పనిసరిగా పెట్టుకునే ఆభరణంగా ప్రసిద్ధి పొందింది. అక్కడే కాదు... తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ మహిళలు దీన్ని ధరిస్తారు. ప్రముఖ చిత్రకారుడు రాజారవి వర్మ చిత్రాల్లోనూ ఈ బుగాడీకి స్థానం ఉంది. సెలబ్రిటీల సంగతి సరేసరి. ఒకప్పుడివి గుండ్రంగా లేదా ముత్యాలతో రూపొందించిన పూల ఆకృతుల్లో కనిపించేవి. ప్రస్తుతం ఆధునికతను కలబోసుకుని బంగారం, వెండి వంటి లోహాలకు వజ్రాలు, పచ్చలు, రూబీలు, రాళ్లు... వంటివాట్ చేర్చుకుని సరికొత్తగా కనువిందు చేస్తున్నాయి. ఈ బుగాడీలను ఇయర్ రింగ్స్ తోనూ మ్యాచింగ్ చేసుకోవచ్చు. పట్టు పరికిణీ, చీర... ఏది కట్టినా జతగా వీటిని ఏంచుకుంటే సరి. మెరిసిపోవడం ఖాయం.





















# తినక పోవడం కూడా ఒక రుగ్మతే!

వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయి సరిగా అన్నం తినదు. బక్కచిక్కి చాలా బలహీనంగా ఉంది. నిత్యం నీరసం, నిస్సత్తువ తల నొప్పితో బాధ పడుతున్నది. ఒక అంతస్తు మెట్లు ఎక్కడానికి కూడా కష్టపుతోంది. రెండు మూడు నెలలకు ఒక సారి బహిష్టు అవుతోంది. ఎత్తు 5 అడుగులు, బరువు 32 కిలోలు ఉంది. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నది. చదువులో కూడా బాగా వెనక బడుతున్నది. చదువు పట్ల ఏకాగ్రత చూపలేక పోతున్నది. చదివింది గుర్తు ఉండటం లేదంటోంది. తన లోపాలను ఎత్తి చూపితే ఏడుస్తోంది. వయసులో ఉన్న ఆడ బిడ్డ ఇలా ఉంటే చూసి బాధ కలుగుతోంది. ఎనిమిదవ తరగతి వరకు బాగానే తినేది. రాను రాను తగ్గించి వేసింది.ఆమె సమస్యకు సరైన పరిష్కార మార్గం చూపండి.

- ఒక సోదరి, గుంటూరు

**జవాబు:** అమ్మా మీ అమ్మాయి అనోరెక్సియా నర్వోసా అన్న మానసిక సమస్యతో బాధ పడుతున్నది. అంటే ఆహారం సరిగా తినకపోవడం, చాలా తక్కువ తినడం లాంటి సమస్య. ఆమె అందం మీద ఆకాంక్షతో సన్నగా ఉండాలన్న భావనతో ఇలా మారిపోయి ఉండవచ్చు. లేదా ఆమెపై పరిసరాలు సోషియల్ మీడియా ప్రభావం ఉండవచ్చు. ఇలా ఆహారపు అలవాట్లలో తలెత్తే అతి మార్పులను ఈటింగ్ డిజార్డర్స్ (ఆహార రుగ్మతలు) అంటారు. కొందరు తక్కువగా, మరి కొందరు ఎక్కువగా తింటారు. ఇంకొందరు ఆపకుండా తింటుంటారు. వీటి ప్రభావం కేవలం శరీరానికి పరిమితం కాకుండా, మనసుపై కూడా ఉంటుంది. ఇందులో అనోరెక్సియా నర్వోసా ఒకటి. ఈ సమస్య ఉన్న వారు తక్కువగా తింటుంటారు. వీరిలో కొందరు బరువు పెరగడానికి భయపడి తగ్గించి వేస్తుంటారు. కొందరు సన్నగా ఉంటే అందం అని భ్రమిస్తుంటారు. అతిగా తినడాన్ని బులిమియా నెర్వోసా అంటారు. ఈ సమస్య ఉన్న వారు ఒకేసారి చాలా తినడం చేస్తుంటారు. ఇలాంటి వారు స్థూలకాయ సమస్యలకు గురవుతుంటారు. మూడవ రకాన్ని బింజ్ ఈటింగ్ డిజార్డర్ అంటారు. వీరు అపరిమితంగా తింటుంటారు. నోటిని ఖాళీ పెట్టకుండా ఏదో ఒకటి తింటుంటారు. ఈ రుగ్మతలకు అనేక కారణాలు ఉంటాయి. మానసిక ఒత్తిడి, ఆందోళన, భయం, ఫోబియా డిప్రెషన్ లాంటివి ప్రధానంగా చెప్పవచ్చు. జన్యు లోపాలు,సెరటోనిన్, డోపమైన్ లాంటి రసాయనాలు తగ్గిపోవడం కూడా కారణం కావచ్చు. ఇలాంటి సమస్య ఉన్నవారిలో కౌన్సెలింగ్, సైకో థెరపీ, బిహేవియర్ థెరపీతో మార్పు తీసుకుని రావచ్చు. సమస్య తీవ్రంగా ఉంటే చికిత్స చేయవలసి ఉంటుంది. మీ అమ్మాయికి మొదట దీనిపై అవగాహన కల్పించండి. జీవన శైలిలో మార్పు తీసుకుని రావడానికి ప్రయత్నం చేయండి. నిపుణుల సహాయం తీసుకోండి.



# వెజిటబుల్ నగ్గెట్స్



**కావలసినపదార్థాలు :** తురిమిన క్యారెట్, క్యాబేజీ, బీన్స్, క్యాప్సికం: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, ఉడికించిన ఆలుగడ్డ: ఒకటి, ఉడికించిన స్వీట్‌కార్న్, పచ్చిబఠాణీ: టేబుల్ స్పూన్ చొప్పున, పనీర్ తురుము: రెండు టేబుల్ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్, ఆరిగానో, చాట్ మసాలా: అర టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, బ్రెడ్‌క్రంబ్స్: ఒక కప్పు, కార్న్‌ఫ్లోర్, మైదా: రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం:** ఒక గిన్నెలో క్యారెట్, క్యాబేజీ, బీన్స్, క్యాప్సికం తురుము, మెదిపిన ఆలూ, స్వీట్‌కార్న్, బఠాణీ, పనీర్, అల్లం వెల్లుల్లి పేస్ట్, మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్, ఆరిగానో, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో అర కప్పు బ్రెడ్‌క్రంబ్స్ కూడా వేసి ముద్దలా కలిపి పక్కనపెట్టాలి. ఒక గిన్నెలో కార్న్‌ఫ్లోర్, మైదా, కొద్దిగా ఉప్పు వేసి.. నీళ్లుపోసి జారుగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడిచెయ్యాలి. ముందుగా కలిపిన మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని బుల్లెట్స్‌లా చేసుకుని ముందు మైదా మిశ్రమంలో, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో దొర్లించాలి. ఇలా చేసి పెట్టుకున్న వాటిని వేడి నూనెలో దోరగా కాల్చుకుంటే నగ్గెట్స్ సిద్ధం.

# అసహ్యం!

ఆధ్యాత్మికం

ఆధ్యాత్మిక బాటలో పయనించే వారి పద్ధతి వేరుగా ఉంటుంది. వారికి కష్టం, సుఖం అంటే తేడా తెలియదు. ఇంకా ఇష్టం. అయిష్టం అనేవి ఉండవు. అంతా ఒకటే

కుక్కలు, ఇతర జంతువులు భుజించినవి తినేవాడు సాయి. గజానన్ మహారాజూ అంతే. యోగులందరు అలానే ప్రవర్తిస్తారు. అటువంటి వారిలో తెలుగు వారు కూడా ఉన్నారు. ఒక రోజు నడింపల్లి వీరయ్య తాత నడింపల్లి పొలిమేర వల్లకాటికి దారిలో ఒక చచ్చిన పాము కనపడింది. ఆ పామును ముక్కలు ముక్కలుగా చేశాడాయన. వల్లకాడులో మంట చల్లారిన ఒక చితి నిప్పుల్లో కాల్చి తిన్నాడు. ఆయనకు ఎట్టి జుగుస్సాలేదు. చూచే వారికి, వినే వారికి మాత్రమే జుగుస్స. అవధూత వెంకటాంబ, రావి చెరువులో చచ్చిన పింజరి పామును, పురుగులూరే చచ్చిన కుక్క



మాంసమును, మురిగిన కప్పలను తినేది. శారీరక స్పృహ లేదు ఆవిడకు. పేడ దిబ్బ గుంటలోని మురుగు నీరు త్రాగింది ఆమె. అవధూత స్థాయికి చేరిన వారు, చేరబోయే వారికి సహ్యాము, అసహ్యాము ఉండవు. సాయి సాహిత్యంలో కూడా ఇటువంటి జుగుప్సాకర సంఘటనలు ఎక్కువగా లేవు గాని, అక్కడక్కడా ఉన్నాయి.

కుశాభావ్ అనే సాయి భక్తుడు సాయిబాబా చేసిన వనంలోని గడ్డలను తిన్నాడు. సాయి తినవద్దు అన్నట్లు కొడుతున్నా అతను తిన్నాడు. ఇక ఉపాసనీ జీవితంలో కూడా జుగుప్సాకర విషయాలున్నాయి.

ఉపాసనీ షిరిడీలో ఉన్న ప్పుడు కుష్టు వ్యాది గ్రస్తునకు చేయు సేవ బుద్ధిని పరిశుద్ధం చేస్తుంది. ఇంకా ఉన్నత పథంలోనికి కూడా తీసుకు పోతుంది. ఈ విషయాన్ని ఆయన జూన్ 21, 1924న తెలియచేశారు. ఇతరుల స్థితిని గాని, ఆహారాన్ని గాని చూచి జుగుప్స చెందకుందుముగాక! అంతా ఈశ్వర సృష్టి అని మనము గ్రహిస్తే జుగుప్సకు చోట ఉండదు. అట్టి ఏకత్వాన్ని మనకు సాయి ప్రసాదించుగాక!

- యం.పి.సాయినాథ్




## ఆసియా యూత్ గేమ్స్ బాక్సింగ్‌లో
# ఖుషీ, అహానా, చంద్రికకు గోల్డ్

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025లో భారత మహిళా బాక్సర్లు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. బహ్రెయిన్‌లోని మనామాలో గురువారం జరిగిన 2025 ఆసియా యూత్ గేమ్స్‌లో మూడు బంగారు పతకాలను గెలుచుకున్నారు. అలాగే బాలుర 50 కేజీల బాక్సింగ్ ఈవెంట్‌లో లాంచెన్‌బా సింగ్ మోయిబుంగ్‌ఖోంగ్‌బామ్ రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. ఖుషీ చంద్ (46



కిలోలు), అహానా శర్మ (50 కిలోలు), మరియు చంద్రిక పూజారి (54 కిలోలు) తమ తమ ఫైనల్స్‌లో ఆధిపత్యం చెలాయించి గోల్డ్ మెడల్స్ దక్కించుకున్నారు. ఖుషీ మరియు చంద్రిక తమ చైనీస్ (41) మరియు ఉజ్బెకిస్తానీ (50) ప్రత్యర్థులపై అద్భుతమైన విజయాలు సాధించగా, అహానా మూడు స్టాండింగ్ కౌంట్‌లతో ఉత్తర కొరియా బాక్సర్‌పై మొదటి రౌండ్ ఆర్ఎస్‌సి విజయాన్ని సాధించింది. బాలుర విభాగంలో, భారతదేశపు ఏకైకఫైనలిస్ట్ లాంచెన్‌బా సింగ్ మోయిబుంగ్ ఖోంగ్‌బామ్ కజకిస్తాన్‌కు చెందిన జుమగలి నూర్మాఖాన్ చేతిలో 0-5 తేడాతో ఓడిపోయి రజత పతకంతో సంతృప్తి చెందాడు. ఇక బీచ్ రెజ్లింగ్ మరియు జూడో వంటి ఇతర క్రీడలలో కూడా భారత్‌కు పతక అవకాశాలు ఉన్నాయి. బీచ్ రెజ్లింగ్‌లో ఇప్పటికే ఐదుగురు అథ్లెట్లు సెమీఫైనల్‌కు చేరుకోగా, ముగ్గురు భారతీయ జూడోకాస్ కూడా సెమీస్‌కు చేరుకున్నారు.

## తొలి అనధికారిక టెస్ట్‌లో..
# భారత్‌పై దక్షిణాఫ్రికా పైచేయి

**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న మొదటి అనధికారిక టెస్ట్ తొలి రోజు దక్షిణాఫ్రికా పై చేయిగా నిలిచింది. బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ గ్రౌండ్ వేదికగా గురువారం జరిగిన మొదటి రోజు ప్రోటీస్ జట్టు డే వన్ ఆట ముగిసే సమయానికి 85.2 ఓవర్లకు 9 వికెట్లు నష్టానికి 299 పరుగులు చేసింది. క్రీజులో షెపో మోరెకి (4), కుప్లో సెలె (0) ఉన్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో జోర్డాన్ హర్మాన్ (71), హంజా (66), రుబిన్ హెర్మాన్ (54) హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ మార్క్వెస్ అకెర్మాన్ (18) పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. భారత్ బౌర్లలో ముంబై స్పిన్నర్ తనీష్ కొటియన్ 4 వికెట్లుతో సత్తా చాటగా, మానవ్ సుత్తర్ 2, అన్షుల్ కాంబోస్, ఖాలీల్ అహ్మద్ తలా వికెట్ సాధించారు. కాగా ఇండియా జట్టుకు సీనియర్ వికెట్‌కీపర్, బ్యాటర్ పంత్ నాయకత్వం వహిస్తున్నాడు. గాయం నుండి పూర్తిగా కోలుకోవడంతో భారత్ తరపున దక్షిణాఫ్రికాతో జరిగే అనధికారిక మ్యాచ్‌లో పాల్గొనే అవకాశం లభించింది. ఇక రెండో అనధికారిక టెస్ట్‌లో కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ వంటి సీనియర్ ప్లేయర్లు కూడా ఆడనున్నారు.



# ప్రీక్వార్టర్ ఫైనల్‌కు శ్రీవల్లి, సహజ

**న్యూఢిల్లీ:** చెన్నై ఓపెన్‌లో శ్రీవల్లి, సహజ దూసుకుపోతున్నారు. 2025 డబ్ల్యూటిఎ 250 చెన్నై ఓపెన్‌లో భారత స్టార్లు సహజ యమలపల్లి మరియు శ్రీవల్లి భమిడిపాటి ప్రిక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. గురువారం ఈ చెన్నై ఓపెన్‌లో సహజా 6-4, 6-2తో ఇండోనేషియాకు చెందిన ప్రిస్కా నుగ్రోహోపై విజయం సాధించింది. అదే సమయంలో శ్రీవల్లి 6-1, 6-4తో తోటి దేశస్థుడు, 16 ఏళ్ల మాయ రాజేశ్వరన్‌ను ఓడించింది. 2006 బెంగళూరు ఓపెన్ ఇద్దరు భారతీయులు సింగిల్స్ డబ్ల్యూటిఎ టూర్ ఈవెంట్‌లో రెండవ రౌండ్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి. మొత్తం భారతదేశంతో జరిగిన పోరులో, శ్రీవల్లి తొలి సెట్‌లో తన యువ స్వదేశీయురాలిపై విజయం సాధించింది. రెండు బ్రేక్‌లను మార్చిన తర్వాత దాన్ని సులభంగా గెలుచుకుంది. రెండవ సెట్‌లో, ఇద్దరు ఆటగాళ్లు సర్వ్ పట్టుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొన్నారు, కానీ శ్రీవల్లి చివరికి 6-4తో గెలిచింది, మూడుసార్లు బ్రేక్ చేయబడిన మాయ కంటే ఒక బ్రేక్ తక్కువగా సాధించింది. తదుపరి జరిగే రెండో రౌండ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన 7వ సీడ్ కింబర్లీ బిరెల్‌తో తలపడనున్న శ్రీవల్లి ఇప్పుడు కష్టతరమైన సవాల్‌ను ఎదుర్కోనుంది. మరోవైపు, సహజా రెండవ రౌండ్‌లో టాప్ 100 ర్యాంక్‌లో ఉన్న క్రీడాకారిణితో తలపడుతోంది. ప్రపంచ ర్యాంక్‌లో 78వ స్థానంలో ఉన్న క్రొయేషియాకు చెందిన మూడవ సీడ్ డోనా వెకిక్‌ను ఎదుర్కొంటోంది. ఇక డబుల్స్ విభాగంలో కూడా భారతదేశం బలమైన ప్రదర్శన ఇచ్చింది. ఇద్దరు భారతీయ జంటలు రియా భాటియా మరియు రుతుజా భోసాలే, మాయా రాజేశ్వరన్ మరియు వైష్ణవి అడ్కర్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

## వన్డే వరల్డ్ కప్‌కు..
# టీమిండియాలో నో ప్లేస్
### 15 మంది ఆటగాళ్లు ఫిక్స్.. భారత్ జట్టులో సిరాజ్, జైస్వాల్ ఔట్

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచ కప్ 2027 దక్షిణాఫ్రికాలో జరగనుంది. ఈ ప్రపంచ కప్ కోసం జట్లు ఇప్ప టికే సన్నాహాలు ప్రారంభించాయి. భారత్ కూడా జట్టు కూర్పును దాదాపు ఖరారు చేసుకుంటూ వన్డే ప్రపంచ కప్‌కు సిద్ధమవుతోంది. ఇందుకుగాను వన్డే ప్రపంచ కప్ కోసం టీమిండియాలో 15 మంది సభ్యుల జట్టును ఖరారు చేశారు. అయితే మహమ్మద్ సిరాజ్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లను పక్కన పెట్టనున్నట్లు సమాచారం. రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్ళు కూడా 2027 వన్డే ప్రపంచ కప్‌లోకి తీసుకుంటున్నారు. అందుకే ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో ఇద్దరికీ అవకాశం కల్పించారు. రోహిత్ శర్మ జట్టులో ఉండే అవకాశం ఉన్నందున యశస్వి స్థానం కష్టం. అందువల్ల, జైస్వాల్ స్థానం దక్కించుకోవడం కష్టం. హర్షిత్ రాణా జట్టులో స్థిరంగా ఉండటం వల్ల మహ్మద్ సిరాజ్ స్థానం కూడా కష్టం. ఇక జట్టులో స్థానం పొందేవారిపై ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్ కోసం భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయాస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్ వంటి ఆటగాళ్లను జట్టులో చేర్చేందుకు సెలక్టర్ల కమిటీ నిర్ణయం తీసుకుంది.



అదనంగా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు జట్టులో చోటు సంపాదించడంతో బలాబలాలను బేరీజు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2027 వన్డే ప్రపంచ కప్‌నకు ప్రాబబుల్ భారత జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మహమ్మద్ షమీ ఉన్నారు.

## కెనడియన్ మహిళల ఓపెన్‌లో
# సెమీఫైనల్‌లో అనాహత్ ఓటమి

**న్యూఢిల్లీ:** భారత ఏస్ స్క్వాష్ క్రీడాకారిణి అనహత్ సింగ్ కెనడియన్ ఉమెన్స్ ఓపెన్‌లో సెమీఫైనల్‌లోనే నిష్క్రమించింది. పిఎస్ఎ స్క్వాష్ టూర్‌లో ఇప్పటివరకు ఆమె అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసింది. ఈ టోర్నమెంట్‌లో 17 ఏళ్ల అనహత్ టాప్20 ఆటగాళ్లపై రెండు విజయాలతో మొదటిసారి పిఎస్ఎ సిల్వర్‌టైర్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకుంది. అయితే తాజాగా జరిగిన సెమీఫైనల్లో, ఆమె ఇంగ్లాండ్‌కు చెందిన నాల్గవ సీడ్ జార్జినా కెన్నెడీ చేతిలో 5-11, 8-11, 10-12 తేడాతో వరుస గేమ్‌లలో ఓడిపోయింది. క్వార్టర్ ఫైనల్స్‌లో అగ్రస్థానంలో ఉన్న క్రీడాకారిణిపై ఆమె తన తొలి విజయాన్ని నమోదు చేసింది. అక్కడ ఆమె బెల్జియంకు చెందిన ప్రపంచ నం.7 టిన్నే గిలిస్‌ను వరుస గేమ్‌లలో ఓడించింది. ప్రపంచంలో 43వ ర్యాంక్‌లో ఉన్న అనహత్ ఇప్పుడు ప్రపంచ టాప్20 ర్యాంకింగ్స్ వైపు పెద్ద అడుగులు వేస్తోంది. ఆమె ఇప్పుడు నవంబర్ రెండవ వారంలో జరిగే చైనా ఓపెన్ 2025లో పోటీపడుతుంది. ఇది గోల్డ్‌టైర్ టోర్నమెంట్, కెనడియన్ ఓపెన్ కంటే ఒక లెవెల్ పైన ఉంటుంది. అనహత్ ఈజిప్ట్‌కు చెందిన ప్రపంచ 16వ ర్యాంకర్ సనా ఇబ్రహీంతో తన మొదటి రౌండ్ మ్యాచ్‌తో ప్రారంభించనుంది.



# ఉద్యోగుల తొలగింపుకోసం బిలియన్ల కొద్దీ డాలర్ల ఖర్చు




### కార్పొరేట్ ఐటి దిగ్గజాల్లో బ్రాండ్ ఇమేజ్‌కోసం తాపత్రయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ప్రపంచ ఐటీ దిగ్గజాలు ఉద్యోగులను తొలగించేందుకే బిలియన్ల కొద్దీ డాలర్లు ఖర్చు చేస్తున్నాయి. సివరెన్స్ ప్యాకేజీలు, ఇతర ప్రయోజనాల రూపంలో భారీ మొత్తాలను చెల్లిస్తున్నాయి. ఇది చూడ్డానికి వింతగా అనిపించినా, దీని వెనుక ఒక పక్కా వ్యాపార వ్యూహం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవడం, పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని నింపడం, ఎఐ యుగానికి అనుగుణంగా కంపెనీలను పునర్వ్యవస్థీకరించడమే ఈ వ్యూహం వెనుక ఉన్న అసలు కారణం. భారీ మొత్తంలో సెవరెన్స్ ప్యాకేజీలు ఇవ్వడం వల్ల కంపెనీలకు స్వల్పకాలంలో ఆర్థిక భారం పడినప్పటికీ, దీర్ఘకాలంలో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. "భారీగా సెవరెన్స్ ప్యాకేజీ ఇవ్వడం వల్ల కంపెనీ బ్రాండ్ విలువ దెబ్బతినకుండా ఉంటుంది. న్యాయపరమైన చిక్కులు తలెత్తవు. భవిష్యత్తులో జీతాల భారం తగ్గి, కంపెనీ ఆర్థిక నిర్మాణం మెరుగుపడుతుంది" అని ఎంబ్రేస్ కన్సల్టింగ్ వ్యవస్థాపకురాలు శ్రుతి స్వరూప్ వివరించారు.

టెక్నాలజీ రంగంలో కంపెనీ ప్రతిష్ఠ అనేది నియామకాలకు, కస్టమర్ల నమ్మకానికి చాలా కీలకమని, అందుకే ప్రతికూల ప్రచారాన్ని నివారించేందుకు కంపెనీలు ఇలాంటి ఖరీదైన మార్గాలను ఎంచుకుంటాయని ఆమె తెలిపారు. భారత ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కూడా ఇటీవల ఎఐ ఆధారిత పునర్వ్యవస్థీకరణలో భాగంగా 20,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇందుకోసం సెవరెన్స్ ప్యాకేజీల కింద ఒకేసారి రూ. 1,135 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది.

ఈ ప్యాకేజీలో మూడు నెలల నోటీస్ పీరియడ్ జీతంతో పాటు, అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు వేతనం, ముందస్తు పదవీ విరమణ అవకాశాలు వంటివి ఉన్నాయి. మరోవైపు, గ్లోబల్ టెక్ దిగ్గజం యాక్సెంచర్ గత మూడేళ్లలో సెవరెన్స్ ప్యాకేజీల కోసం ఏకంగా 2 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేసింది.

ఆటోమేషన్ దిశగా కంపెనీని మార్చడంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ సిఇఒ జూలీ స్వీట్ తెలిపారు. ఇదే బాటలో ఆల్ఫాబెట్ (గూగుల్) 12,000 మంది ఉద్యోగుల తొలగింపునకు బిలియన్ డాలర్లు, మెటా బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేశాయి. అమెజాన్, మైక్రోసాఫ్ట్, సేల్స్‌ఫోర్స్ వంటి కంపెనీలు కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాయి. ప్రస్తుత లేఆఫ్‌లు కేవలం ఖర్చు తగ్గించుకోవడానికి సంబంధించినవి కాదని, ఎఐ టెక్నాలజీకి అనుగుణంగా వర్క్‌ఫోర్స్‌ను మార్చడంలో భాగమని నిపుణులు చెబుతున్నారు. ఏఐ చేయగల పనుల నుంచి ఉద్యోగులను తొలగించి, ఆ పెట్టుబడిని ఇతర రంగాల్లో పెడుతున్నారు. అందుకే ఈ సెవరెన్స్ ప్యాకేజీలను కంపెనీలు పరివర్తన ఖర్చుగా చూస్తున్నాయని గ్రేట్ లేక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విభవ్ సింగ్ పేర్కొన్నారు.

వాణిజ్యం

# గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ రాబడులు రూ.8.80 లక్షలకోట్లు!



**కాలిఫోర్నియా, అక్టోబరు 30:** టెక్ దిగ్గజం,గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ చరిత్ర సృష్టించింది. తన చరిత్రలో తొలిసారిగా ఒకే త్రైమాసికంలో 100 బిలియన్ డాలర్ల సుమారు రూ.8.80 లక్షల కోట్లు ఆదాయాన్ని సాధించి సరికొత్త రికార్డు నమోదు చేసింది. సెర్చ్, క్లౌడ్, యూట్యూబ్ సహా అన్ని కీలక విభాగాల్లోనూ బలమైన రెండంకెల వృద్ధిని సాధించడం వల్లే ఇది సాధ్యమైందని ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. కంపెనీ 2025 మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా సుందర్ పిచాయ్ ఈ వివరాలను తెలిపారు. జెమినీ యాప్ నెలవారీ యాక్టివ్ యూజర్ల సంఖ్య 650 మిలియన్లు దాటింది. గత త్రైమాసికంతో పోలిస్తే జెమినీపై వచ్చే ప్రశ్నలు మూడు రెట్లు పెరిగాయని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) టెక్నాలజీ కంపెనీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. క్లౌడ్ విభాగం అద్భుతమైన పనితీరు కనబరిచిందని, ఏఐ ఆధారిత ఆదాయం దీనికి ముఖ్య కారణమని పిచాయ్ అన్నారు. క్లౌడ్ బ్యాక్‌లాగ్ గత క్వార్టర్‌తో పోలిస్తే 46 శాతం పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే గూగుల్ వన్, యూట్యూబ్ ప్రీమియం వంటి పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ల సంఖ్య 300 మిలియన్ల మార్కును దాటిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 40 భాషల్లో ప్రారంభించిన ఎఐ మోడ్‌కు రోజూ 75 మిలియన్ల మంది యాక్టివ్ యూజర్లు ఉన్నారని, ఇది సెర్చ్ ప్రశ్నల పెరుగుదలకు దోహదపడుతోందని ఆయన పేర్కొన్నారు. గూగుల్ సర్వీసెస్ ఆదాయం ఈ త్రైమాసికంలో 14 శాతం వృద్ధితో 87 బిలియన్ డాలర్లకు చేరిందని గూగుల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఫిలిప్ షిండ్లర్ తెలిపారు. సెర్చ్, యూట్యూబ్ విభాగాల్లో నమోదైన వృద్ధి దీనికి కారణమని చెప్పారు. గూగుల్ సెర్చ్ ఆదాయం 15 శాతం పెరగ్గా, రిటైల్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలు ప్రధాన పాత్ర పోషించాయని వివరించారు. యూట్యూబ్ ప్రకటనల ఆదాయం కూడా 15 శాతం పెరిగింది. ఎఐ ఓవర్‌వ్యూస్, ఎఐ మోడ్ వంటి కొత్త ఫీచర్లపై పెడుతున్న పెట్టుబడులు వాణిజ్య పరమైన ప్రశ్నలను పెంచి, ఆదాయాన్ని ఆర్జించడానికి మరిన్ని అవకాశాలను సృష్టిస్తున్నాయని ఆయన అన్నారు.

## భారత్‌కు రానున్న
# సత్య నాదెళ్ల



**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల త్వరలో భారత్ పర్యటనకు వస్తున్నారు. ఆయన డిసెంబర్‌లో ఢిల్లీ, ముంబయితో పాటు బెంగళూరు నగరాలను సందర్శిస్తారు. ప్రభుత్వ అధికారులు, మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఉద్యోగులను కలుస్తారని తెలుస్తోంది. సత్య నాదెళ్ల తన పర్యటనలో ముఖ్యమైన అనేక ఎఐ సంబంధిత సమావేశాల్లో ప్రసంగిస్తారని కంపెనీ చెపుతోంది. కంపెనీ అధికారికంగా ఆయన పర్యటనను ధ్రువీకరించనప్పటికీ ఈపర్యటన మైక్రోసాఫ్ట్‌కు వ్యూహాత్మకంగా కీలకమైందిగా భావిస్తున్నారు. భారత్‌అమెరికా సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. ఇటీవల రెండు దేశాలు విభేదాలను పక్కనపెట్టి సాంకేతిక భాగస్వామ్యంపై దృష్టి సారిస్తున్నాయి. మరో వైపు భారత ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా యాప్‌లు, సేవలను ప్రోత్సహిస్తున్నది. జోహో కార్పొరేషన్ వంటి భారతీయ కంపెనీలు మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలకు ప్రత్యామ్నాయంగా నిలువబోతున్నాయి. ఇదిలా ఉండగా సత్య నాదెళ్ల ఈ యేడాది జనవరిలోనూ భారతలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. దేశంలో ఎఐ రంగంలో మూడు బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టాలనున్నట్లు మైక్రోసాఫ్ట్ సిఇఒ ప్రకటించారు. ఈ పర్యటన ఆయన దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశలో మరో ముందడుగుగా భావిస్తున్నారు. భారత్‌లో ఎఐ రంగంలో పోటీ వేగంగా పెరుగుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఎఐ డేటా సెంటర్‌ను నిర్మించడానికి రాబోయే ఐదు సంవత్సరాలలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని గూగుల్ ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ మద్దతు ఉన్న ఓపెన్ ఎఐ భారతీయ వినియోగదారులకు చాట్‌జీపీటీ గో ఏడాది ఫ్రీ సబ్‌స్క్రిప్షన్‌ను ప్రకటించింది.

# అమ్మకాల ఒత్తిళ్లతో ఈక్విటీ సూచీల లాభాలకు బ్రేక్

**ముంబయి, అక్టోబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. అమ్మకాలతో ఒత్తిడితో మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌లో పోలిస్తే స్వల్ప నష్టాలతో మొదలైన మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోలేదు. గురువారం ఉదయం సెన్సెక్స్ 84,750.90 పాయింట్లవద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 84,906.95 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్ అత్యల్పంగా 84,312.65 పాయింట్లకు పడిపోయింది. చివరకు 592.67 పాయింట్లు తగ్గి 84,404.46 వద్ద ముగిసింది. నిఫ్టీ176.05 పాయింట్లు తగ్గి 25,877.85 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,808 షేర్లు రాణించగా 2,167 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ ఒక్కొక్కటి 0.1 శాతం పడిపోయాయి. హెల్త్‌కేర్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మా స్టాక్స్ భారీగా నష్టపోయాయి. నిఫ్టీ హెల్త్‌కేర్ ఇండెక్స్ 0.81 శాతం పడిపోయింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు ఒక్కొక్కటి 0.7 శాతంతగ్గాయి. ఐటి, ఎఫ్ఎంసిజి, ఆటోరంగాల షేర్లు స్వల్ప నష్టాలను చవిచూశాయి. రియాల్టీమాత్రమే స్వల్పంగా లాభపడింది. 0.13 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్, గ్యాస్ సూచీలు స్వల్పంగా దిగజారాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో కోల్ ఇండియా, లార్సెన్, భారత్ ఎలక్ట్రికల్స్, హిందాల్కో, నెస్లే, మారుతి సుజుకీ, టిఎంపివీ, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, జేఎస్ డబ్ల్యూ సిమెంట్ లాభపడ్డాయి. డాక్టర్ రెడ్డీస్, సిప్లా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారతి ఎయిర్‌టెల్, ఇంటర్‌గ్లోబ్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్ నష్టపోయాయి.



# మలేసియాలో రేజర్‌పే యుపిఐ చెల్లింపులకు ఓకే!

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపిఐ విదేశాలకు విస్తరిస్తోంది. ఫిన్‌టెక్ సంస్థ రేజర్‌పే, త్వరలోనే మలేషియాలో భారత పర్యాటకులు యూపిఐ ద్వారా చెల్లింపులు చేయవచ్చని గురువారం ప్రకటించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐ) అంతర్జాతీయ విభాగమైన ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్‌తో రేజర్‌పేకు చెందిన మలేషియా సంస్థ కర్లెక్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 వేదికగా ఈ ఒప్పందం ఖరారైంది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, మలేషియా పర్యటనకు వెళ్లే లక్షలాది మంది భారత పర్యాటకులు అంతర్జాతీయ కార్డులు లేదా కరెన్సీ మార్పిడి వంటి ఇబ్బందులు లేకుండా తమకు అలవాటైన యూపిఐ యాప్స్ ద్వారానే సులభంగా, సురక్షితంగా చెల్లింపులు చేయవచ్చు. ఇది భారత యూపిఐ సేవలను ప్రపంచవ్యాప్తం చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. గతేడాది 10 లక్షల మందికి పైగా భారత పర్యాటకులు మలేషియాను సందర్శించి, రూ.110 బిలియన్లకు పైగా ఖర్చు చేశారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 71.7 శాతం అధికం. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న పర్యాటకుల రాకపోకల నేపథ్యంలో సులభమైన, ఖర్చు లేని చెల్లింపుల అవసరాన్ని ఈ ఒప్పందం తీర్చనుంది. ఈ ఒప్పందం ప్రకారం మలేషియాలోని వ్యాపారులు రేజర్‌పే కర్లెక్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా యూపిఐ చెల్లింపులను తీసుకోవచ్చు. వారికి చెల్లింపులు స్థానిక కరెన్సీ అయిన రింగిట్ రూపంలో జమ అవుతాయి. భారత్‌లో యూపిఐ చెల్లింపుల వ్యవస్థ ఎంతగా విజయవంతమైందో తెలిసిందే. గత సెప్టెంబర్ నెలలోనే దాదాపు 20 బిలియన్ల లావాదేవీలు నమోదయ్యాయి. ఈ బలమైన వ్యవస్థతో అనుసంధానం కావడం వల్ల మలేషియా వ్యాపారులు కూడా ప్రయోజనం పొందనున్నారు. ఈ ఒప్పందంపై రేజర్‌పే మేనేజింగ్ డైరెక్టర్, సహ వ్యవస్థాపకుడు శశాంక్ కుమార్ మాట్లాడుతూ భారత్‌లో చెల్లింపుల తీరును యూపిఐ పూర్తిగా మార్చేసింది. ఆవిష్కరణ, సమ్మిళిత వృద్ధి కలిస్తే ఎలాంటి అద్భుతాలు చేయవచ్చో నిరూపించింది. ఇప్పుడు కర్లెక్ ద్వారా అదే స్ఫూర్తిని మలేషియాకు తీసుకెళ్తున్నాం. ఆసియాలో సరిహద్దుల్లేని ఫిన్‌టెక్ భవిష్యత్తును నిర్మించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగని పేర్కొన్నారు.




# రూ.6632కోట్లకు 'గ్రో' ఐపిఒ!

**ముంబయి, అక్టోబరు 30:** స్టాక్‌బ్రోకింగ్ సంస్థ గ్రో మాతృసంస్థ అయిన బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ ఐపిఒకు వచ్చేస్తోంది. వచ్చేనెల 4నుంచి ప్రారంభం అయి ఏడోతేదీ ముగుస్తుంది. ఐపిఒద్వారా 6632 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. ఇష్యూధరల శ్రేణిని రూ.95-100గా నిర్ణయించింది. రూ.61,700కోట్ల విలువలువద్ద కంపెనీ పబ్లిక్‌ఇష్యూ చేపట్టింది. అంతకు ముందు వచ్చేనెల 3వ తేదీ యాంకర్ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ విండో తెరుస్తుంది. నవంబరు 12న స్టాక్ మార్కెట్‌లో లిస్ట్‌అవుతుంది. ఇష్యూలో భాగంగా 75శాతంషేర్లు అర్హతకలిగిన సంస్థాగత ఇన్వెస్టర్లకు 15శాతం, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు, పదిశాతం రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించింది. తాజా ఇష్యూ రూపంలో రూ.1060 కోట్లు సమీకరిస్తుంది. ఆఫర్‌ఫర్‌సేల్ క్రింద 55.72 కోట్లు రాబడుతుంది. ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు, ఇన్వెస్టర్లు తమతమ వాటాలు విక్రయిస్తారు. కంపెనీ ప్రమోటర్లు లలిత్‌కేసరి, హర్షజైన్; నీరజ్‌సింగ్, ఇషాన్ బన్సాల్ ఒక్కో మిలియన్‌షేర్లను విక్రయిస్తారు. పీక్ 15,పార్టనర్స్ ఇన్వెస్ట్‌మెంట్స్, వైసి హోల్డింగ్స్ 2, ర్యాబిట్ క్యాపిటల్5, జిడబ్ల్యు-ఇ, రిబ్బిట్ ఆపర్చునిటీ, ఇంటర్నెట్‌ఫండ్-6. సిటిఇ లిమిటెడ్, కౌఫ్‌మన్ ఫెలోస్ ఫండ్ ఎల్పీ సంస్థలు తమ వాటాలను విక్రయిస్తాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.